అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 17-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 16 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



తమ్మినేనికి తీవ్ర అస్వస్థత

గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సమస్యతో ఇబ్బంది

- హైదరాబాదుకు తరలింపు.. గచ్చిబౌలి ఏఐజీలో చికిత్స
- నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం
- పరామర్శించిన మాజీ మంత్రి హరీశ్‌రావు
- పరిస్థితులను సమన్వయం చేస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో ఇబ్బంది పడుతున్న తమ్మినేని సోమవారం మధ్యాహ్నం నుంచి ఆయాస పడుతుండటంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ప్రాథమిక వైద్యం అందించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. మంగళవారం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తమ్మినేనిని తరలించారు. అక్కడ ఆయనకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు. తమ్మినేని వీరభద్రం అస్వస్థతకు గురైన విషయం ...13లో

విషమంగానే ఉంది..

- బులెటిన్ విడుదల చేసిన ఏఐజీ ఆస్పత్రి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఖమ్మం నుంచి వెంటిలేటర్ సాయంతో ఆస్పత్రికి తీసుకొచ్చారు.
- ఆయన గుండె సరిగా పని చేయడం లేదు.
- హృదయ స్పందన అసాధారణంగా ఉంది.
- మూత్రపిండాల పనితీరు కూడా సరిగా లేదు.
- ఈ కారణాలతో ఆయన ఊపిరితిత్తులలో నీరు చేరింది.
- ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందించాల్సిన అవసరం ఉంది.
- ఆయన రక్తపోటును సాధారణ స్థితికి తెచ్చేందుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.
- ఊపిరితిత్తుల నుంచి నీటిని తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- అసాధారణంగా ఉన్న హృదయ స్పందనను సరిచేసేందుకు చికిత్స జరుగుతోంది.
- డాక్టర్ సోమరాజు, డాక్టర్ డీఎన్ కుమార్ పర్యవేక్షణలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులు, కార్డియాలజిస్టులు, ఎలక్ట్రోఫిజియాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు, పల్మనాలజిస్టులతో కూడిన వైద్య బృందం చికిత్స అందిస్తోంది. ఆయన పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నదని, ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నాం

- గచ్చిబౌలిలోని ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) వైద్యులు

అది మోడీ రాజకీయ కార్యక్రమం

అయోధ్యలో మందిర ప్రారంభంపై రాహుల్

- హిందూ మత పెద్దలు ఇప్పటికే చెప్పేశారంటూ నర్మగర్భ వ్యాఖ్య
- మతాన్ని గౌరవిస్తా... కానీ ఒంటికి పులుముకోను
- సీట్ల సర్దుబాటు క్లిష్టమైనదేమీ కాదు
- ప్రధాని మణిపూర్ వెళ్లకపోవడం సిగ్గుచేటు

కోహిమా : ఈ నెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర ప్రారంభోత్సవాన్ని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు 'నరేంద్ర మోడీ రాజకీయ కార్యక్రమం'గా మార్చేశాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అందుకే ఆ కార్యక్రమంలో పాల్గొనడం కాంగ్రెస్‌కు కష్టమవుతోందని ఆయన చెప్పారు. భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టిన తర్వాత రాహుల్ నాగాలాండ్‌లో తొలిసారిగా విలేకరులతో ముచ్చటించారు. యాత్రలో భాగంగా అయోధ్యలో రామమందిరాన్ని సందర్శిస్తారా అని అడిగిన ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. 'బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు ...13లో



పెట్టుబడులు పెట్టండి

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ బృందం

- అంతర్జాతీయ కంపెనీల సీఈఓలతో భేటీ
- 'ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ' పేరుతో పెట్టుబడుల ఆకర్షణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ' పేరుతో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి బృందం దావోస్‌లో పర్యటిస్తున్నది. తొలిరోజు సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పలు అంతర్జాతీయ కంపెనీల సీఈఓలతో భేటీ అయ్యారు. ఐటీ, జీవ వైద్య శాస్త్ర రంగంలో పెట్టుబడులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వారు తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు బోర్గ్ బ్రెండెతో పాటు ఆ సంస్థ నిర్వాహకులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చర్చించారు. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలను వారికి వివరించారు. ప్రభుత్వాలతో పారిశ్రామికవేత్తలు, వ్యాపార, వాణిజ్య వాటాదారులు కలిసి పని చేస్తే ప్రజలు సంపన్నులు అవుతారనీ, సుస్థిరమైన అభివృద్ధితో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. అనంతరం ఇథియోపియా ఉప ప్రధాని డెమెక్ హసెంటోతో సమావేశమయ్యారు. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్‌మ్యాప్‌ను వారికి వివరించారు. నేషనల్ అసోషియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ ...13లో



హైదరాబాద్‌లో సీ4ఐఆర్ కార్యాలయం

- దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌తో ఒప్పందం
- ఫిబ్రవరి 28న బయో ఏషియా సదస్సులో ప్రారంభం
- ఫోరమ్ చీఫ్ బోర్గె బ్రెండే, సీఎం రేవంత్‌రెడ్డి సంయుక్త ప్రకటన

వివరాలు 3లో

మూడు నెలల్లో భూసేకరణ

- ఇదే వ్యవధిలో పనులకు టెండర్లు
- రీజనల్ రింగ్ రోడ్డుపై సీఎం ఆదేశాలు



అద్దంకి దయాకర్



బల్మూరు వెంకట్



కోదండరాం



అమేర్ అలీఖాన్

ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, బల్మూరు వెంకట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసింది. అభ్యర్థులను ఖరారు చేయడంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్....టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. ఈ విషయంలో మహేష్‌కుమార్‌గౌడ్ అసహనానికి గురైనట్టు తెలిసింది. ఎమ్మెల్యే కోటాల్లో ఎమ్మెల్సీ ఆశిస్తున్న వారిలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్‌యాదవ్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు ఉన్నారు. గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్సీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

గవర్నర్ కోటాలో కోదండరాం, అమేర్ అలీఖాన్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను కాంగ్రెస్ ఖరారు చేసింది. అందులో టీజేపీ అధ్యక్షులు కోదండరాం, సియాసత్ న్యూస్ ఎడిటర్ అమేర్ అలీఖాన్ ఉన్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటాలోని అభ్యర్థుల పేర్లను బుధవారం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల

- నియమించిన ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులయ్యారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఈ మేరకు నిర్ణయించినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్ తెలిపారు. కాగా... 2021 జులైలో తెలంగాణ వేదికగా యువజన శ్రామిక రైతు తెలంగాణ పార్టీ(వైఎస్సార్ టీపీ)ని ఆమె స్థాపించారు. అప్పటి నుంచి గత బీఆర్‌ఎస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు, పాదయాత్రలతో తనకంటూ మైలేజ్ సంపాదించుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, ఇతర ప్రాజెక్టుల్లో స్కాంలపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆమె భావించారు. అయితే... బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక ఓటు చీలి, కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రమాదమున్నందున ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్టు ఆమె ప్రకటించారు. వైఎస్సార్ టీపీ కార్యకర్తలు, నేతలు కాంగ్రెస్‌కు ...13లో

సైన్స్ పరిరక్షణకు ప్రజా ఉద్యమం


కేరళ సీఎం పినరయి విజయన్



తిరువనంతపురం : సైన్స్ పరిరక్షణకు పెద్దఎత్తున ప్రజా ఉద్యమం జరగాలని, పక్షపాతాలు, విద్వేషపూరిత ఆలోచనలు, మూఢ నమ్మకాలు, ఆచారాలకు వ్యతిరేకంగా సరికొత్త పోరాటానికి తెరలేపాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. తిరువనంతపురంలోని లైఫ్ సైన్స్ పార్క్‌లో గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ కేరళను ...5లో

బడ్జెట్‌పై సర్కారు ఫోకస్

శాఖలవారీగా ప్రతిపాదనలకు ఆదేశం..18 నుంచి సమీక్షలు




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌పై ఫోకస్ చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబంధించి ఆయా శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి ఆర్థికశాఖ ప్రతిపాదనలను కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకనుగుణంగా ప్రతిపాద నలు పంపించాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత కీలకమైన ఆరు గ్యారంటీల అమలుకు ఆయా శాఖలు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్టు తెలిసింది. మరోవైపు బడ్జెట్ ప్రతిపాదనలపై అన్ని శాఖలతో ఈనెల 18 నుంచి ఆర్థికశాఖ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించనుంది. బడ్జెట్ కసరత్తులో భాగంగా అన్ని శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరింది. మంత్రులు, అధికారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమావేశం కానున్నారు. రోజుకు ఇద్దరు మంత్రులతో కలిసి చొప్పున డిప్యూటీ సీఎం ఆయా శాఖలపై సమావేశం జరగనుంది. ఈ సమావేశాల్లో గ్యారంటీలు, ఎన్నికల హామీల అమలుకు పద్దు కేటాయింపులపై చర్చించనున్నారు. అలాగే ఉద్యోగ నియామకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంట్‌కు వెళ్తుందా? లేదా పూర్తి బడ్జెట్ ప్రవేశ పెట్టనుందా? అనేది విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ద్విసభ్య ధర్మాసనం భిన్నాభిప్రాయం..

కేసు సీజేఐకు బదిలీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత ఎన్.చంద్రబాబు నాయుడు రిమాండ్ ఆదేశాలను క్వాష్ చేయడం కుదరదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే 17ఏపై ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అక్రమ మని, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం, టీడీపీ అధినేత ...13లో

విచారణకు హాజరుకావటం లేదు

- ఈడీకీ ఎమ్మెల్సీ కవిత సమాచారం వివరాలు 5లో

భూపోరాట నేతలకు రిమాండ్

జగిత్యాలలో సీపీఐ(ఎం) నాయకులపై కేసులు

- ప్రభుత్వ భూముల్లో పేదలతో గుడిసెలు వేయించారని ఆరోపణ
- అడ్డుకునేందుకు వెళ్లిన వారిపై దాడి చేశారని కేసులు నమోదు
- జత చేసిన పాత కేసులు
- గుడిసెలు తొలగించిన రెవెన్యూ, పోలీసు అధికారులు
- అరెస్టులతో భయపడేది లేదు.. పోరాటాన్ని ఆపబోం: సీపీఐ(ఎం)



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జగిత్యాల టౌన్

జగిత్యాల జిల్లా కేంద్రం శివారులోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేయడాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన వారిపై దాడికి దిగారని, అందుకు ప్రోత్సహించారన్న పేరుతో గతంలో ఉన్న కేసులనూ జత చేస్తూ పార్టీ నాయకులతో కలిపి 9 మందిని రిమాండ్‌కు తరలించారు. పేదల గుడిసెలను రెవెన్యూ, పోలీసు సిబ్బంది తొలగించారు.

జగిత్యాల జిల్లా కోరుట్లలో మొదలైన పేదల భూపోరాటం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా కేంద్ర శివారులోని టీఆర్‌నగర్‌లోని ప్రభుత్వ భూముల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వేలాది మంది పేదలు గుడిసెలు వేసుకున్నారు. మూన్నెళ్లుగా అక్కడే ఉంటున్నారు. గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.15లక్షలు అందించాలని పోరాడుతున్నారు. పలు రూపాల్లో ...13లో

కృష్ణ జన్మభూమి కేసులో సుప్రీం కీలక తీర్పు

అలహాబాద్ హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే



న్యూఢిల్లీ : కృష్ణ జన్మ స్థలానికి సంబంధించిన కేసులో మంగళవారం సుప్రీం కోర్టు కీలకమైన తీర్పు వెలువరించింది. కృష్ణుడి జన్మస్థలమని హిందువులు పేర్కొంటున్న మథురలోని షాహీ ఈద్గా మసీదు ఆవరణలో సర్వే కోసం కమిషన్‌ను నియమించాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై సుప్రీం స్టే ఇచ్చింది. మసీదు ఆవరణలో సర్వే చేయాలంటూ పెట్టుకున్న అస్పష్టమైన దరఖాస్తుపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఇవని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ పేర్కొంది. 'సీపీసీలోని 9వ నిబంధన ఆర్డర్ 26 కింద కమిషన్‌ను నియమించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో మీరు చాలా నిర్దిష్టంగా, స్పష్టంగా చెప్పాల్సి వుంది. మీరు చేసిన విజ్ఞప్తి అస్పష్టంగా వుంది. కమిషన్ ఏర్పాటు కోసం మీరు పెద్ద దరఖాస్తును సమర్పించలేరు." అని జస్టిస్ ఖన్నా హిందువుల తరపు వాదనలు ...13లో

ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్

- కార్పొరేట్ దోపిడీ అంతానికి పోరాటం తీవ్రతరం
- దేశం అంతటా భారీ ప్రదర్శనలు: ఎస్కేఎం అఖిల భారత కన్వెన్షన్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులపై కార్పొరేట్ దోపిడిని అంతం చేయడానికి పోరాటాలను తీవ్రతరం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) అఖిల భారత కన్వెన్షన్ పిలుపు ఇచ్చింది. అందులో ఫిబ్రవరి 16న దేశమంతటా గ్రామీణ బంద్, భారీ ప్రదర్శనలను చేపట్టాలని ప్రకటించింది. మంగళవారం పంజాబ్ లోని జలంధర్ లో దేశ్ భగత్ యాద్గార్ మెమోరియల్ లోని బాబా జవాలా సింగ్ ఆడిటోరియంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) అఖిల భారత రైతు సదస్సు జరిగింది. వ్యవసాయ సంక్షోభం, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానంపై ప్రకటన చేసింది. కిసాన్ ఐక్యత, కార్పొరేట్-మతపరమైన బంధానికి వ్యతిరేకంగా కిసాన్, కార్మిక ఐక్యత, ఎస్కేఎం నాయకులపై ప్రతీకార దాడిని ఖండిస్తూ తీర్మానాలు కూడా కన్వెన్షన్ ఆమోదించింది. ఢిల్లీ సరిహద్దులో కిసాన్ అమరవీరుల స్మారకం, కిసాన్ షహీద్ స్మారక్‌ను నిర్మించాలని సమావేశం ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26న ట్రాక్టర్, వాహన కవాతును విజయవంతం చేయాలని, కార్పొరేట్ దోపిడీని అంతం చేస్తామని, ప్రజాస్వామ్య, సెక్యులర్, ఫెడరల్, సోషలిస్ట్ వంటి రాజ్యాంగ సూత్రాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయాలని సదస్సు రైతులు, కార్మికులు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రైతుల భూములను లాక్కోవడానికి, రైతుల ఆర్థిక పరిస్థితిని దిగజార్చేందుకు ఉద్దేశపూర్వకంగా విధానాలను రూపొందించి అమలు చేస్తున్న కేంద్రంలోని కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని శిక్షించాలని దేశ వ్యాప్తంగా రైతులను విజ్ఞప్తి చేసే తీర్మానాన్ని కన్వెన్షన్ ఆమోదించింది.

పంటల ఉత్పత్తి, ఆహార సరఫరా గొలుసును నియంత్రించి, లాభాపేక్ష కోసం సామాన్య ప్రజలను మరింత అణిచివేసేందుకు గుత్తాధిపత్యంతో కార్పొరేట్లు వ్యవసాయంలోకి చొరబడేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొంది.

వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యామ్నాయ విధానం, కార్పొరేట్ గుత్తాధిపత్యం నుండి బయటపడాలని, ప్రభుత్వ పెట్టుబడి, ఉత్పత్తి సహకార సంఘాలు, ఇతర వ్యక్తుల కేంద్రీకృత నమూనాల ఆధారంగా రైతులకు లాభదాయకమైన ధర, కార్మికులు గౌరవప్రదమైన జీవితం, వేతనాలను పొందాలని డిక్లరేషన్ డిమాండ్ చేసింది. అన్ని వర్గాల ప్రజలకు పెన్షన్‌తో సహా భద్రత లభించాలని పేర్కొంది.

ఈ కన్వెన్షన్ లో ఎస్‌కెఎం నాయకులు దర్శన్ పాల్, పి కృష్ణప్రసాద్, రాజారామ్ సింగ్, సునీలం, బల్బీర్ సింగ్ రాజేవాల్, స్వవాన్, అవిక్ సాహా, బల్కరన్ బ్రార్, తాజిందర్ సింగ్ విర్క్, బుట్టా సింగ్ బుర్జ్‌గిల్, రమీందర్ సింగ్ పత్యాల, సుఖ్‌దేవ్ సింగ్ కోక్రి, హరేందర్ సింగ్ కడియాన్, బల్దేవ్ సింగ్ నిహల్గర్, మంజీత్ సింగ్ రాయ్ తదితరులు మాట్లాడారు.

12 డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొంది.

1. పంటల సేకరణ హామీతో అన్ని పంటలకు సి2ం50 శాతంతో కనీస మద్దతు ధర ఇవ్వాలి. 2. కేంద్ర హోం మంత్రి అజయ్ మిశ్రా టెనీని తొలగించి, లఖింపూర్ ఖేరీలో రైతులను ఊచకోత కోసినందుకు ఆయనపై కేసు నమోదు చేయాలి. 3. చిన్న, మధ్యతరగతి కుటుంబాలకు సమగ్ర రుణమాఫీ. రుణభారం నుంచి విముక్తి చేయాలి. 4. ప్రభుత్వ రంగంలో సమగ్ర పంటల బీమా, కార్మికులకు నెలకు రూ. రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. 5. ఉపాధి హామీ ప్రాథమిక హక్కు. 6. రైల్వే రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ ఆపాలి. 7. ఉద్యోగాల్లో కాంట్రాక్టీకరణ ఆపాలి. 8. ఫిక్స్‌డ్ టెర్మ ఉపాధిని రద్దు చేయాలి. 9. ప్రతి వ్యక్తికి సంవత్సరానికి 200 రోజుల పని, రూ.600 రోజువారీ వేతనంతో ఉపాధి హామీని బలోపేతం చేయాలి. 10. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. 11. సంఘటిత, అసంఘటిత ఆర్థిక వ్యవస్థలో అందరికీ పెన్షన్, సామాజిక భద్రత కల్పించాలి. 12. ఎల్ఎఆర్ఆర్ చట్టం - 2013 (భూసేకరణ, పరిహారం, పునరావాస చట్టం, 2013లో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు, 2013)ని అమలు చేయాలి.

ఈ అఖిల భారత రైతు సదస్సుకు హాజరైన బల్బీర్ సింగ్ రాజేవాల్ సంయుక్త కిసాన్ మోర్చాతో తిరిగి కలిశారు. రాజేవాల్ ప్రిసీడియంలో సభ్యునిగా ఉండి ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. బీకేయూ (రాజెవాల్)తో పాటు నాలుగు రైతు సంఘాలు కూడా ఎస్‌కెఎంతో తిరిగి కలిశాయి. బీకేయూ(ఉగ్రహన్) ఎస్‌కెఎం పంజాబ్‌తో సమన్వయంతో పని చేస్తోంది. పంజాబ్‌లోని ఎస్కేఎం ఇప్పుడు 32 సంఘాల వేదికగా బలోపేతం అయింది.

పీ అండ్ జీ ఉద్యోగుల మారథాన్

- రూ.3 లక్షలు సేకరణ
- శంకర్ ఫౌండేషన్‌కు విరాళం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్‌లోని పీ అండ్ జీ ఇండియా గ్రూప్ ఉద్యోగులు స్పోర్ట్స్ మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.3 లక్షల విరాళాలు సేకరించి, వికలాంగ పిల్లలకు చేయూతనిచ్చే శంకర్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు. పీ అండ్ జీ ఇండియా కంపెనీ టైడ్, ఏరియల్ వంటి బ్రాండ్లను ఉత్పత్తి చేస్తుంది. ఆ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 300 మంది ఉద్యోగులు ఈ మారథాన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్లాంట్ హెడ్ సుమిత్‌రాణా మాట్లాడుతూ ఉద్యోగుల మానవతా సహాయాన్ని ప్రసంసించారు. ఉద్యోగుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించేందుకు కంపెనీ స్పోర్ట్స్ ఫెస్ట్‌లో భాగంగా మారథాన్ నిర్వహించామన్నారు. అలాగే క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలు కూడా నిర్వహించామన్నారు. తమసంస్థ బ్రాండ్లు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల మన్ననలు పొందాయనీ, విశేష ఆదరణ సంస్థను అగ్రస్థానంలో నిలుపుతున్నదని తెలిపారు.

అధికార లాంఛనాలతో ఆర్మీ ఉద్యోగి అంత్యక్రియలు

భట్టిప్రోలు : విధి నిర్వహణలో భాగంగా కాశ్మీర్ లోయలో పడి మృతి చెందిన ఆర్మీ ఉద్యోగి పప్పుల శ్రీరాములు అంతిమయాత్ర బాపట్ల జిలా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. శ్రీరాములు గత పదేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. ప్రస్తుతం చండీగఢ్ మంచు పర్వతాల్లో విధులు నిర్వహిస్తుండగా గత నెల 27న జారి లోయలో పడిపోయారు. తోటిసైనికులు గమనించి శ్రీరాములను వైద్య చికిత్స నిమిత్తం వైద్య శాలలకు తరలించారు.

కౌలు రైతుల్లో కలవరం..

పెరిగిన పెట్టుబడి • పంటకు దక్కని గిట్టుబాటు

భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడిపెల్లి రమేష్(50) 12 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశారు. పంట సరిగా పండక.. దిగుబడి రాక.. గిట్టుబాటుగాక అప్పు తీరదనే బెంగతో ఇంట్లో పురుగు మందు తాగి ఉరేసుకున్నాడు. ఇలా ఎంతో మంది రైతులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏటా ప్రాణం తీసుకుంటుండటం.. కౌలు రైతుల కుటుంబాల దుర్భర స్థితిని తెలియజేస్తోంది.



భూమిని కౌలుకు తీసుకుని పెట్టుబడులు పెట్టి.. కాయకష్టం చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి నానాటికీ మరింత దిగజారుతోంది. వచ్చిన లాభంలో పెట్టుబడి కోసం తీసుకొచ్చిన అప్పులు చెల్లించడంతోపాటు కౌలు డబ్బులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పంట పండకపోతే పెట్టుబడి కోల్పోవడంతో పాటు కౌలు డబ్బులు చేతి నుంచే చెల్లించాల్సి వస్తుండ టంతో అప్పుల భారం మరింత పెరిగిపోతోంది. పంట పండక.. చేసిన అప్పులు చెల్లించలేక.. ప్రభుత్వాల నుంచి సాయం అందకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతి ఏటా ఎంతో మంది ఇలా ప్రాణం తీసుకుంటున్నా.. కుటుంబాలు రోడ్డున పడుతున్నా పాలకులు దృష్టిసారించడం లేదు. తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వమైనా కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

అప్పుల భారం తట్టుకోలేక ఆత్మహత్యకు ఒడిగడుతున్న వైనం

ఏటా నమోదవుతున్న ఘటనలు..

నవతెలంగాణ
ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయం మాత్రమే తెలిసి.. అదే జీవనాధారంగా రైతులు బతుకుతున్నారు. సొంత భూమి లేకపోయినా.. ఇతరుల నుంచి కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1,17,268మంది రైతులు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఇందులో ఆదిలాబాద్‌లో 28,763మంది, నిర్మల్‌లో 33,212మంది, మంచిర్యాలలో 28,584, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 26,754మంది కౌలు రైతులు వ్యవసాయం సాగిస్తున్నారు. కౌలు రైతులకు గతంలో ప్రభుత్వం రుణ అర్హత కార్డులు అందజేసినా.. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని తొలగించింది. పహాణీల నుంచి కాస్తు కాలమ్ కూడా తొలగించింది. దీంతో పంటలు పండించిన కౌలు రైతులకు వాటిపై ఎలాంటి హక్కూ ఉండదు. పంట అమ్ముకోవాలన్నా భూ యజమాని పేరుపై విక్రయించాల్సి వస్తుంది. మరోపక్క కౌలు వ్యవసాయం గతంలో కొంత లాభం చేకూరినా.. ప్రస్తుతం పెరిగిన కౌలు డబ్బులతో పాటు పెట్టుబడి కూడా భారీగా పెరగడం.. మరోపక్క ప్రకృతి సహకరించకపోవడం వంటి కారణాలతో పంటలు పండించడం కష్టంగా మారిందని రైతులు అంటున్నారు.



ఇప్పటికైనా మేలు జరిగేనా..?

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో పాటు కౌలు రైతులకు కూడా మేలు చేస్తామని హామీనిచ్చింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రైతుభరోసా పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం అమల్లో భాగంగా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరానికి రూ.15వేల పెట్టుబడి సాయం అందిస్తామని భరోసా ఇచ్చింది. దీంతో ప్రభుత్వం భరోసా కౌలు రైతులకు కొంత ఊరట చెందే పరిణామంగా మారింది. కౌలు రైతుల పేర్లు గుర్తించడంతో పాటు వారికి ఏటా ఈ సాయం అందిస్తామని చెప్పడంతో కొంతైనా లాభం చేకూరే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కౌలు రైతులు పడుతున్న బాధ కొంతైనా తీరుతుందని ఆశిస్తున్నారు.

అప్పులు తీర్చలేక అవస్థలు..!

ఏటా వ్యవసాయం లాభదాయకంగా ఉండటం లేదు. పంట కోసం దళారులు, ఇతరుల వద్ద అప్పులు తీసుకురావాల్సి వస్తోంది. ప్రభుత్వాల నుంచి ఎలాంటి సహాయమూ అందడం లేదు. రుణ అర్హత కార్డు లేకపోవడంతోపాటు ఫసల్ బీమా వర్తించదు. వాతావరణ ఆధారిత బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. నకిలీ విత్తనాల బెడద, పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు లేకపోవడం, ఎరువుల ధరలు విపరీతంగా పెరగడం తదితర కారణాలతో కౌలు రైతులు దయనీయ స్థితిని ఎదుర్కోవాల్సి వస్తోంది.

వివిధ హొదాల్లో పనిచేస్తున్న...

విశ్రాంత ఉద్యోగులపై సర్కార్ నజర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పదవి విరమణ పొందినప్పటికి వివిధ హొదాల్లో పని చేస్తున్న విశ్రాంత ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. రిటైర్డ్ ఉద్యోగులను గత ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, బోర్డుల్లో నియమించింది. వారి నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా కాకుండా తమకు నచ్చిన వారిని ఇష్టారీతిన నియమించిందనే విమర్శలు కూడా అప్పట్లో వెల్లువెత్తాయి. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వారందరిని తప్పించాలనే ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తోంది. పక్షం రోజుల క్రితం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్ చైర్మెన్లను తొలగించిన సర్కార్, అదే తరహాలో ఉద్యోగులు, అధికారులు, మెంబర్లు తదితర పదవుల్లో కొనసాగుతున్న వారిని మార్చాలని నిర్ణయించినట్టు సమాచారం. సర్కార్ ఆలోచనకు అనుగుణంగా వారి లెక్కలను తీసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏ శాఖలో ఎంత మంది ఉన్నారు? ఏ ఏ హొదాలో పని చేస్తున్నారు? వారి కాల పరిమితి ఎంత? తదితర వివరాలను వెంటనే తెలపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇప్పటికే అన్ని శాఖలకు ఉత్వర్వులు జారీ చేసినట్టు సమాచారం.

పేదోళ్ల గుడిసెలు కూల్చటం అన్యాయం

• జగిత్యాలలో గుడిసె వాసులపై నాన్ బెయిల్‌బుల్ కేసులు • బుధ, గురువారాల్లో నిరసనలు : యస్ వీరయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమిలో పేదోళ్ల వేసుకున్న గుడిసెలు కూల్చటం అన్యాయమనీ, అరెస్టు చేసిన గుడిసె వాసులను వెంటనే విడుదల చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. నాన్ బెయిలబుల్ కేసులో జైలులో ఉన్న జి తిరుపతి నాయక్, జి నాగరాజు, జి రమేష్, జి పోచన్న, లెల్లల బాలకృష్ణ, కొంచపు శంకర్, పిట్టల హేమలత, రజియా సుల్తానాలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాసంఘాల కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వంచారు. గుడిసె వాసులపై నిర్బందానికి నిరసనగా బుధ, గురవారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఇండ్లను కూల్చేసి, తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేశారని పేర్కొన్నారు. తొమ్మిది మంది గుడిసెవాసులను నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెట్టి కరీంనగర్ జైలుకు పంపారని తెలిపారు. అర్ధరాత్రి దొంగలపై దాడులు చేసినట్టుగా భయభ్రాంతులకు గురి చేయటమేంటని ప్రశ్నించారు.

ప్రజా సంఘాల కార్యాలయాలు, ఇండ్లల్లో చొరబడి అరెస్టులు చేయడాన్ని తగదన్నారు. రెండేండ్లుగా ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేద ప్రజలపై పోలీసులు, అధికారులు పలు మార్లు అక్రమంగా గుడిసెలు కూల్చివేయడం, అరెస్టులు చేసి, స్టేషన్‌లో నిర్బందిస్తు న్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని వివిధ భూ పోరాట కేంద్రాల్లోనూ పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, కేసులు పెడుతున్నారని విమర్శించారు. మహబూబాబాద్, హనుమకొండ, కోరుట్ల భూ పోరాట కేంద్రాల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసాలు ఉంటున్నారని తెలిపారు. ఆ కేంద్రాలపై అర్ధరాత్రులు అక్రమంగా పేదలను అరెస్టులు చేసి గుడిసెలను తొలగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఉద్దేశ పూర్వకంగా పేద ప్రజల గుడిసె కేంద్రాలపై నిర్బంధాన్ని ప్రయోగించడం సరి కాదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకనుగుణంగా పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కల్పించడం కూడా ప్రభుత్వం బాధ్యతేనని తెలిపారు. తక్షణమే గుడిసె వాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసాలుంటున్న పేద ప్రజలందరినీ అర్హులుగా గుర్తించి ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జి నాగయ్య, చుక్కా రాములు ,టీ. సాగర్, పాలడుగు భాస్కర్, భూపాల్, అరుణ జ్యోతి, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో సీ4ఐఆర్ కార్యాలయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సీ4ఐఆర్) కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది. ఫోరం అధ్యక్షులు బోర్గే బ్రెండే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సంయుక్త ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ రాష్ట్రానికి విశిష్ట సహకారం అందించనుందని ఆయన తెలిపారు. బయో ఏషియా సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభించనున్నట్టు సీఎం వెల్లడించారు. "వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయి. జీవన విధానాలు, నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నాం. ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తున్నది. ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్వచించే ఆలోచనల నేపథ్యంలో చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఆయన చెప్పారు. దీంతో రోగులకు మెరుగైన సేవలు అందడంతో పాటు ఆరోగ్య సంరక్షణలో కొత్త సాంకేతిక విధానాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. కొత్త ఆవిష్కరణలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు.

వాణిజ్యం, వ్యాపారం

మరింత సులభతరం

'నాసిన్' ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ



అనంతపురం: నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్టర్ ట్యాక్సెస్ అండ్ నార్కొటిక్స్ అకాడమీ (నాసిన్)తో వాణిజ్యం, వ్యాపారం మరింత సులభతరం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో వాణిజ్య, వ్యాపారాభివృద్ధికి అనేక రకాల చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళవారం ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించారు. ముందుగా ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో లేపాక్షి వెళ్లారు. అక్కడి చారిత్రాత్మక కట్టడమైన వీరభద్ర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న నాసిన్‌కు చేరుకున్నారు. రూ.541 కోట్లతో నిర్మించిన ఈ సంస్థ భవనాలను బటన్ నొక్కి ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. గతంలో పన్నుల విధానం చాలా సంక్లిష్టంగా ఉండేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో పన్నుల విధానంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. జీఎస్టీతో దేశ ఆదాయం గణనీయంగా పెరిగిందని వివరించారు. గడిచిన తొమ్మిదేండ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటకొచ్చారని అన్నారు. ఆదాయపు పన్ను విధానంలోనూ మార్పులు తెచ్చామని తెలిపారు. ఏటా దేశంలో పన్నులు చెల్లించే వారి సంఖ్య మిడిల్ క్లాస్, నీయో మిడిల్ క్లాస్ సంఖ్య పెరుగుతోందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాలో నాసిన్ నిర్మాణంతో ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి అకాడమీని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, నాసిన్ డిప్యూటీ జనరల్ కెఎన్.రాఘవన్, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఏపీ నాయకుల అక్రమ అరెస్టు

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో సోమందేపల్లికి చెందిన సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు సోమవారం రాత్రి అరెస్టు చేసి మడకశిర స్టేషన్‌కు తరలించారు. నాసిన్ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కోసం గతంలో ఈ నాయకులు పోరాడారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.చాంద్ బాషా, బాబు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశులు, సీఐటీయూ మండల కార్యదర్శి కొండా వెంకటేశ్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో పెట్టారు. ప్రధాని పర్యటన అనంతరం వారిని విడుదల చేశారు. అక్రమ అరెస్టులను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ఖండించారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలని అడిగేందుకు వీల్లేకుండా సీపీఐ(ఎం) నాయకులను ప్రభుత్వ ప్రోద్భలంతో ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.

మూడు నెలల్లో భూసేకరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను మూడు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. అడ్డంకులన్నీ అధిగమించి, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ కొంతకాలంగా పెండింగ్‌లో పడిన సంగతి తెలిసిందే. భారత్ మాల పరియోజన ఫేజ్ వన్‌లో రీజనల్ రింగ్ రోడ్డు (ఉత్తరం) 158.645 కిలోమీటర్ల మేరకు తలపెట్టారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సగం వాటా నిధులు భరించాల్సి ఉంటుంది. 1935.35 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1459.28 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. నేషనల్ హైవే అథారిటీతో తలెత్తిన చిక్కుముడులు పరిష్కారం కాకపోవడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీనిని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు వరకు సెమీ అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ఇందులో భాగంగా రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని సీఎం అధికారులతో చర్చించారు. ఈ రహదారి పూర్తయితే రవాణా సదుపాయాలతో సెమీ అర్బన్ జోన్లో కొత్త పరిశ్రమలు రావటంతో పాటు అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అన్నారు. నిలిచిపోయిన భూసేకరణను రాబోయే మూడు నెలలలో పూర్తి చేయాలని, భూసేకరణతో పాటే ఆర్ఆర్ఆర్ (ఉత్తరం) పనులకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణం) భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలనీ, తదుపరి భూసేకరణ ప్రణాళికను రూపొందించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఎంత భారమైనా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

కోదండరాంతో యశస్వినీ రెడ్డి భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కోదండరాం ఇంటికి యశస్వినీ రెడ్డి, తన అత్త ఝాన్సీరెడ్డి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కోదండరాంను శాలువా కప్పి, బొకే అందజేశారు. అనంతరం తాజా రాజకీయాలపై చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు అవసరమని వారు కోదండరాంను కోరారు.



తెలంగాణ రావడంలో జైపాల్‌రెడ్డి కీలకపాత్ర

మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి, తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు. ఎస్. జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్‌లో పలువురు నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రం ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఆకాక్షించిన తెలంగాణను నిర్మిస్తామని చెప్పారు. జైపాల్ రెడ్డి పేరు మీద కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఆయన పేరు నిలిచిపోతుందన్నారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు వచ్చిందంటే జైపాల్ రెడ్డి కృషి ఫలితమే అని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయన ఉత్తమ లోక్‌సభ సభ్యుడిగా పేరుపొందారన్నారు. ఆయన లేకపోవడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసి పార్లమెంట్‌లో బిల్లును పాస్ ఘనత ఆయనది అన్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి స్టూడెంట్ లీడర్ నుంచి అంచలంచలుగా ఎదిగారన్నారు.

రక్షణ బాధ్యత తీసుకోరా?

• ఉద్యోగ హామీ పొందరా? • కార్మికులను ఇజ్రాయిల్ పంపడంపై సీఐటీయూ మండిపాటు



న్యూఢిల్లీ : కార్మికుల రక్షణకు ఎలాంటి బాధ్యత తీసుకోకుండా, వారి ఉద్యోగాలు, ఆదాయాలపై హామీలు పొందకుండా వారిని ఇజ్రాయిల్‌కు పంపడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. పాలస్తీనాపై అమానుషమైన, ఆటవికమైన మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు మన కార్మికులను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై మండిపడింది. ఈ మేరకు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలు కార్మికులను ఇజ్రాయిల్ పంపేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆ కుటిల యత్నాలకు లొంగిపోవద్దు. ఇజ్రాయిల్‌లో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. అక్కడి ప్రభుత్వం పాలస్తీనాపై మారణహోమం సాగిస్తూ వేలాది మంది పాలస్తీనా కార్మికులకు ఉపాధి లేకుండా చేసింది' అని ఆ ప్రకటనలో కార్మికులను కోరింది.


జాతీయ నైపుణ్యాభివృద్ధి మండలి (ఎన్ఎస్‌డీసీ) వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ గత సంవత్సరం నవంబరులో ఇజ్రాయిల్‌తో మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిసింది. ఈ ఒప్పందం ప్రకారం నిర్మాణం వంటి నిర్దిష్ట కార్మిక రంగాలలో తాత్కాలిక ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్‌కు భారతీయ కార్మికులను పంపుతుంది. పాలస్తీనాపై యుద్ధం సాగిస్తూ వేలాది మందిని ఇజ్రాయిల్ పొట్టనపెట్టుకుంటున్న సమయంలోనే ఈ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని సీఐటీయూ, దాని అనుబంధ భారత నిర్మాణ కార్మికుల సమాఖ్య (సీడబ్ల్యూఎఫ్ఐ) తీవ్రంగా ఖండించాయి. ఇది దేశంలోని వేలాది మంది నిరుద్యోగ యువతను మరణం అంచుకు నెట్టడం తప్పించి మరోటి కాదని సీఐటీయూ వ్యాఖ్యానించింది.

గాజాపై ఇజ్రాయిల్ ప్రారంభించిన ఆటవిక దాడి 100వ రోజుకు చేరింది. ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలోని బీజేపీ ప్రభుత్వాలు యువకులను ఉద్యోగాల కోసం ఇజ్రాయిల్‌కు పంపేందుకు ఎంపిక ప్రక్రియ జరుపుతున్నాయి.

అయితే కేంద్ర మంత్రిత్వ శాఖ కానీ, ఎన్ఎస్‌డీసీ కానీ అక్కడికి వెళ్లే కార్మికుల భద్రత, భవిష్యత్తుపై ఎలాంటి బాధ్యత తీసుకోవడం లేదు. వారి సామాజిక భద్రత గురించి, ఇతర రకాలుగా కార్మికులకు కనీస రక్షణ కల్పించడం గురించి పట్టించుకోవడం లేదు. అదే సమయంలో ఇజ్రాయిల్‌లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన నైపుణ్యాన్ని గురించి బోధించే పేరుతో నిరుద్యోగ యువత నుండి సంబంధిత మంత్రిత్వ శాఖ పది వేల రూపాయల చొప్పున దోచుకుంటోంది.

ఇజ్రాయిల్‌కు కారుచౌకగా కార్మికులను పంపేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు విరుద్ధంగా ఉన్నాయని తపన్ సేన్ ఆ ప్రకటనలో విమర్శించారు. ఆటవిక దాడులకు తెగబడుతున్న యుద్ధోన్మాద ఇజ్రాయిల్‌కు బాసటగా నిలుస్తూ, భారతీయ కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. ఇలాంటి ఆటవిక చర్యలకు వెంటనే స్వస్తి చెప్పాలని ఆయన కోరారు.

పతంగులు ఎగరవేస్తూ యువకుడు మృతి


ఫైల్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పతంగులు ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి పడి యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహమత్‌నగర్‌లో నివసిస్తున్న కపిల్ దేవ్ చౌహాన్(23) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం పండుగ సందర్భంగా స్నేహితులు ఆకాష్, జగదీష్‌తో కలిసి మొదటగా బిల్డింగ్‌పై మద్యం తాగారు. అనంతరం నాలుగో అంతస్తుపై కపిల్ దేవ్ చౌహాన్ పతంగులు ఎగరవేస్తుండగా కాలుజారి భవనంపై నుంచి కింద లిఫ్ట్ కోసం తవ్వించిన గుంతలో పడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. అతని సోదరుడు చౌహాన్ దేవ్ ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాలుజారి పడిపోయాడా లేక మరెవరైనా తోసేశారా అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంపాదకీయం

సిరిసిల్ల వెతలు

కొత్త ఏడాది ప్రారంభంలోనే సిరిసిల్ల నేతన్నల బతుకులు కష్టాలపాలయ్యాయి. విద్యుత్ చార్జీల భారం మోయలేక, పెరిగిన ముడి సరుకుల ధరలకు అనుగుణంగా మార్కెట్ ధర రాక కొన్నేండ్లుగా టెక్స్‌టైల్ పార్క్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. అమ్ముడు పోని కోటి మీటర్ల బట్ట యాజమాన్యాన్ని నిండా ముంచేసింది. చేసేది లేక వ్యాపా రులు రెండు వారాల కిందట టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమ లను మూసివేశారు. ఫలితంగా దానిపై ఆధారపడ్డ ఇరవై వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. పూట గడవడవమే కష్టంగా మారి కన్నీటితో కడుపు నింపుకుంటున్నారు. వాస్తవానికి నేతన్నలకు మా ప్రభుత్వం భరోసా అని నిత్యం చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ పతనానికి పునాది పడింది.

అధికారంలో ఉన్నప్పుడు పట్టిం చుకోను కేటీఆర్ ఇప్పుడు నేతన్నలను ఆదుకో వాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ట్వీట్ చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలను వెంటనే ఆదుకుంటామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హా మీని నిలబెట్టుకోవాలి. యుద్ధప్రాతిపదికన ఆ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. నష్టా లకు ప్రధాన కారణమైన విద్యుత్ రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. అలాగే ప్రభుత్వం నుండి వారికి కొత్త ఆర్డర్లు ఇప్పించాలి.

సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలో 2002లో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. అప్పట్లో నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతుండే వారు. వారి జీవితాలు మెరుగు పరచాలని చేనేత కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేశాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో 60 ఎకరాల విస్తీర్ణంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు జరిగింది. సుమారు రూ.7.76 కోట్ల అంచ నాతో ఈ పార్క్ నిర్మించారు. ఇది మన రాష్ట్రంలోనే మొట్టమొదటి టెక్స్‌టైల్ పార్క్‌గా అప్పట్లో అవతరించింది. నేత వృత్తి వారికి పార్క్‌లో పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తూ 217 ప్లాట్లను విభజించి కేటాయించారు. స్థాపించిన ఒక్క ఏడాదిలోనే 115 వరకు పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. మొదటి పదేండ్లు వ్యాపారులు లాభాలు బాగానే ఆర్జించారు. ఆ తర్వాత కష్టాలు మొదలయ్యాయి.

విద్యుత్ చార్జీల భారంతో గతేడాది 40 పరిశ్రమలు మూసివేశారు. బీఆర్ఎస్ హయాంలోనే సుమారు 60 వరకు మూతపడ్డాయి. ప్రస్తుతం 32 యూనిట్లు మాత్రమే కొనసాగుతుండగా ఈ జనవరి మొదటి వారంలో వీటిని కూడా వ్యాపారులు మూసి వేశారు. దీనికి ప్రధాన కారణం విద్యుత్ భారమే. యూనిట్ విద్యుత్ ధర రూ.3.75 పైసలున్నపుడు వ్యాపారం లాభదాయంగానే నడిచింది. ఆరేండ్ల కిందట యూనిట్ ధర రూ.8 చేయడంతో వ్యాపారులపై అదనపు భారం పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాయితీ ఇవ్వకపోవడంతో నష్టాలపాల



య్యారు. అయితే సిరిసిల్లలో బతుకమ్మ చీరల బట్ట ఉత్పత్తి చేసే ఎస్ఎస్ఐ, మ్యాక్స్ సంఘాల నుండి మాత్రం రూ.4 చార్జీ మాత్రమే వసూలు చేస్తున్నారు. వీరికి యూనిట్‌కి రూ.2 చొప్పున బీఆర్ఎస్ ప్రభుత్వం రాయితీ ప్రకటించింది. కానీ కష్టాల్లో ఉన్న టెక్స్‌టైల్ పార్క్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి రాయితీ ఇవ్వలేదు.

ఈ వ్యాపారులు ఇప్పుడే కాదు ఆర్థిక భారాలు భరించలేక గతంలో కూడా పలుమార్లు పరిశ్రమలను మూసివేయాల్సి వచ్చింది. నాలుగేండ్ల కిందట మాజీ మంత్రి కేటీ ఆర్‌ను కలిసి టెక్స్ టైల్ పార్క్ వ్యాపారులు విద్యుత్ చార్జీల రాయితీ ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. తప్పకుండా ఇస్తామని హామీ కూడా ఇచ్చారు. కానీ ఆయన మాట నిలబెట్టు కోలేదు. రాష్ట్రం ఏర్పడి తర్వాత 2018లో, 2021లో మాత్రమే రియింబర్స్‌మెంట్ చేశారు. కానీ 2022 జనవరి నుండి 2023 డిసెంబర్ వరకు బకాయిలు ఇవ్వకపోవడంతో వ్యాపారులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారు. ఆ నష్టాలను భరించలేక రూ.4.50 లక్షలకు కొనుగోలు చేసిన తమ రాపియర్స్‌ను సగం ధరకే అమ్మేసుకుంటున్నారు. ఇప్పటికే 115 యూనిట్లలో 82 రాపియర్స్‌ను అమ్మేసుకున్నారని అంచన. అంటే వారి పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఒక్కో వస్త్ర పరిశ్రమ యూనిట్‌కు రూ.2 లక్షల నుంచి ఆరు లక్షల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. విద్యుత్ చార్జీలకు తోడు నూలు రేట్లు కూడా పెరిగి వీరిపై భారం మరింత పడింది. ఇక ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు కూడా ఆకాశాన్నంటాయి. దాంతో తయారు చేసిన బట్టను ఇతర ప్రాంతాలకు రవాణా చేయడం కష్టమైంది. సప్లై లేట్ అవుతుందని ముంబయితో పాటు మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రైవేట్ ఆర్డర్లు కూడా ఆగిపోయాయి. అలాగే గతంలో మీటర్ బట్టను మార్కెట్‌లో రూ.18 నుంచి రూ.70 వరకు అమ్ముతుండే వారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధర లేకపోవడంతో నష్టాలను చవిచూడాల్సి వస్తున్నది. ప్రస్తుతం పార్క్‌లో 1200 మంది కార్మికులు ప్రత్యక్షంగా, రెండు వేల మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. పరిశ్రమల మూసివేతతో దాదాపు మూడు వేల మంది రోడ్డున పడ్డట్టయ్యింది.

తాము అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోను కేటీఆర్ ఇప్పుడు నేతన్నలను ఆదుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ట్వీట్ చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలను వెంటనే ఆదుకుంటామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకోవాలి. యుద్ధప్రాతిపదికన ఆ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. నష్టాలకు ప్రధాన కారణమైన విద్యుత్ రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. అలాగే ప్రభుత్వం నుండి వారికి కొత్త ఆర్డర్లు ఇప్పించాలి. అప్పుడే సిరిసిల్ల టెక్స్‌టైల్స్ పార్క్‌పై ఆధారపడ్డ కార్మికుల సమస్యలకు కొంతైనా పరిష్కారం దొరుకుతుంది.

మధ్య ప్రాచ్య సంక్షోభం : ఎమెన్‌పై అమెరికా, బ్రిటన్ దాడులు!

పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలో పరిణామాలు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. తమ శత్రువులు, ఇజ్రాయెల్ గూఢచార కేంద్రాలపై దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉండే నౌకలపై కొనసాగిస్తున్న దాడులను ఎమెన్‌లోని హౌతీ సాయుధులు తీవ్రం చేశారు. వారి మీద అమెరికా, బ్రిటన్ ప్రత్యక్షంగా దాడులు చేస్తుండగా పది దేశాలు వాటికి వివిధ రూపాలలో సాయపడుతున్నాయి. గాజాపై యూదు దురహంకారుల మారణకాండ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ముడి చమురు ధరలు ఇప్పుడున్న బ్రెంట్ రకం 78 డాలర్ల నుంచి ఏప్రిల్ నాటికి 110 డాలర్ల వరకు పెరగవచ్చని కొందరు జోశ్యాలు చెబుతున్నారు. తాము పాలస్తీనాకు మద్దతుదార్లమే అనే సంకేతాలు ఇచ్చేందుకు ఎర్ర సముద్రంలో ప్రవేశించే అనేక నావలు చైనా, రష్యా సిబ్బందితో నడుస్తున్నట్లు సంకేతాలు పంపుతున్నాయి. ఇవి నిజంగా ఆ దేశాల కంపెనీలకు చెందినవేనా లేక దాడులను తప్పించుకొనేందుకు అలా సూచిస్తున్నాయా అన్నది నిర్ధారణ కాలేదు. ఉత్తర గాజా ప్రాంతంలో పౌరుల ప్రాణ రక్షణకు అవసరమైన ఆహారం, ఔషధాలు, మంచినీరు, ఇతర అవసరాలను అందచేస్తున్న సంస్థలను ఇజ్రాయిల్ అడ్డుకుంటున్నదని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఇప్పటివరకు గాజాలో 24వేల మందికి పైగా పౌరులను ఇజ్రాయిల్ చంపింది, 61వేల మంది గాయపడ్డారు. తాను గనుక అధ్యక్షుడిగా ఉండి ఉంటే పరిస్థితిని ఎంతో వేగంగా చక్కదిద్ది ఉండేవాడినని డోనాల్డ్ ట్రంప్ చెప్పుకున్నాడు. తాను పదవిలో ఉంటే అసలు ఇజ్రాయిల్ దాడే చేసి ఉండేది కాదన్నాడు. అమెరికా చరిత్రలో జోబైడెన్ పరమ చెత్త అధ్యక్షుడని వర్ణించాడు.




ఎం కోటేశ్వరరావు
8331013288

ప్రపంచ ముడిచమురు సరఫరా వ్యవస్థ దెబ్బతినవచ్చని ఆరు నుంచి ఎనిమిది మిలియన్ల పీపాల సరఫరా లోటు ఏర్పడవచ్చని అక్టోబరు చివరిలో ప్రపంచ బాంకు హెచ్చరించింది. ఫలితంగా 56 నుంచి 75 శాతం వరకు ధరలు పెరిగి 140 నుంచి 157 డాలర్ల వరకు పీపా ధర పెరగవచ్చని పేర్కొన్నది. అయితే చమురు వ్యాపారులు మార్చి, ఏప్రిల్ నెలల్లో పీపా ధర 110 డాలర్ల వరకు పెరగవచ్చనే అంచనాతో 30 మిలియన్ల పీపాల మీద పందెం కాశారు. (అంతకంటే తక్కువ ధర ఉంటే వారు చెల్లిస్తారు ఎక్కువ ఉంటే ఇతరుల నుంచి తీసుకుంటారు. చమురు చేతులు మారదు) దీనికి ప్రధాన కారణం ఇరాన్ పూర్తి మద్దతు ఉన్న హౌతీ సాయుధుల చర్యలే. అదే విధంగా మే, జూన్ మాసాల్లో 130 డాలర్లు ఉండవచ్చని కూడా పందెం కాస్తున్నారు. మార్కెట్ విశ్లేషకులు మాత్రం ఈ ఏడాది ఆరునెలల్లో వంద డాలర్లకు పైగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. మధ్య ప్రాచ్యంలో పెద్ద పరిణామాలేవీ జరగకపోవచ్చని అనేక మంది చెబుతున్నారు.

ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ దళం (ఐఆర్‌జిసి) సోమవారం నాడు ఇరాక్, సిరియాల్లోని శత్రు కేంద్రాలు, స్థావరాలపై ఖండాంతర క్షిపణులతో దాడులు జరిపింది. ఇరాక్‌లోని కర్దిష్ పాక్షిక స్వయం పాలిత ప్రాంత రాజధాని ఎర్బిల్ నగరంలోని ఇజ్రాయెల్ గూఢచార కేంద్రంపై దాడులను కేంద్రీకరించింది. పేలుళ్ల కారణంగా జరిగిన నష్టం గురించి వెల్లడి కాలేదు గానీ ఐదుగురు మరణించినట్లు కర్దిష్ డెమోక్రటిక్ పార్టీ ప్రకటించింది. ఈనెల ప్రారంభంలో ఇరాన్‌లోని కెర్మెన్ పట్టణంలో జరిపిన దాడుల్లో వంద మంది మరణానికి కారకులం తామే అని ఐఎస్ఐఎల్ ప్రకటించింది. సోమవారం నాడు సిరియాలోని ఆ సంస్థ కేంద్రాలపై ఇరాన్ దాడులు చేసింది. సిరియాలోని ఐఎస్ఐఎస్ తుర్కిస్తాన్ ఇస్లామిక్ పార్టీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ సోమవారం నాడు దీర్ఘశ్రేణి క్షిపణి దాడి జరిపిందని, నిజానికి ఇది ఇజ్రాయిల్‌ను హెచ్చరించటమే అని ఇరాన్ మిలిటరీ వ్యవహారాల జర్నలిస్టు మహమ్మద్ షల్‌టొకీ చెప్పాడు. ఆ క్షిపణి పన్నెండు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించిందని, ఇంతకు ముందెన్నడూ ఇలాంటి దాడి జరపలేదని అన్నాడు. తాను తలచుకొంటే నేరుగా ఇజ్రాయిల్‌లోని లక్ష్యాలను గురిచూసి కొట్టగలనని చెప్పటమే ఇదన్నాడు. హమాస్‌ను ఓడించటం జరిగేది కాదని అయినప్పటికీ లక్ష్యాన్ని సాధించాల్సిందేనని ఇజ్రాయిల్ న్యాయశాఖ మాజీ మంత్రి, ప్రస్తుత యుద్ధ కాబినెట్ మంత్రి గిడియన్ సార్ చెప్పాడు. వంద రోజులుగా జరుపుతున్న దాడుల మీద పెద్దఎత్తున వత్తిడి వస్తున్నది. గాజాపై యుద్ధాన్ని సమర్థిస్తున్నందుకు గాను ఇద్దరు ముఖ్యమైన అధికారులు జో బైడెన్‌కు తమ రాజీనామాలను సమర్పించారు. ఎర్ర సముద్రంలో అమెరికా వస్తు రవాణా నౌక ఎంవి జిబ్రాల్టర్ ఈగిల్‌పై ఎమెన్ కేంద్రంగా ఉన్న హౌతీ సాయుధులు క్షిపణులతో దాడులు జరిపారు. అది మార్షల్ ఐలాండ్స్ పతాకంతో ఉంది. పెద్దగా నష్టం లేదని, ప్రయాణం కొనసాగిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఎమెన్‌లోని హౌతీ స్థావరాలపై అమెరికా, బ్రిటన్ దాడులు జరుపుతున్నాయి. సోమవారం నాడు ఒక విమానాశ్రయం వద్ద పేలుళ్లు వినిపించాయి. ఇజ్రాయిల్ వైపు వెళ్లే నౌకలపై దాడులను కొనసాగిస్తూనే ఉంటామని హౌతీ నేతలు ప్రకటించారు. అమెరికా మద్దతు ఉన్న ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రం, ఏడెన్ జలసంధికి దగ్గరగా ఉన్న కీలక ప్రాంతం, రాజధాని సనాతో సహా ముఖ్యమైన ప్రాంతాలన్నీ హౌతీ సాయుధుల ఆధీనంలో ఉన్నాయి. తమదే అధికారం అని ప్రకటించుకున్నాయి. ఎమెన్‌పై దాడులను ఆపాలని ఇరాన్ ప్రభుత్వం అమెరికా, బ్రిటన్‌లను కోరింది. ఆ దాడులు చట్టవిరుద్ధమని ప్రకటించగా తాము ఆత్మరక్షణ కోసం జరుపుతున్నట్లు అమెరికా చెప్పుకుంటున్నది. హౌతీలకు ఇరాన్ మద్దతు ఉన్న సంగతి తెలిసిందే. ఎమెన్ అంతర్యుద్ధంలో హౌతీలకు వ్యతిరేకంగా అమెరికా అనుకూల శక్తులకు దాదాపు పది సంవత్సరాలపాటు మద్దతు ఇచ్చిన సౌదీ అరేబియా ఇటీవల ఇరాన్‌తో దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకుంది. దాంతో హౌతీలపై చేస్తున్న దాడులకు సాయాన్ని నిలిపివేసింది. ఈ పరిణామం మింగుడుపడని అమెరికా ఇప్పుడు ఎర్ర సముద్రంలో నౌకల రక్షణకు గాను తాము ఎమెన్‌పై దాడులు జరుపుతున్నట్లు సాకు చూపుతున్నది. హౌతీల వెనుక ఇరాన్ ఉన్నట్లు ఆరోపిస్తున్నది.

అమెరికా నౌకపై దాడి దానికి ప్రతిగా బ్రిటన్‌తో కలసి అమెరికా దళాలు చేస్తున్న దాడుల తరువాత హౌతీలు ఏమాత్రం వెనక్కు తగ్గేది లేదని ప్రకటించటంతో అమెరికా కూటమి సామర్థ్యం గురించి విశ్లేషకులు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. సమీప భవిష్యత్‌లో తాము ఎల్ఎన్‌జి రవాణా నౌకలను ఎర్ర సముద్రంలోకి పంపే అవకాశం లేదనని కతార్ ప్రకటించింది. గురువారం నాటి అమెరికా, బ్రిటన్ దాడుల తరువాత ఆ మార్గంలో ప్రయాణించే నౌకలు తగ్గాయి. గత ఆరువారాల్లో హౌతీలు 30సార్లు నౌకలపై దాడులు జరిపారు. గాజాపై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేస్తే తాము కూడా స్వేచ్ఛగా నౌకల రవాణాను అనుమతిస్తామని ప్రకటించారు. తమ దాడులు ఒక హెచ్చరిక మాత్రమేనని, నిరంతరం కొనసాగిస్తామని చెప్పలేదని బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ చెప్పాడు. ఐరాస గుర్తింపు పొందిన ఎమెన్ ప్రభుత్వం హౌతీలను ఓడించాలంటే తమకు మిలిటరీ ఆయుధాలు, శిక్షణతో పాటు గూఢచార సమాచారాన్ని అందించాలని పశ్చిమ దేశాలను కోరింది. తొమ్మిది సంవత్సరాల పాటు సౌదీ అరేబియా చేసిన ప్రయత్నాలు



ఫలించలేదని, వైమానిక దళ శక్తి చాలదని మేజర్ జనరల్ ఇదారస్ చెప్పాడు.హౌతీల క్షిపణులు భూగర్భంలో ఉంటాయని వాటిని పసిగట్టటం కష్టమని కూడా చెప్పాడు. ఆదివారం నాడు ఎమెన్ పిఎల్‌సి ప్రభుత్వ ప్రధాని మయీన్ అబ్దుల్ మాలీతో బ్రిటన్ రాయబారి భేటీ అయ్యాడు. మరుసటి రోజు తాము ఇజ్రాయిల్‌ను సమర్ధించటం లేదని, పాలస్తీనియన్లకు మద్దతు ఇస్తున్నట్లు ఎమెన్ ప్రకటించింది. తొలిసారిగా ఎమెన్‌పై అమెరికా, బ్రిటన్ దాడులకు దిగినప్పటికీ వాటిని ఎదురుదాడులుగా పరిగణించలేమని కొందరు చెబుతున్నారు. ఎర్ర సముద్రంలో స్వేచ్ఛగా తమ నౌకలు తిరిగే హక్కుందని స్పష్టం చేయటమే అసలైన లక్ష్యమని చెబుతున్నారు. ఈ దాడులకు ఆస్ట్రేలియా, బహరెయిన్, కెనడా, నెదర్లాండ్స్ తదితర దేశాల మద్దతు ఉంది. హౌతీల చరిత్ర చూసినపుడు వారిని ఎవరూ తక్కువ అంచనా వేయకూడదని చెబుతున్నారు.అమెరికా యుద్ధ నౌక డెస్ట్రాయర్ మీద జరిపిన దాడి తరువాత సోమవారం నాడు అమెరికా వాణిజ్య నౌక మీద హౌతీలు దాడులు జరిపారు. ఎర్ర సముద్రం నుంచి సూయజ్ కాలువకు వెళ్లే మార్గంలో కీలకమైన బాబ్ అల్ మండెబ్ జలసంధితో సహా ఎమెన్ కీలక ప్రాంతాలన్నీ హౌతీల చేతుల్లో ఉన్నాయి. ఉద్రిక్తతలు మరింత దిగజారకుండా చూడాలని జోబైడెన్ పైకి చెబుతున్నప్పటికీ ఇజ్రాయిల్‌కు ఆయుధాలు పంపేందుకు ఇప్పటికి రెండు సార్లు అమెరికా పార్లమెంటును పక్కన పెట్టి తన అధికారాలను వినియోగించాడు. రానున్న రోజుల్లో ఎమెన్ మీద దాడులు జరిపితే పరిస్థితి విషమించవచ్చు.

విశ్లేషకుల అంచనాలు తప్పవచ్చు, పోరు తమకు లాభం చేకూర్చుతుందని అమెరికా, దాని మిత్ర దేశాలు భావిస్తే ఆ ప్రాంతాన్ని యుద్ధ రంగంలోకి లాగవచ్చు. అదే జరిగితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. ప్రపంచ కంటెయినర్ రవాణా 30, పన్నెండుశాతం ప్రపంచ వాణిజ్యం ఎర్ర సముద్రం గుండా జరుగుతున్నది. ఐరోపాతో మన దేశ వస్తువాణిజ్యం 80శాతం ఈ మార్గం నుంచే ఉంది. రవాణా వ్యయం పెరిగి మనం చేసుకొనే దిగుమతుల ఖర్చు పెరిగితే వాటిని మనజనం మీద మోపుతారు. అదే మన ఎగుమతుల రవాణా ఖర్చు పెరిగితే వాటిని కొనే వారు లేకపోతే పరిస్థితి ఏమిటన్నది సమస్య. ఇప్పటివరకైతే ఎలాంటి సమస్య లేదు గానీ జనవరి నుంచి ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు. నవంబరు మధ్య నుంచి సూయజ్ కాలువ ద్వారా ఎర్ర సముద్రంలో ప్రవేశించాల్సిన నౌకలలో 95 శాతం ఆఫ్రికాలోని గుడ్‌హోప్ అగ్రంను చుట్టి వస్తున్నాయి. దీని వలన నాలుగు నుంచి ఆరువేల నాటికల్ మైళ్ల దూరం అదనంగా ప్రయాణించాల్సి రావటం, 14 నుంచి 20రోజులు అదనపు ప్రయాణం చేయాల్సి ఉంది. ఇజ్రాయిల్ దాడులను కొనసాగించినంత కాలం హౌతీల దాడులు కొనసాగుతూనే ఉంటాయి. అదే జరిగితే ప్రపంచ ముడిచమురు సరఫరా వ్యవస్థ దెబ్బతిన వచ్చుని ఆరు నుంచి ఎనిమిది మిలియన్ల పీపాల సరఫరాలోటు ఏర్పడ వచ్చని అక్టోబరు చివరిలో ప్రపంచబ్యాంకు హెచ్చరించింది. ఫలితంగా 56 నుంచి 75శాతం వరకు ధరలు పెరిగి 140 నుంచి 157 డాలర్ల వరకు పీపా ధర పెరగవచ్చని పేర్కొన్నది. అయితే చమురు వ్యాపారులు మార్చి, ఏప్రిల్ నెల ల్లో పీపాధర 110 డాలర్లవరకు పెరగవచ్చనే అంచనాతో 30 మిలియన్ల పీపాల మీద పందెం కాశారు. (అంతకంటే తక్కువ ధర ఉంటే వారు చెల్లిస్తారు ఎక్కువ ఉంటే ఇతరుల నుంచి తీసుకుంటారు. చమురు చేతులు మారదు) దీనికి ప్రధాన కారణం ఇరాన్ పూర్తి మద్దతు ఉన్న హౌతీ సాయుధుల చర్యలే. అదే విధంగా మే, జూన్ మాసాల్లో 130డాలర్లు ఉండవచ్చనీ పందెం కాస్తున్నారు. మార్కెట్ విశ్లేషకులు మాత్రం ఈ ఏడాది ఆరునెలల్లో వంద డాలర్లకు పైగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. మధ్య ప్రాచ్యంలో పెద్ద పరిణామాలేవీ జరగకపోవచ్చని అనేక మంది చెబుతున్నారు. డిసెంబరులో రాయిటర్స్ సర్వేలో 34 మందిలో ఒక్కరే ఈ ఏడాది 90 డాలర్లకంటే ఎక్కువ ఉండవచ్చని చెప్పారు. అమెరికా, ఇతర పశ్చిమదేశాలు అనుసరిస్తున్న వైఖరి కారణంగా మొత్తం మీద పరిణామాలు ఆందోళనకరంగా మారుతు న్నాయి. తమమీద దాడులు జరిగిన తరువాత కూడా అమెరికా నౌకల మీద హౌతీలు దాడులు చేశారు. ఇవి ప్రాంతీయ యుద్ధానికి దారితీసే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు.

భారత్ వికసిస్తోందా..?

'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' పేరుతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ ప్రభుత్వం, తన పదేళ్ళ పాలనా కాలంలోసాధించిన ప్రగతి ప్రస్థానాన్ని దేశ మొత్తం తిరిగి వివరించే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది.కేంద్ర మంత్రులు ఈ దిశగా తమ ప్రయత్నాలను ప్రారంభించారు.మన దేశ జాతీయ స్థూల ఉత్పత్తి(జీడీపీ)7శాతం వృద్ధి రేటుతో ప్రగతి పథంలో దూసుకుపోతుంది అని అంటుంన్నారు. అంతేకాక 2047 నాటికి గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో 3వ, ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశాభావాన్ని భారత ప్రధాని మోదీజీ ఇటీవల వ్యక్తం చేశారు కూడా. ఇది సంతోషించదగిన విషయం. అయితే,ఈ ప్రకటనను కేవలం ఊహలు అభిలాషల పరంగా కాకుండా వాస్తవిక గణాంకాల ఆధారంగా పరిశీలించటం అవసరం.

సాధారణంగా జీడీపీ వృద్ధి రేటు ఏ మేరకు పెరిగిందో చూడాలంటే అంతకు ముందు సంవత్సరపుతో పోల్చి ప్రస్తుత జీడీపీ ఎంతపెరిగిందో ప్రకటిస్తారు.కానీ, మన ప్రభుత్వం 2021లో కోవిడ్ సందర్భంగా మన జీడీపీ మైనస్ 5.8 శాతం మాత్రమే నమోదయింది. దీనితో పోల్చి 2022-2023లలో జీడీపీ వృద్ధిరేటు 7 శాతానికి పైగా వృద్ధి చేరిందనట్లుగా ప్రభుత్వం లెక్కలు కట్టింది. కానీ వాస్తవాలు పరిశీలిస్తే 2004-14 సంవత్సరాల మధ్య పదేళ్ల కాలంలో జీడీపీ వృద్ధిరేటు సగటున 8.1శాతంగా ఉండింది. అదే పదేళ్ళ కాలంలో బీజేపీ ప్రభుత్వలో అది కేవలం 5.4 శాతం మాత్రమే ఉంది.ఒక వేళ బీజేపీ ప్రభుత్వం చెబుతున్నట్లు జీడీపీ ప్రగతి పథంలో ఉన్నట్లైతే ఆ అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజల నిత్య జీవన విధానంలో ప్రతిబింబించాలి కదా! మరి వాస్తవంగా అలా ఉందా? నిష్పాక్షికంగా పరిశీలన చేద్దాం.



డా.కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఇటీవల ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు పెరిగి పోతున్నాయని వెల్లడించింది. అలాగే 'ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్' సంస్థ కూడా తన నివేదికలో గత దశాబ్ద కాలంలో దేశంలోని సంపన్నుల ఆదాయం పది రెట్లు పెరిగిందని స్పష్టంగా వెల్లడించింది. ప్రస్తుతం వారి వార్షికాదాయం నేటి భారతదేశ బడ్జెట్ కంటే అధికమని కూడా తెలిపింది. కేవల మన దేశ జనాభాలో ఒక్క శాతంగా ఉండే సంపన్న వర్గాలకే మొత్తం దేశ ఆదాయంలో సుమారు 73 శాతం పోతుందనీ, ఇక 67 కోట్ల మంది సామాన్య ప్రజల ఆదాయం మాత్రం కేవం ఒక్క శాతమే పెరిగింది అని పేర్కొంది. మరి దీన్ని ప్రగతి పథం అంటారా? బీజేపీ ఆర్థిక నిపుణులు నిజాలు వెల్లడించాలి.

దేశంలో అనునిత్యం విద్యా, వైద్య, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయి.ఖర్చులు భారమై కుటుంబాలు రుణభారంతో వొరిగిపోయాయి. వడ్డీలు చెల్లించలేక ఉన్న కొద్దిపాటి ఆస్తులు కూడా అమ్ముకుంటున్నారు. దేశంలో ప్రతి ఏటా 6.3 కోట్ల మంది దారిద్రంలోకి నెట్టబడుతున్నారని ఈ సంస్థ స్పష్టంగా పేర్కొంది. బీజేపీ ప్రభుత్వం చెబుతున్నట్లు దేశంలో జీడీపీ వృద్ధి రేటు బాగా ఉంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి కదా! నిజానికి అలా పెరుగుతున్నాయా? మోదీజీ ప్రభుత్వ హామీ ప్రకారం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ పాటికే ఈ పదేళ్ళలో 20కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి. మరి ఇచ్చారా? లెక్కలు ఉన్నాయా? ప్రస్తుతం దేశంలో నిరుద్యోగిత రేటు 10 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. నిజానికి కొత్త కొలువులు రాక పోగా ఉన్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి.

ఇప్పటికే దేశ జనాభా కుల, మత, ప్రాంత, లింగ వివక్షతలతో కునారిల్లుతుంది. దానికి తోడు ఈ ఆర్థిక అసమానతలు కూడా చేరడంతో భారత భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు వెలడిస్తున్నారు. ప్రముఖ ప్రొఫెసర్. హిమాన్షు (జేఎన్‌యూ)ఇదే విషయాన్ని బలపరచారు. పోనీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా మెరుగు పడ్డాయా? అంటే, అదీలేదు. పేదరికం పెద్ద ఎత్తున పెరుగుతోందని అంతర్జాతీయ సూచీలు వెల్లడిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్‌ధన్ అకౌంట్లలో డబ్బులే లేవు. సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. 74.1 శాతం భారతదేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితికి చెందిన 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్' తన నివేదికలో తెలిపింది. జీడీపీ వృద్ధిరేటు సాధించడంలో విశేషమైన పాత్ర పోషిస్తున్న కార్మికులు, రైతుల జీవన స్థితిగతులు ఏమైనా మెరుగుపడ్డాయా? అంటే అదీ లేదు. ప్రభుత్వ సంస్థల్లో కెల్లా అతి పెద్దదైన రైల్వేలతో సహా ఉద్యోగ నియామకాలను కేంద్ర ప్రభుత్వం దాదాపు నిలిపివేసింది. ఎటువంటి ఉద్యోగ భద్రత లేని, అత్యంత తక్కువ వేతనాలకు ఈ రోజున కార్మికులు పనిచేయవలసి వస్తోంది. కొత్తగా వస్తున్న కొద్దిపాటి ఉపాధి కూడా కాంట్రాక్టు, అసంఘటిత రంగాల నుండే వస్తుంది.వీరికి నెలకు పదిహేను వేలకు మించి ఆదాయం లేదు. మహిళాభివృద్ధి, బేటీ పడావో అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, మోదీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందికి పైగా మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు, వేతనాలు కూడా అత్యంత తక్కువ. అవి కూడా సకాలంలో విడుదల కావు. పేదలకు పోషకాహారం, మహిళా, శిశు సంరక్షణ వంటి ముఖ్యమైన అనేక సేవలందిస్తున్న ఈ స్కీం వర్కర్ల సమస్యలు చెప్పనలవికావు. చివరకు ఆరెస్సెస్‌కు అనుబంధంగా ఉన్న భారతీయ మజ్దూర్ సంఘ్ కూడా వీరి సమస్యల పరిష్కారానికై ఆందోళన చేయవలసి వచ్చింది.



ఎన్డీఏ మొదటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల పొదుపు సొమ్మును కొద్దిమంది కార్పొరేట్లు దోచుకుపోయేలా తయారైంది. దీనిని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అనేక రాష్ట్రాల్లో ఉద్యోగులు పెద్దఎత్తున పోరాడుతున్నారు.ఇది చాలదన్నట్లు కార్మికులకు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కొంతైనా మేలు చేసే 27 కార్మిక చట్టాలను మోది ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో సంఘం పెట్టుకోవడం, సమ్మె చేసే మౌలిక రాజ్యాంగ హక్కులను సైతం హరించే విధంగా కార్మిక వ్యతిరేక నిబంధలతో నాలుగు లేబర్ కోడ్‌లను మోదీ ప్రభుత్వం తయారు చేసింది. అలాగే, మరోపక్క వ్యవసాయ రంగంలో పూర్తి రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. కార్పొరేట్ సేద్యాన్ని ప్రోత్సహించేలా నల్ల చట్టాలను చేసింది. రైతులు ఎండలో, వానలో, చలిలో, 'కోవిడ్' విజంభణ కాలంంలో ఏడాదికి పైగా పెద్దఎత్తున వీధుల్లో పోరాటం చేసినందున వాటిని వెనక్కుతీసుకుంటున్నట్లు మోది పార్లమెంటులో ప్రకటించాడు. క్షమాపణలు కూడా చెప్పాడు. కానీ, ఆచరణలో అవే కార్పొరేట్ అనుకూల విధానాలనే కేంద్రప్రభుత్వం కొనసాగిస్తోంది.

మోదీ పాలనలో శ్రామిక మహిళలతో పాటు సాధారణ మహిళలు కూడా పెద్దఎత్తున వివక్షకు గురవుతున్నారు. 'నేషనల్ క్రైమ్ బ్యూరో' నివేదిక ప్రకారం గత ఏడాది దేశంలో 62,946 మంది బాలికలు కనిపించకుండా పోయారు. వీరిలో అత్యధికులు వేశ్యా గృహాల పాలయ్యారు. ఇవన్నీ అధికారికంగా నమోద్కైన లెక్కలు. వాస్తవంలో ఇంకా ఎక్కువగా ఉంటాయని అంచనా.ఈ విషయాన్ని ఒడిషా రాష్ట్రంలోని సుందర్‌ఘర్ ప్రాంతంలో సర్వే నిర్వహించిన 'ప్రగతి అనే స్వచ్ఛంద సంస్థ' 70 గ్రామాలలో పదమూడు వేలమంది అమ్మాయిలు కనపడలేదని తన సర్వే రిపోర్టులో తెలిపింది.

నేడు దేశం వికసిత భారత్ ఏమోగానీ అత్యధిక పేద,మధ్య తరగతి ప్రజానీకాన్ని అబివృద్ధి ఫలాల నుండి గెంటివేసే భారత్‌గా రూపాంతరం చెందుతోంది. ఇది ఇలాగే కొనసాగితే 2047 కల్లా భారతదేశం ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఆందోళన కలుగుతుంది. మోదీజీ అనుకూల మీడియా సంస్థల ద్వారా, సోషల్ మీడియా అనుబంధ సంస్థల ద్వారా ఎన్ని అసత్యాలతో, అభూత కల్పనలతో ఎంత ఊదరగొట్టినా ప్రజలు తమ నిత్యజీవిత అనుభవాలే నిజమేంటో వారికి తెలుపుతున్నాయి. మోదీజీ పదేళ్ళ పాలనలో అసమానతలు రెట్టింపుగా పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు ఘోరంగా పడిపోయాయి అన్నది ముమ్మాటికీ నిజం. మోదీ ప్రభుత్వం కొద్ది కాలం కులం, మతం వంటి భావోద్వేగాలను రెచ్చగొట్టి కొంత కాలం పబ్బం గడుపుకో వచ్చునేమో గానీ, ఎల్లవేళలా అశేష ప్రజానీక నిత్య జీవిత అనుభవాన్ని మాయమాటలతో మోసపుచ్చలేరు. నిజం నిలకడపై తేలుతుంది.

కేంద్ర సర్కార్ చేష్టలతో పెరిగిన 'ఆధార్' అవస్థలు

ఆధార్ అవస్థలు అన్నీ ఇన్నీ కావు.. ప్రస్తుతం ఏ చిన్న పని కావాలన్నా ఆధార్ ఉండాల్సిందే. చిన్నపిల్లల నుంచి ముసలివాళ్ల వరకూ ఆధార్ విషయంలో బాధితులుగానే ఉంటున్నారు. వేలి ముద్రలు పడలేదని, ఈకేవైసీ కాలేదని ఇలా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డులో చిరునామా మార్చాలి.. పేరులో దొర్లిన చిన్న తప్పును సవరించాలి.. ఇతర డాక్యుమెంట్లలో ఉన్న విధంగా పుట్టిన తేదీ సరిచేయాలి.. సాధారణం గానైతే ఇందుకు పెద్దగా సమయం పట్టదు. అధీకృత ఆధార్ కేంద్రానికి వెళ్తే ఒక గంటలోనే అయిపోయేపని. అదే ఆన్‌లైన్‌లో అయితే అంత సమయం కూడా పట్టదు. వాటి సంఖ్య తక్కువగా ఉండడంతో.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎందుకంటే ఎక్కడికక్కడ ఆధార్ కేంద్రాలు మూతపడిపోయాయి. దీంతో ఆధార్ చేర్పులు మార్పులకు అష్టకష్టాలు పడుతున్నారు. దిక్కుతోచక తిరుగుతున్నారు. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి.

కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం పథకాలకు, ముఖ్యంగా రూ.500లకే గ్యాస్, రేషన్‌కార్డు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటికి ఆధార్ కార్డును తప్పని సరిచేయడంతో గత నెలరోజులుగా ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలన్నా ఇది కావాల్సిందే. ఒకసారి ఆధార్ పొందినవారు అందులో వివరాలను మార్చుకునే అవకాశం ఉంది. గతంలో అన్ని మీసేవ కేంద్రాలు, అధీకత ఆధార్ కేంద్రాల్లో కొత్త ఆధార్ కార్డుల జారీ, సవరణలకు అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల మీసేవ కేంద్రాలు ఉండటంతో సవరణలు అప్పటికప్పుడే జరిగిపోయేవి. అయితే, విదేశీయులు సైతం ఆధార్ పొందతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను ఆలోచించకుండా ఏకపక్షంగా నియంత్రణ చర్యలు చేపట్టింది.



ఎప్పుడో పదేండ్ల కిందట తీయించుకొన్న ఆధార్ కార్డును ప్రభుత్వ అధికారులకు సమర్పిస్తుంటే ఆన్‌లైన్‌లో చూసి ఆధార్ అప్‌డేట్ కాలేదంటూ పంపించి వేస్తున్నారు. ఆధార్‌కార్డుల్లో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు, ఫోన్ నెంబరు లింకేజీ, ఈకేవైసీ చేయించుకోవడం వంటివి ప్రజలకు కష్టతరంగా మారింది. రేషన్‌కార్డులో కూడా కుటుంబసభ్యులు ఈకేవైసీ చేయించుకోవాలని, చేయించుకుంటేనే వారి పేర్లు అందులో ఉంటాయని, లేనివారివి కట్ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. దానికి ఈ నెల గడువుగా ఉందని లేదంటే కార్డు రద్దవుతుందనే ప్రచారం కూడా జరుగుతోంది. దీనికి తోడు మహాలక్ష్మి పథకంలో భాగంగా చేపట్టిన ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కూడా అక్కడక్కడ పలువు రిని ఇక్కట్లకు గురి చేస్తోంది. ఒరిజినల్ ఆధార్‌ను చూపిస్తేనే ఉచిత టికెట్ ఇస్తున్నారు. లేదంటే ఛార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నారులకు ఎప్పుడో చిన్నప్పుడు తీసిన ఆధార్‌లో ఫొటోలు అప్‌డేట్ చేయలేదు. ఇప్పుడు కొత్తగా అప్‌డేట్ చేసినవే బస్సుల్లో చెల్లుతున్నాయి. దీంతో లబ్దిదారుల రద్దీ బాగా పెరిగిపోయింది. ఉదయం తొమ్మిదిగంటలకు తెరిచే ఆధార్ కేంద్రం వద్ద ఆరుగంటల నుంచే వందలాది మంది గుమిగూడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనూ అర్ధరాత్రి ఆ కేంద్రాల వద్ద బయటే నిద్రిస్తున్నారు. ఇలా రోజంతా ఆధార్‌కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నా ఆ సేవలందేది కొద్దిమందికి మాత్రమే. దీంతో లబ్ధిదారులు ఏమి చేయాలో తోచక అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహ కులు కూడా వారికి సర్దిచెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. గ్రామాల్లోనైతే ఆధార్ అవస్థలు అధికం. ఆన్‌లైన్ సెంటర్లు లేక, సరైన అవగాహన ఉన్న వారు లేక పరిస్థితి మరింత దీనంగా తయారైంది. ఆధార్ నాట్ మ్యాచ్‌డ్ అని వస్తుండటంతో బెంబేలెత్తుతున్నారు. ఎవరిని అడగాలో, ఏం చేయాలో తెలియక ఆగ్రహానికి గురవుతున్నారు. అక్కడక్కడ ఆధార్ కేంద్రాలని ర్వాహకులపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు కూడా రోజూ రాష్ట్రంలో ఏదో ఒక మూలన చోటుచేసుకుంటూనే ఉన్నాయి.

గతంలో 1800 ఆధార్ సవరణ కేంద్రాలు ఉంటే.. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అవి 700లకు కుదించుకుపోయాయి అదీ ప్రభుత్వ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ కేంద్రాల నిర్వహణకు కేంద్రం మోకాలడ్డుతోంది. చిన్నపాటి తప్పులను కూడా భూతద్దంలో చూపుతూ ఈ కేంద్రాల అను మతులను యూఐడీఏఐ వాటిని డీయాక్టివేట్ చేస్తోంది. ఇలా రాష్ట్రంలో ప్రతి నెలా 25-30 ఆధార్ కేంద్రాలను తొలగిస్తుండటంతో వీటి సంఖ్య నానాటికీ తగ్గుతోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ సవరణలకు అందుబాటులో ఉన్న కేంద్రాలు 350లోపే.. వీటిలో దాదాపు 150 వరకు జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉన్నాయి. ప్రజల సౌకర్యార్థం పోస్టాఫీసులు, బ్యాంకులు, ప్రభుత్వ బడుల్లో కొన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెబుతున్నా.. ఎక్కడా అవి పని చేస్తున్న దాఖలాలు లేవు. నెట్‌వర్క్, సర్వర్ సమస్యలంటూ రోజుకు నాలుగైదు కంటే ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడం లేదు.

గతంలో ప్రజల సౌకర్యార్థం స్లాట్ బుకింగ్‌కు ఏర్పాటు చేసిన మాదాపూర్, మూసారాంబాగ్ ఆధార్ కేంద్రాల్లో నెలక్రితం ఆ విధానాన్ని అకస్మాత్తుగా రద్దు చేశారు. వాస్తవానికి మీసేవ కేంద్రాల నుంచి ఆధార్ సేవలను తొలగిస్తూ మూడేండ్ల క్రితం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచే మిగతా కేంద్రాల వద్ద రద్దీ పెరిగిపోయింది. ఆధార్ కేంద్రాలను పెంచాలని, మరిన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధార్ కేంద్రాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రెండేండ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అయినా దానికి అతీగతి లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ పథకాలు ప్రజలకు చేర్చడం కోసమైనా చొరవ చేసి ఆధార్ కేంద్రాలు పెంచేందుకు కృషి చేయాలి. ప్రజల కష్టాలు తీర్చాలి.

- అనంతోజు మోహన్‌కృష్ణ 8897065417



మోడీ అనుచరులే శంకరాచార్యులపై దాడి

- సుబ్రహ్మణ్యం స్వామి

న్యూఢిల్లీ : రామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ట విషయంలో అభ్యంతరాలు వ్యక్తపరిచిన శంకరాచార్యులపై జరుగుతున్న దాడి వెనుక మోడీ అనుచరులే ఉన్నారని బీజేపీ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రహ్మణ్యం స్వామి ఆరోపించాడు. ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. రామ మందిరంలో జరిగే ప్రాణ ప్రతిష్ట పూజకు వెళ్లకూడదని సమిష్టిగా నిర్ణయించుకున్నందుకు నలుగురు శంకరాచార్యులను బీజేపీకి చెందిన అంధభక్తులు, మోడీని కీర్తించే గోడీ భక్తులు బహిరంగంగా దుర్భాషలాడటం దిగ్భ్రాంతికరమైనదని తెలిపారు. ఈ అసభ్య ప్రవర్తన వెనుక మోడీ హస్తం లేకుంటే సదరు అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేసారు. అయోధ్యలోని రామ మందిరపు 'ప్రాణ్‌ప్రతిష్ఠ'కు హాజరుకావడం లేదని శంకరాచార్యులు ప్రకటించడంపై కేంద్ర మంత్రి నారాయణ్ రాణే ఇటీవల శంకరాచార్యులపై తీవ్ర విమర్శలు చేశారు. హిందూ మతానికి శంకరాచార్యుల సహకారం ఏమిటంటూ వారిని ఆయన నిలదీసాడు. హిందూ మతాన్ని కించపరిచిన నారాయణ రాణే పై చర్య తీసుకోవాలనీ, మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు ఆగ్రహం వెలిబుచ్చాయి. అయోధ్య రామాలయ నిర్మాణం పూర్తికాకుండానే రాముడి విగ్రహాలను ప్రతిష్టించడం శాస్త్ర విరుద్ధమని నలుగురు శంకరాచార్యులు అన్నారు. రామాలయ నిర్మాణం పూర్తి కావడానికి ఇంకా రెండేళ్లు పడుతుందని.. తొందరపడి ఇప్పుడే ప్రారంభోత్సవం చేయడం ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే జరుగుతుందని వారు ఆరోపించారు. అంతకు క్రితం ఒక వారం రోజుల క్రితం సుబ్రహ్మణ్య స్వామి.. రామభక్తులు అయోధ్యలో రామ్ లాలా మూర్తి యొక్క ప్రాణ ప్రతిష్ట పూజలో పాల్గొనడానికి మోడీని అనుమతించరని ట్వీట్ చేశాడు.

విచారణకు హాజరుకావటం లేదు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ ముందు విచారణకు తాను హాజరు కావటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు సమాచారం పంపినట్టు తెలిసింది. లిక్కర్ స్కామ్ కేసును విచారిస్తున్న ఈడీ ఈ కేసుకు సంబంధించి మంగళవారం తమ ఎదుట హాజరుకావాలని సోమవారం కవితకు నోటీసులు అందాయి. అయితే, తనను తన నివాసంలోనే విచారించాలంటూ సుప్రీంకోర్టులో తాను వేసిన పిటిషన్ విచారణలో ఉన్నందున తాను హాజరు కావటం లేదంటూ ఆమె ఈడీకి పంపిన సమాచారంలో ఉన్నట్టు తెలిసింది. వందల కోట్ల రూపాయల ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ జోన్‌కు సంబంధించి సిండికేట్‌కు సంబంధించిన గ్రూప్ తరపున ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి దాదాపు వంద కోట్ల రూపాయలను అందజేసినవారిలో కవిత కూడా ఉన్నట్టు ఈడీ ఆరోపిస్తున్నది. అంతేగాక, ఈ స్కామ్‌కు సంబంధించి కవిత తాను వాడిన సెల్‌ఫోన్లను కూడా ధ్వంసం చేశారని ఈడీ చెప్తున్నది. తాను ఆ విధంగా ఎలాంటి ధ్వంసానికీ పాల్పడలేదనీ, ఈడీ కోరిన సెల్‌ఫోన్లను తాను వారికి అందజేసినట్టు కవిత చెప్తూ వస్తున్నారు. కాగా, గత మార్చి నెలలో కవితను ఈడీ విచారించగా అటు తర్వాత కూడా ఢిల్లీకి వచ్చి విచారణకు హాజరు కావాలని ఈడీ పంపిన మరో నోటీసుకు తనను తన నివాసంలోనే విచారించాలంటూ కవిత సుప్రీంకోర్టుకు వెళ్లారు.

అస్పష్టంగా ఉంది

- రాజ్యాంగ హక్కుల్లో అతిగా చొరబడుతోంది : ప్రసార సేవల బిల్లుపై ఎడిటర్స్ గిల్డ్



న్యూఢిల్లీ : ప్రభుత్వం ప్రచురించిన ప్రసార సేవల (నియంత్రణ) ముసాయిదా బిల్లుపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ బిల్లు అస్పష్టంగా ఉన్నదని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్లో అతిగా చొరబడుతోందని విమర్శించింది. ఈ మేరకు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు ఎడిటర్స్ గిల్డ్ ఓ లేఖ రాసింది. భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ స్ఫూర్తికి ఈ బిల్లు వ్యతిరేకంగా ఉన్నదని ఆ లేఖలో తెలిపింది. ప్రసార సలహా మండలి ఏర్పాటు ద్వారా మీడియాపై సెన్సార్‌షిప్ విధించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది.

ప్రచురించే లేదా ప్రసారం చేసే వార్తల విషయంలో స్వీయ నియంత్రణ ఉండాలని, అందుకోసం కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోందని ఎడిటర్స్ గిల్డ్ వివరించింది. అయితే ఈ కమిటీలపై ప్రభుత్వానికే పూర్తి నియంత్రణ ఉంటుందని తెలిపింది. 'అస్పష్టంగా ఉన్నాయన్న కారణంతో కార్యక్రమ ప్రసారాలను నియంత్రించడం, నిషేధించడం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడవచ్చు. ప్రభుత్వానికి విశేషాధికారాలు కట్టబెడితే సమస్యలు ఏర్పడతాయి. ఫలితంగా మీడియా సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన వారిలో అనిశ్చితి నెలకొంటుంది' అని ఎడిటర్స్ గిల్డ్ ఆ లేఖలో తెలియజేసింది.

చట్టసభకు వెళ్లేందుకు వంటేరు పట్టు

- మెదక్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నం



నవతెలంగాణ- గజ్వేల్

మెదక్ జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి ఈ సారి చట్టసభల్లో అడుగు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన వివిధ పార్టీల్లో పనిచేసినా చట్టసభలకు వెళ్లలేకపోయారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానాన్ని తనకు కేటాయించాలని అధిష్టానంపై ఒత్తిడి చేస్తున్నారు.

1989 నుంచి వివిధ రాజకీయ పార్టీల్లో పని చేసినప్పటికీ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. 2009 వరకు గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఎస్సీలకు రిజర్వేషన్ ఉండగా చట్టసభల్లోకి వెళ్లడానికి ఆయనకు మార్గం దొరకలేదు. తర్వాత టీడీపీ, కాంగ్రెస్ పార్టీలో నుంచి పోటీ చేసినా సక్సెస్ కాలేకపోయారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం గజ్వేల్ అసెంబ్లీ నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసీఆర్ పోటీ చేయడం వల్ల మిగతా అభ్యర్థులు ఓటమి చెందారు. 2018 ఎన్నికల తర్వాత ప్రతాప్‌రెడ్డి భారత రాష్ట్ర సమితిలోకి వచ్చారు. స్థానికంగా అప్పట్లో సీఎం కేసీఆర్ లేకపోయినా ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను, సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించారు. 2023 ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఆశించినప్పటికీ మూడోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం వల్ల అవకాశం రాలేదు. పార్లమెంట్ స్థానంపై కొండంత ఆశలు పెట్టుకున్నారు. ఈనెల 19న జరగనున్న మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశాల్లో అభ్యర్థిపై ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తుంది. తమ నేతకే ఇవ్వాలని నియోజకవర్గ పార్టీ క్యాడర్ అధిష్టానం దృష్టికి తీసుకుపోయే అవకాశం ఉంది. అంతకుముందు రోజే గజ్వేల్‌లో కేసీఆర్‌ను గెలిపించినందుకు కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ప్రతాప్‌రెడ్డికి పార్లమెంట్ స్థానం ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకుపోయే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు సూచనలు సలహాలు పాటిస్తూ తమ నేత ముందుకు సాగుతున్నారని పార్టీ క్యాడర్ అంటోంది. ఒకవేళ కేసీఆర్ మెదక్ నుంచి పోటీ చేసి పార్లమెంట్‌కు వెళ్తే.. గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఖాళీ అవుతుంది. ఆ స్థానంలోనైనా తమ నేతకు ఇవ్వాలని క్యాడర్ కోరుకుంటోంది. కేసీఆర్ మెదక్ పార్లమెంటుకు పోటీ చేయకపోతే ఒంటేరు ప్రతాప్‌రెడ్డికి ఇవ్వాలని, భారీ మెజార్టీతో గెలిపిస్తామని నియోజకవర్గ ముఖ్య నేతలు అంటున్నారు.

వంటేరుకు ఎంపీ టికెట్ కేటాయించకపోతే..

మెదక్ పార్లమెంట్ స్థానం వంటేరు ప్రతాప్‌రెడ్డికి కేటాయించకపోతే నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైపు ఇప్పటికే చాలామంది ప్రజాప్రతినిధులు, క్యాడర్ చూస్తున్నప్పటికీ వారందరినీ వంటేరు కాపాడుతున్నారనే చెప్పాలి. 2023 ఎన్నికల్లోనే నియోజకవర్గంలో అక్కడక్కడా ఒకరిద్దరు నాయకులు పోయినా వారి స్థానంలో మరికొందరు నాయకులను పార్టీలోకి తీసుకొచ్చారు.

సంకీర్ణ రాజకీయాలే కీలకం

లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీల వ్యూహాలు

- బీజేపీని ఢీ కొట్టేందుకు 'ఇండియా' కూటమి పావులు
- రామమందిరం అంశం మీదే కాషాయపు పార్టీ ఆశలు





న్యూఢిల్లీ : దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. విజయం కోసం పార్టీలు ఇప్పటికే వ్యూహాలను రచిస్తున్నాయి. పొత్తులకు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా, ఇండియా కూటమిలోని పార్టీలైతే బీజేపీ ఓటమే లక్ష్యంగా అనేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నాయి. ఇక బీజేపీ మాత్రం అయోధ్యలో రామ మందిర నిర్మాణం అంశంపై ప్రధానంగా ఆధారపడింది. ఈ అంశంపై ఆ పార్టీ ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రచారం చేసుకుంటున్నది. తమ పార్టీ అధికారంలో ఉన్న కారణంగానే అయోధ్యలో రామ మందిర నిర్మాణం సాధ్యమవుతున్నదని ఆ పార్టీ చెప్పుకుంటున్నది.

ఈనెల 22న రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని సైతం బీజేపీ, ఆరెస్సెస్‌లు తమ కనుసన్నల్లో నడిపిస్తున్నాయని కాంగ్రెస్‌లాంటి పార్టీలు ఆరోపిస్తున్నాయి. 22న జరగబోయే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బహిష్కరించిన విషయం విదితమే. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా పలు పార్టీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. ఆలయ నిర్మాణం విషయంలో రాజకీయ నాయకుల నుంచే కాదు.. సాక్షాత్తూ హిందూ మత పెద్దలే కొందరు లోపాలను లేవనెత్తుతున్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండా ఇలాంటి కార్యక్రమాలు జరపటం ఏ మాత్రమూ సరికాదని అంటున్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొనే మోడీ ప్రభుత్వం విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆగమేఘాల మీద నిర్వహిస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు.

రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్, జేడీ(యూ), సీపీఐ(ఎం), సీపీఐ వంటి వామపక్షాలు, ఆర్జేడీ, డీఎంకే సహా పలు పార్టీలతో కూడిన 'ఇండియా' కూటమి మధ్య ప్రధానంగా పోరు సాగనున్నది. 2014 ముందు వరకు ఒక విస్పష్ట మెజారిటీ లేకుండా దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సంకీర్ణ ప్రభుత్వాలు, సంకీర్ణ రాజకీయాలు రాజ్యమేలాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఎన్డీయే రెండు దఫాల పాలనలోనూ బీజేపీకి మెజారిటీ ఉన్నా.. మిత్రపక్షాలతో పాలనను సాగించిందని అంటున్నారు. అయితే, ఈ ఏడాదిలో షెడ్యూల్ ప్రకారం జరగబోయే ఎన్నికల్లో మాత్రం రాజకీయాలు ఆసక్తికరంగా మారనున్నాయనీ, సంకీర్ణ రాజకీయాలు మళ్లీ బలంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. జాతీయ పార్టీలుగా బీజేపీ, కాంగ్రెస్‌లు కీలకంగా ఉన్నప్పటికీ.. ప్రాంతీయ పార్టీల ప్రభావాన్ని తక్కువ అంచనా వేయలేమని చెప్తున్నారు.

భారత రాజకీయాల్లో మీడియా పాత్ర చాలా కీలకమైనది. అయితే, మోడీ పాలనలో మాత్రం పత్రికా స్వేచ్ఛ తగ్గింది. మీడియాపై ఒత్తిడి పెరిగింది. బీజేపీ అనుకూల వ్యక్తులు, బడా వ్యాపారవేత్తల చేతిలోనే ఇప్పుడు దేశంలోని వార్త ఛానెళ్ళు నడుస్తున్నాయి. బీజేపీ ప్రభుత్వాలు, మోడీ అనుకూల వార్తలు, డిబేట్లతో మిథ్యా ప్రపంచాన్ని సృష్టిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇక సోషల్ మీడియాలో మాత్రం అంతకు మించిన ప్రచారాలు, విశ్లేషణలు, ఊహాకందని కథలు కనిపిస్తాయని చెప్తున్నారు. అన్ని పార్టీల్లోనూ సోషల్‌మీడియా టీమ్‌లు ఉన్నప్పటికీ.. బీజేపీలో మాత్రం అది చాలా ఎక్కువేనని విశ్లేషకులు అంటున్నారు.

దేశంలోని మోడీ పాలనలో మతోన్మాద హింస, జాత్యహంకార దాడులు, కులతత్వం, లింగ వివక్ష వంటివి తీవ్రమయ్యాయనీ, మణిపూర్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తు చేస్తున్నారు. ఆలయ నిర్మాణంపై ఉన్న శ్రద్ధ, సామాజిక సమస్యలను దూరం చేయటంలో మాత్రం మోడీ సర్కారుకు లేదని సామాజిక కార్యకర్తలు అంటున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్ అంశం తీవ్ర ప్రభావం చూపుతుందనీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు గట్టి దెబ్బ తాకుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఎన్నికలు సమీపించే నాటికి పలు మిత్రపక్షాలు సైతం దూరమయ్యే అవకాశాలూ ఉన్నాయని అంటున్నారు. ఇక దక్షిణాదిలోనూ బీజేపీకి ఏ మాత్రమూ అవకాశాలు కనిపించటం లేవనీ, తమిళనాడులో ఇప్పటికే అన్నాడీఎంకేకు కాషాయపార్టీ దూరమైందని, కేరళ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆ పార్టీకి కనీసం చోటే లేదని విశ్లేషకులు చెప్తున్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో బీజేపీ కష్టకాలాన్ని ఎదుర్కోనున్నదని అంటున్నారు. ఈ ఎన్నికల్లో సంకీర్ణ రాజకీయాలు అనేక ప్రధాన పార్టీలకు కీలకం కానున్నాయని అంచనా వేస్తున్నారు.

సైన్స్ పరిరక్షణకు ప్రజా ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రారంభించారు. సైన్స్‌ను పరిరక్షించేందుకు పోరాడేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం హక్కు కల్పించిందని ముఖ్యమంత్రి తెలిపారు. నిజమైన దేశభక్తులు ఆ బాధ్యత తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 శాస్త్రీయ మేధస్సును అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గురించి మాట్లాడుతుందని, ఆ రాజ్యాంగం ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కొందరు శాస్త్రీయ మేధస్సును నాశనం చేసే అహేతుక ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఈ తరుణంలో కేరళ తన రాజ్యాంగ బాధ్యతలను చేపడుతోందని, అందుకు గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ మంచి ఉదాహరణని అన్నారు. కేరళలోని ప్రతి మూలన సైన్స్ ప్రచార వ్యవస్థలను అమలు చేయడం, వాటిని సాధారణ ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేరళ 36వ సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో గ్లోబల్ సైన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో లౌకిక విలువలపై దాడి జరుగుతోందన్నారు. సమాజంలో మతోన్మాదాన్ని సృష్టించేందుకు రహస్య ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మతం, కులం, వర్గం, ప్రాంతం, భాష, సంస్కృతి పేరుతో మన ఐక్యతను నాశనం చేసే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. సైన్స్ స్పృహ, సైన్స్-ఆధారిత సమాజాన్ని తప్పుదారి పట్టించడం స్వార్థ ప్రయోజనాలకు, రాజకీయ ప్రయోజనాలకు కష్టమని, అందుకే సమాజంలో సైన్స్ వేళ్లూనుకోకుండా నిరోధించేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని చెప్పారు. చెడు ఆలోచనలు, ద్వేషపూరిత ఆలోచనలు, మూఢ నమ్మకాలు, చెడు పద్ధతులను వ్యాప్తి చేయడం ద్వారా ప్రజల్లో అభద్రతాభావం సృష్టించేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. అధికారంలో ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి పరిణామ సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడాడని అన్నారు. చాలా కాలం క్రితం ఇక్కడ ప్లాస్టిక్ సర్జరీ ఉండేదని, ఆవు ప్రాణవాయువు అని, ఆక్సిజన్‌ను పీల్చివేసేదని కొందరు చెప్పారని తెలిపారు. దేశ ప్రగతికి సైన్స్ కాదు మతమే మార్గమని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ దశలోనే మనం శాస్త్రీయ అవగాహన, హేతుబద్ధమైన ఆలోచనను పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్ర, సాంకేతిక పురోగతికి అనుగుణంగా సాంకేతికతను వివేకంతో సమీకరించి, రాష్ట్ర, దేశ అభివృద్ధికి తగిన రీతిలో వినియోగించుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ దృక్పథమని చెప్పారు.

దేశాభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు సమాజంలో శాస్త్రీయ అవగాహన పెంపొందించే మహత్తర కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. అబద్ధాన్ని బహిర్గతం చేసే తార్కిక, శాస్త్రీయ వివరణను అందించడం సైన్స్‌తో సంబంధం ఉన్నవారి సామాజిక బాధ్యత అని అన్నారు.

లౌకిక స్ఫూర్తికి నిఖార్సయిన నిదర్శనం

ఘనంగా కేంద్ర మాజీమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ భవన్ లో ఘనంగా కేంద్ర మాజీమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి జయంతి ఘనంగా వేడుకలు జరిగాయి. మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత "సూదిని జైపాల్ రెడ్డి" 82 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ గౌరవ్ ఉప్పల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ శాఖ ఉపాధ్యక్షుడు ధరమ్ పాల్ మోరియా, అఖిల భారత యువ సమతా మాజీ అధ్యక్షుడు హుస్సేన్ వాహీద్, కాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సెక్రెటరీ జనరల్ వినోద సేఠీ, ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ ట్రస్టీ సుహస్ బోర్కర్, జైపాల్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, పలువురు ఢిల్లీలోని జైపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అందరూ జైపాల్ రెడ్డి చిత్ర పటానికి అందరూ నివాళుర్పించారు.

ఈ సందర్భంగా రెసిడెంట్ కమీషనర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ "భారత రాజకీయాల్లో అధ్యయనం, అవగాహన, వాక్పటిమల మేళవింపుగా రాణించిన అరుదైన రాజకీయవేత్త జైపాల్ రెడ్డి అన్నారు. అదేవిధంగా సమావేశానికి హాజరైన ఇతర వక్తలు మాట్లాడుతూ "గాంధేయవాద పరంపరకు, సోషలిస్ట్ భావజాలానికి ఆయన దాదాపు చివరి ప్రతినిధి జైపాల్ రెడ్డి అనుకోవచ్చన్నారు. "సాహిత్యాన్ని, తత్వశాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేసి ఆ పునాదుల మీద రాజకీయవాదాన్ని నిర్మించుకున్న రాజకీయ నాయకుడు జైపాల్ రెడ్డి అని ఆరిస్టాటిల్ నుంచి మార్క్స్ దాకా ఆయన దేని గురించైనా మాట్లాడేవారు అన్నారు. యునైటెడ్ ఫ్రంట్ కామన్ మినిమం ప్రోగ్రామ్ ఆయనే రూపొందించారని, భారతదేశ ప్రాధాన్యాల గురించిన ఆయన అవగాహన ఎలాంటిదో తెలుసుకోవడానికి ఆ డాక్యుమెంట్ ఒక్కటి చాలు" అని చెప్పారు. ఆ స్థాయి కలిగిన నేతలు ఇప్పుడు ఎవరున్నారో వెతకడం కూడా కష్టమేనని కూడా వక్తలు అభిప్రాయ పడ్డారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు రచనలో కూడా జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. అంతే కాకుండా ఆయన "రాజకీయ తత్వవేత్త లేదంటే తాత్విక రాజకీయవేత్త" అని వక్తలు అభిప్రాయ వ్యక్తం చేశారు.పార్లమెంటులో ఆయన చేసిన ప్రసంగాలు గమనిస్తే, ఆయన ఏ అంశాన్నీ ఉపరితలంగా, ఆరోపణలే ప్రధానంగా చేసుకుని మాట్లాడరని తెలిసిపోతుంది. ప్రతి సమస్యకున్న తాత్విక పునాదులను అర్థం చేసుకుని లోతైన అవగాహనతో మాట్లాడడం ఆయన నైజం. అందుకే, ఆయన స్వరం వినిపిస్తే పార్లమెంటు నిశ్శబ్దంగా చెవులు రిక్కించేంది. లౌకిక స్ఫూర్తికి ఆయన నిఖార్సయిన నిదర్శనం" అని వక్తలు అన్నారు.

కార్మిక, కర్షక ఉద్యమాలతో పేదల పోరాటాలు విస్తరిస్తాం

- మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్, కమ్యూనల్ విధానాలను ప్రతిఘటిస్తాం : ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ అనుసరిస్తున్న విధానాలను విశాల ఐక్య ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. మంగళవారం నాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేండ్లుగా కార్పొరేట్, మతోన్మాద విధానాలతో దేశాన్ని అస్తవ్యస్తం చేస్తోందని అన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని, దానిపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది ప్రజల ఆదాయాలను రెట్టింపు చేస్తామని నమ్మబలికిన మోడీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పాడని విమర్శించారు. ఫలితంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయి రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయ కార్మికుల ఆకలి చావులు పెరిగిపోయాయని తెలిపారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం ఒక సంవత్సర కాలంలో లక్షా అరవై వేల మందికిపైగా రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు.కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ప్రభుత్వ గోడౌన్‌లలో మూలుగుతున్నా ఆకలితో అలమటించే వారి సంఖ్య పెరగటం, ఆకలి సూచీలో ప్రపంచంలో దేశం 111వ స్థానంలో చేరటం మోడీ విధానాల దుష్ఫలితమేనని తెలిపారు. కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా రెచ్చగొట్టే విధంగా కేంద్రం వ్యవహరిస్తోన్నదని అన్నారు. ఇప్పటివరకు గ్రామీణ పేదలను కూడగట్టి ఉద్యమాలు సాగిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య సంఘటన రానున్న కాలంలో కార్మిక కర్షక సంఘాలతో పట్టణాలకు విస్తరించి మోడీ దుష్ట విధానాలను ఎదుర్కొంటుందని తెలిపారు. అందులో భాగంగా జనవరి 19న కార్మిక కర్షక మైత్రి దినోత్సవం నిర్వహిస్తున్నామని, జనవరి 26న దేశవ్యాప్తంగా 600 జిల్లాల్లో ట్రాక్టర్, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తామని, ఫిబ్రవరి 1 నుండి15 వరకు కోట్లాది మందితో సంతకాల సేకరణ, ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా హర్తాల్, సభలు, సమావేశాలు జరుపుతామని పిలుపునిచ్చారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్‌లో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల జగన్ ప్రభుత్వం అత్యంత నిర్బంధం ప్రయోగిస్తూ దుర్మార్గపు ఆలోచనతో ఏస్మా ప్రయోగించడం నిరంకుశ చర్య అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. పాదయాత్ర చేస్తున్న సందర్భంలోనూ, ఎన్నికల్లో అధికారంలోకి రాగానే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలను మరిచి నేడు అత్యంత నిర్బంధం ప్రయోగిస్తున్నారని విమర్శించారు. తక్షణం ఏపీ ప్రభుత్వం అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేసుకున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వకుండా నిర్బంధం ప్రయోగించి, గుడిసెలను తొలగించిందని , ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తుందని అన్నారు.

తెలంగాణాలో పేదల గుడిసెల తొలగింపు సీఎం రేవంత్ రెడ్డికి తెలిసే జరుగుతుందా? అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలు అహంకారాన్ని, దౌర్జన్యాలను సహించరని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు తక్షణమే ఇండ్ల పట్టాలను ఇవ్వాలని కోరారు.

పాలస్తీనాకు సంఘీభావంగా వాషింగ్టన్‌లో లక్షలాదిమందితో ప్రదర్శన

- అంతర్జాతీయ సంఘీభావ కార్యాచరణలో భాగంగా 13న పలు దేశాల్లోని ప్రధాన నగరాల్లో ర్యాలీలు, సమ్మెలు, నిరసనలు



వాషింగ్టన్ : పాలస్తీనియన్లకు సంఘీభావంగా వాషింగ్టన్ డిసిలో ఈ నెల 13న లక్షలాదిమందితో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. దాదాపు నాలుగు లక్షలమంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. పాలస్తీనా, యెమెన్, దక్షిణాఫ్రికా, పూర్టోరికా పతాకాలను పట్టుకున్న వీరందరూ వాషింగ్టన్‌లోని ఫ్రీడమ్ ప్లాజా గుండా వైట్‌హౌస్ గేట్ల వరకు ప్రదర్శన నిర్వహించారు. పాలస్తీనాపై అమెరికన్ ముస్లిం టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యాన ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈ టాస్క్ ఫోర్స్‌లో ముస్లింలు, పాలస్తీనియన్ల కోసం పోరాడుతున్న పలు గ్రూపులు వున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమానికి బైడెన్ పూర్తి స్థాయిలో మద్దతునివ్వడం పట్ల ప్రదర్శకులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు బైడెన్ నివాసాన్ని చుట్టుముట్టిన ఆందోళనకారులు యెమెన్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. ఇజ్రాయిల్‌కు వెళ్లే నౌకలను అడ్డగిస్తూ యెమెన్ సాగించిన దాడులకు ప్రతిస్పందనగా అమెరికా, బ్రిటన్‌లు దాడులు చేసిన నేపథ్యంలో వారు ఈ నినాదాలు చేశారు. గాజాపై యుద్ధంలో 10వేల మందికి పైగా చిన్నారులు మృతి చెందడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వైట్‌హౌస్ గేట్ల వద్ద రక్తంతో తడిసిన బేబీ డాల్స్‌ను వుంచారు. బయట లక్షలాదిమంది ప్రదర్శన చేస్తుండగా, వైట్‌హౌస్ పై కప్పులపై అనేక జాగిలాలు తిరుగుతూ కనిపించాయి. గాజాపై ఇజ్రాయిల్ బాంబు దాడులకు దాదాపు వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు అంతర్జాతీయ సంఘీభావ కార్యాచరణలో పాల్గొన్నారు. వాషింగ్టన్ డిసిలో కూడా ఈ సందర్భంలోనే ఈ ప్రదర్శన జరిగింది. అమెరికా, దక్షిణాఫ్రికా, జపాన్; టర్కీ, బ్రిటన్, దక్షిణ కొరియా, ఇండోనేషియా, ఐర్లాండ్, న్యూజీలాండ్, ఐవరీ కోస్ట్, స్వీడన్, ఇటలీ, జర్మనీ, ఆస్ట్రియా, ఆస్ట్రేలియా, ఫిన్లాండ్‌ల్లోని పలు ప్రధాన నగరాల్లో ర్యాలీలు, సమ్మెలు, ప్రదర్శనలు జరిగాయి. 13వ తేదీ ఉదయం 5గంటలకే కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ పోర్ట్‌ను వేలాదిమంది ఆందోళనకారులు మూసివేయించారు.

కాల్పుల విరమణకై ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలి

- అలీన దేశాలకు పాలస్తీనా రాయబారి విజ్ఞప్తి



కంపాలా : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ అమలు చేసేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకు రావాలంటూ ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా రాయబారి రియాద్ హెచ్.మన్సూర్ అలీనోద్యమ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఈ వారమంతా జరగనున్న అలీన దేశాల సదస్సులో సోమవారం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ, భద్రతామండలి తీర్మానాలు చేసినప్పటికీ అవి ఇజ్రాయిల్‌పై ఎలాంటి ప్రభావం చూపలేకపోయాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనా రాయబారి అలీన దేశాలకు విజ్ఞప్తి చేశారు. వలసవాద వ్యవస్థ కుప్పకూలడం, ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం తీవ్రంగా నెలకొన్న సమయంలో ఏర్పడిన అలీనోద్యమం వలస పాలన రద్దు ప్రక్రియల్లో కీలక పాత్ర పోషించింది. కంపాలాలో సమావేశమైన 120మంది సభ్యులనుద్దేశించి మన్సూర్ మాట్లాడుతూ, పాలస్తీనియన్లు ఇప్పటికీ ఇజ్రాయిల్ వలస పాలనలోనే వున్నారని అన్నారు. 'మా ప్రజలపై ముఖ్యంగా గాజాలోని ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను మనం చూస్తున్నాం.' అని అన్నారు. ఇజ్రాయిల్‌ను విచారించాలంటూ అంతర్జాతీయ న్యాయ స్థానంలో కేసు వేసిన దక్షిణాఫ్రికాకు పాలస్తీనియన్లందరూ రుణపడి వుంటారని అన్నారు. "మీరందరూ మీ దేశాల స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నారు. ఈ వలస పాలనను కూడా మీరు అంతమొందించాలి." అని ఆయన కోరారు. వారం పొడవునా సాగే ఈ చర్చల క్రమానికి అంతిమంగా చివరి రోజున జరిగే సమావేశానికి 30దేశాల అధినేతలు వస్తారని భావిస్తున్నారు.

విద్యుత్ నిర్వహణ పనులకు ప్రణాళిక

- వేసవి డిమాండ్ తట్టుకొనేందుకే... : టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వేసవిలో అధిక విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళికతో నిర్వహణ పనులు చేపడుతున్నట్టు తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్-ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. మంగళవారం నాడిక్కడి సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆయన డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు సమాచారం ఇస్తూ, నిర్దీత సమయంలో నిర్వహణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం చేపట్టే నిర్వహణ పనుల జాబితాను విడుదల చేశారు.

కరెంటు వైర్లపై ఉన్న చెట్ల కొమ్మల్ని కొట్టేసే పనుల్ని ఆయా ప్రాంతాల్లో కేవలం రెండు గంటల్లో పూర్తిచేయాలంటూ టైం షెడ్యూల్ నిర్ణయించారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఫీడర్ల మరమ్మత్తు పనుల నిర్వహణకూ సమయాన్ని నిర్దేశించారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు కలిగే అంతరాయాలపై విద్యుత్ వినియోగదారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రకటించిన సమయంలోపు మరమ్మతులు, నిర్వహణ పనులు పనులు పూర్తి చేయాలనీ, ఆలస్యమైతే దానికి సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని స్పష్టంచేశారు. జనవరి 17 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఆయా పనులకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆ వివరాలన్నీ సంస్థ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) జే శ్రీనివాసరెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ సీజీఎం, ఎస్ఈలు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహం ధ్వంసంపై కేటీఆర్ ఆందోళన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీలో పోలీసుల ముందే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని పగలగొట్టిన సంఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని కోరారు. తెలంగాణ సమాజమంతా గౌరవించుకునే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ధ్వంసం చేయడం అత్యంత హీనమైన చర్య అనీ, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

ఆది ధ్వని పరికరాలను తిలకించిన కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం బుధవారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావ్ సేకరించి భద్రపరిచిన ప్రాచీన కలల ఆది ధ్వని పరికరాలు, ప్రాచీన ఆదివాసీ సంప్రదాయ వస్తువులను తిలకించారు. ఆది ధ్వని వస్తువులు, పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు.



అదానీ షేర్లను భారీగా విక్రయించిన ఎల్ఐసీ

- మూడు కంపెనీల్లోని 3.72 కోట్ల స్టాక్స్ అమ్మకం

ముంబయి: అదానీ గ్రూప్‌లో ప్రధాన సంస్థాగత ఇన్వెస్టర్ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరే షన్ (ఎల్ఐసీ) భారీగా షేర్లను విక్రయించింది. 2023 డిసెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కోట్లా ది షేర్లను విక్రయించి లాభాల స్వీకరణకు మొగ్గు చూపింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్‌లోని దాదాపు 3,72,78,466 షేర్లను అమ్మేసింది. మరోవైపు అంబూజా సిమెంట్‌లో కేవలం 4500 షేర్లను కొనుగోలు చేసింది. అదానీకి చెందిన మూడు కంపెనీల్లో భారీగా వాటాలను విక్రయించడం ద్వారా ప్రభుత్వ రంగ దిగ్గజం ఎల్ఐసీ భారీ లాభాలను స్వీకరించిందని తెలుస్తోంది. అదానీ గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణలతో అదానీ షేర్ల విలువ అమాంతం పడిపోయింది. ఆ సమయంలోనూ ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టడం ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. జనవరి 27 నాటికి అదానీ గ్రూపు కంపెనీల్లో ఎల్ఐసి మొత్తంగా రూ.56,142 కోట్ల పెట్టుబడులను కలిగి ఉంది. 2023 సెప్టెంబర్ చివరి నాటికి రూ.45,025 కోట్ల పెట్టుబడులుండగా.. డిసెంబర్ ముగింపు నాటికి రూ.58,374 కోట్లకు చేరాయి.

2023 సెప్టెంబర్ ముగింపు నాటికి అదానీ ఎనర్జీలో ఎల్ఐసీ వాటా 3.68 శాతంగా ఉండగా.. డిసెంబర్ ముగింపు నాటికి 3 శాతానికి తగ్గించుకుంది. గడిచిన త్రైమాసికంలో ఈ స్టాక్ 42 శాతం పెరిగింది. కాగా అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 4.23 శాతం నుంచి 3.93 శాతానికి కోత పెట్టుకుంది. ఈ సూచీ నిఫ్టీలో 29 శాతం ర్యాలీ చేసింది. అదాని పోర్ట్స్‌లో సెప్టెంబర్ ముగింపు నాటికి 9.07 శాతం వాటా ఉండగా.. డిసెంబర్ ముగింపు నాటికి 7.68 శాతానికి తగ్గించుకుంది. ఇదే సమయంలో అదానీ పోర్ట్స్ సూచీ 46 శాతం లాభపడింది. ఈ ఒక్క కంపెనీలోనే ఎల్ఐసీ రూ.20,000 కోట్ల విలువ చేసే పెట్టుబడులు ఉన్నాయి. గతేడాది చివరి త్రైమాసికంలో అదానీ గ్రూపునకు చెందిన ఏసీసీ, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ సూచీల్లో ఎల్ఐసీ పెట్టుబడులు యథాతథంగా ఉన్నాయి. ఈ త్రైమాసికంలో అదానీ గ్రూపులోనే అదానీ గ్రీన్ సూచీ అత్యధికంగా 73 శాతం పెరగడం విశేషం. కాగా.. అంబూజా సిమెంట్స్‌లో 4500 షేర్లను కొనుగోలు చేయడం ద్వారా ఇందులోని ఎల్ఐసీ వాటా 6.29 శాతంగా ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా కూడా అదానీ గ్రూపుల్లోని స్టాక్స్ ఎల్ఐసి విక్రయించి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఏపీఎస్ 'సేంద్రీయ తేనె' ఆవిష్కరణ



న్యూఢిల్లీ : ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీ ఏపిఎస్ ఇండియా లిమిటెడ్ తాజాగా సేంద్రీయ తేనెను అందు బాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. దీన్ని బాలీవుడ్ నటీ సాన్యా మల్హోత్రా ఆవిష్కరించారు. "నేడు మా నిబద్ధతను ఒక అడుగు ముందుకు తీసుకెళుతూ.. సేంద్రీయ తేనెని అందజేస్తున్నాము. ఇది తేనెటీగలు, పర్యావరణం. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వినియోగదారులకు మేము ఇచ్చిన వాగ్దానం." అని ఏపిఎస్ ఇండియా ఎండి అమిత్ ఆనంద్ పేర్కొన్నారు.

సర్వేశ్వర్ ఫుడ్స్ ఉనికి విస్తరణ

హైదరాబాద్ : సర్వేశ్వర్ ఫుడ్స్ తన ఫుడ్ ప్రింట్‌లను పంజాబ్, ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతకు విస్తరించినట్లు ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లో తన నింబార్క్ ఆర్గానిక్ స్టోర్‌లను ప్రారంభించినట్లు పేర్కొంది. తమ వ్యాపార విస్తరణ వ్యూహంలో భాగంగా వీటిని ఏర్పాటు చేశామని.. ప్రస్తుత త్రైమాసికం చివరి నాటికి ఆ స్టోర్లు పూర్తిగా అందుబాటులోకి వస్తాయని పేర్కొంది. ఉత్తరాదిలో తమకు 1200 పైగా స్టోర్లు ఉన్నాయని వెల్లడించింది.

వికాస్ లైఫ్‌కేర్ ఎఫ్‌పీఐ ఈక్విటీ షేర్ల కేటాయింపు..!

హైదరాబాద్: ప్లాస్టిక్, సింథటిక్, నేచురల్ రబ్బరుకు సంబంధించిన పాలిమర్, రబ్బరు మిశ్రమాల ట్రేడింగ్, తయారీదారు వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ తాజాగా ఎఫ్‌పిఐలకు 10,41,65,000 ఈక్విటీ షేర్లను కేటాయించనుంది. దీంతో నిధులను సమీకరించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపినట్లు వికాస్ లైఫ్‌కేర్ పేర్కొంది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు (ఎఫ్‌పిఐ) షేర్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. సియోస్ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, ఎజి డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్, నక్షత్ర స్ట్రెస్డ్ అసెట్స్ ఫండ్స్‌కు ఎఫ్‌పిఐ షేర్లను కేటాయించినట్లు తెలిపింది.

గూగుల్‌లో వెయ్యి మందిపై వేటు



న్యూయార్క్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉద్యోగులపై ఉద్వాసనలు ఆగడం లేదు. మరో దశ తొలగింపులకు తెగబడింది. తాజాగా ఏకంగా 1000 మందిని విధుల నుంచి తొలగించినట్టు తెలుస్తోంది. గూగుల్ హార్డ్‌వేర్, సెంట్రల్ ఇంజనీరింగ్ బృందాలు, గూగుల్ అసిస్టెంట్ సహా పలు విభాగాల్లో కంపెనీ కొలువుల కోతకు పాల్పడింది. తొలగింపుల గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేకపోయినందుకు చింతిస్తున్నామని గూగుల్ పేర్కొనడం గమనార్హం. సంక్లిష్ట నిర్ణయం తీసుకోవాల్సివచ్చిందని బాధిత ఉద్యోగులకు పంపిన ఈమెయిల్‌లో ఆ కంపెనీ తెలిపింది. అర్హులైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజ్ వర్తింపచేస్తామని హామీ ఇచ్చింది. వేటుకు గురైన ఉద్యోగులు ఇతర విభాగాల్లో ఎంపిక చేసిన అవకాశాలకు తిరిగి దరఖాస్తు చేసుకోచ్చని సూచించింది. కంపెనీలో తిరిగి అవకాశం దక్కని సిబ్బంది ఏప్రిల్‌లో సంస్థను వీడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 2023లో 1150కి పైగా టెక్ కంపెనీలు దాదాపు 2.60 లక్షల మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయి. కొత్త ఏడాది 2024లోనూ ఇదే ప్రక్రియ కొనసాగడంతో టెకీలు తీవ్ర ఆందోళన నెలకొంది.





ఎఫ్‌డీఐల తిరోగమనం

గతేడాది భారీగా పతనం

- భారత్‌పై విదేశీ ఇన్వెస్టర్ల అనాసక్తి



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని.. భారత జీడిపి వృద్ధి మెరుగ్గా ఉందని బీజెపి ప్రభుత్వ వర్గాలు చేస్తోన్న ప్రచారానికి.. వాస్తవ గణంకాలు భిన్నంగా ఉన్నాయి. ఇందుకు గతేడాది వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఎఫ్‌డీఐ) పతనమే నిదర్శనం. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్‌లోకి కేవలం 13 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డీఐలు వచ్చాయని హెచ్ఎస్‌బీసీ హోల్డింగ్స్ వెల్లడించినట్టు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో 38 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. 2021 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 44 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు నమోదయ్యాయి. దీంతో ఏడాదికేడాదితో పోల్చితే భారత్‌లోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుందని స్పష్టమవుతోంది. గతేడాది వచ్చిన ఎఫ్‌డీఐ ప్రకటనల్లో అమెరికన్ సంస్థల సెమీకండక్టర్ ప్లాంట్ల నుంచి గల్ఫ్ దేశాల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వరకు ప్రాజెక్టులు ఉన్నాయి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 4.8 బిలియన్ డాలర్ల నికర ఎఫ్‌డీఐలు మాత్రమే వచ్చాయి. ఇంతక్రితం ఏడాది ఇదే హెచ్1లో ఏకంగా 19.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు నమోదయ్యాయి. ఓ వైపు భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని ప్రభుత్వ గణంకాలు చెబుతుంటే.. మరోవైపు ఎఫ్‌డిఐల్లో తిరోగమనం గందరగోళంగా ఉందని హెచ్ఎస్‌బీసీ తెలిపింది. 2024 మార్చితో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 7.3 శాతం పెరగొచ్చని ప్రభుత్వ అంచనాలు ఉండగా.. విదేశీ పెట్టుబడుల్లో పతనం చోటు చేసుకోవడం గమనార్హం. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసంపై అనుమానాలను రేకెత్తిస్తోంది. భారతీయ టెక్ స్టార్టప్‌లలో పెట్టుబడులు పడిపోవడాన్ని హెచ్ఎస్‌బీసీ బ్యాంక్ ఆర్థికవేత్తలు గురువారం ఓ నివేదికలో గుర్తు చేశారు. ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, నిర్మాణ రంగాల్లోనూ పెట్టుబడులు పడిపోవడం గమనార్హం. కాగా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు. విద్యుత్ వాహనాలు తదితర రంగాల్లో కొంత పెట్టుబడులకు విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల భారతదేశంలోకి ఎఫ్‌డిఐల తగ్గుదలను గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంగీకరించారు. కాగా.. 2023 డిసెంబర్‌లో కేవలం 2.25 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయని ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 4.12 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు నమోదయ్యాయి. వైబ్రెంట్ గుజరాత్ సమావేశంలోనూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయంలో భారత్ ఎఫ్‌డీఐల ఆకర్షణలో దూసుకుపోతుందన్నారు. దీనికి భిన్నంగా గణంకాలు నమోదు కావడం గమనార్హం.

బయటపడిన డొల్లతనం !

- మోడీ ప్రభుత్వ ప్రచారంపై ఏచూరి ట్వీట్



న్యూఢిల్లీ: భారతదేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని, పెట్టుబడులు పెట్టేందుకు భారతదేశం వైపు యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోందంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అర్భాటంగా చేస్తున్న ప్రచారంలోని డొల్ల తనం బట్టబయలైందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి దేశంలోని విదేశీ పెట్టుబడులు గణనీయంగా పడిపోయా యని, 3800కోట్ల డాలర్ల నుండి 1300కోట్ల డాలర్లకు పెట్టుబడులు క్షీణించాయని ఏచూరి పేర్కొన్నారు. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు.

లారీ డ్రైవర్లు సమ్మె విరమించుకోవాలి

సమస్యలపై చర్చించి పరిష్కరిస్తాం : రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

లారీ డ్రైవర్లు సమ్మెను విరమించుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. డ్రైవర్ల సమస్య కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదనీ, తాము దాన్ని అర్థం చేసుకోగలమని చెప్పారు. సమ్మె ద్వారా రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని మంగళవారంనాడొక పత్రికా ప్రకటన ద్వారా కోరారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టంలోని 106(2) హిట్ అండ్ రన్ కి సంబంధించిన సెక్షన్‌ని ఇప్పట్లో అమలు చేయబోమని కేంద్ర హెూంశాఖ కార్యదర్శులు ప్రకటించారనీ, భవిష్యత్‌లో అమలు చేయాల్సి వస్తే డ్రైవర్లు, లారీ యజమానులతో చర్చించే నిర్ణయం తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అజయ్ భళ్ళ హామీ ఇచ్చారని తెలిపారు. గుర్తింపు లేని కొన్ని సంఘాలు బుధవారం నుంచి సమ్మె చేయాలని భావిస్తున్నారనీ, ఈ నిర్ణయాన్ని గుర్తింపు పొందిన సంఘాలతో పాటు మెజారిటీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. సమ్మెలోకి వెళ్తే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడతారనీ, దానిపై పునరాలోచన చేయాలని కోరారు. డ్రైవర్లకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా లారీ యజమానులు, డ్రైవర్ల సంఘాలను పిలిచి మాట్లాడతామని హామీ ఇచ్చారు.

తిరుమలలో మంత్రి కుటుంబం

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం హుస్నాబాద్ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి నిధులు కేటాయించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మెన్ భూమన కరుణాకరరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

సిరిసిల్ల పవర్ లూమ్‌కు సహకరించండి

- ప్రభుత్వానికి మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని మాజీ మంత్రి కే తారకరామారావు ట్వీట్ చేశారు. దానికోసం గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. గడచిన పదేండ్లలో సిరిసిల్లలో పవర్‌లూమ్ వస్త్ర పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందిందనీ, నేతన్నల జీవితాలు మెరుగుపడటంతో పాటు కార్యకలాపాలు విస్తరించాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పవర్ లూమ్ పరిశ్రమ బలోపేతానికి అండగా నిలవాలనీ, తమిళనాడులోని ఉన్న తిరుపూర్ వస్త్ర పరిశ్రమతో సమానంగా పోటీ పడే అవకాశాలు ఉన్నాయనీ, అయితే ఈ రంగానికి సంబంధించి గడచిన 15 రోజులుగా వస్తున్న వార్తలు తనకు ఆందోళన కలిగిస్తున్నాయని రాసుకొచ్చారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించకుంటే పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అయోధ్యకు 1265 కిలోల లడ్డు

- తయారు చేసిన కంటోన్మెంట్ నివాసి



నవతెలంగాణ- కంటోన్మెంట్

ఈనెల 22న యూపీలోని అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హైదరాబాద్‌లో లడ్డూ తయారైంది. సందర్శకులకు ప్రసాదంగా అందించేందుకు లడ్డును తయారు చేసే అవకాశం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నివాసి, శ్రీరామ క్యాటర్స్ అధినేత నాగభూషణం రెడ్డి దక్కించుకున్నారు. 1265 కిలోల లడ్డును ఆయన తయారు చేశారు. మంగళవారం కంటోన్మెంట్ వాల్మీకినగర్‌లోని హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ లడ్డూను ప్రత్యేక వాహనం ద్వారా అయోధ్యకు పంపించడానికి సిద్ధం చేసినట్టు చెప్పారు. బుధవారం ఉదయం సంతోషి మాత దేవాలయం వద్ద సందర్శనార్థం ఉంచుతామని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం లడ్డు శోభయాత్రను ప్రారంభిస్తామన్నారు.

ఫెర్నాండేజ్ ఆస్పత్రిలో శిశువు మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబీకుల ఆందోళన



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

హైదరాబాద్ అబిడ్స్‌లోని ఫెర్నాండేజ్ ఆస్పత్రిలో మూడ్రోజుల కిందట జన్మించిన పసికందు మృతిచెందాడు. అయితే వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతిచెందాడంటూ కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సాయికుమార్-అనూషా దంపతులు. అనూషా రెండో కాన్పు కోసం నాలుగు రోజుల కిందట హైదరాబాద్ అబిడ్స్‌లోని ఫెర్నాండెజ్ ఆస్పత్రిలో చేరింది. మూడ్రోజుల కిందట ఆమెకు వైద్యులు ఆపరేషన్ చేయగా.. బాబు జన్మించాడు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం శిశువు చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. అయితే శిశువు మృతికి కారణాలు తెలపాలని కుటుంబీకులు వైద్యులను నిలదీశారు. అందుకు పొంతనలేని కారణాలు చెప్పారు. దాంతో ఆస్పత్రి ఎదుట వారు ఆందోళనకు దిగారు. డెలివరీ కోసం రూ.మూడున్నర లక్షలు కట్టించుకున్నారని తెలిపారు. బాబు 3.5 కేజీల బరువుతో జన్మించి, ఆరోగ్యంగా ఉంటే ఎలా చనిపోయాడో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, ఫెర్నాండేజ్ ఆస్పత్రి వైద్యులపై, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఫెర్నాండేజ్ ఆస్పత్రికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మాంసం విషయంలో గొడవ.. వ్యక్తి హత్య

నవతెలంగాణ-ఓయూ

మాంసం విషయంలో జరిగిన గొడవ ఓ వ్యక్తి హత్యకు దారి తీసింది. మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని స్నేహితుడు కత్తితో పొడిచిన ఘటన సికింద్రాబాద్ తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ గోల్‌బాయ్ బస్తీకి చెందిన కుంభలి అజయ్(30), చారి స్నేహితులు. అజయ్ రోజువారి కూలి పనులు చేసుకుని జీవన సాగించే వ్యక్తి.

సోమవారం అజయ్, చారి పండుగ సందర్భంగా మటన్, మందు తెచ్చుకుని పార్టీ చేసుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్యలో మటన్ తినే విషయంలో వివాదం తలెత్తింది. ఇద్దరూ మద్యం మత్తులో ఉండగా ఆగ్రహంతో అజయ్‌పై చారి కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అజయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. తుకార గేట్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ అఖండ విజయం



2024 నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి జరుగుతున్న పోటీలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అప్రతిహతంగా ముందుగు సాగుతున్నాడు. ఆయనకు తన సమీప ప్రత్యర్థికంటే మూడు రెట్ల ఓట్లు వచ్చాయి.

ప్రపంచ నమూనం

మొత్తం మీద 50% కంటే ఎక్కువ గా ఓట్లు వచ్చాయి. ఐఓవా రాష్ట్ర కాకస్ లో జరిగిన ఓటింగ్‌లో 51% ఓట్లు వచ్చాయి. తద్వారా 19 మంది డెలిగేట్లను ట్రంప్ గెలుచుకున్నాడు. ఆయన తో రిపబ్లికన్ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న రోన్ డి శాంటిసకు 21.3%, నిక్కి హాలేకు 19.1% ఓట్లు వచ్చాయి. తద్వారా రోన్ డి శాంటిస్ 8మంది డెలి గేట్లను, నిక్కి హాలే 7గురు డెలిగేట్లను గెలుచుకు న్నారు. రిపబ్లికన్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వివేక్ రామస్వామికి కేవలం 7.7 శాతం ఓట్లు రాగా ఆయన ఏ ఒక్క డెలిగేటనూ గెలవలేకపోయాడు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని డోనాల్డ్ ట్రంప్ గెలుచు కోవటానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

ఎన్‌బీసీ వార్తాసంస్థ చేసిన ఒక సర్వే ప్రకారం ట్రంప్ కు తన ప్రత్యర్థుల 30 పాయింట్ల ఆధిక్యత ఉంది. సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కి హాలే, ప్రస్తుత ఫ్లోరిడా గవర్నర్ డి శాంటిస్‌లు రెండు, మూడు స్థానాలలో ఉన్నారని అదే సర్వే తేల్చింది. 2016 ఈ రాష్ట్రంలో టెక్స స్ గవర్నర్ టెడ్ క్రజ్ గెలిచాడు.

అందుకే ట్రంప్ పోల్ మేనేజ్ మెంట్ టీం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని అసోషియేటెడ్ ప్రెస్ రాసింది. మరో ఓటింగ్ రౌండ్‌కు అభ్యర్థులు న్యూ యాంప్‌షైర్ బయలుదేరాలి. న్యూయార్క్ లో కోర్టు వాయిదాను చూసుకుని ఈ రాష్ట్రంలో ట్రంప్ ఒక భారీ ప్రదర్శన ను నిర్వహించటానికి ప్రయత్ని స్తున్నాడని బొగట్టా.

2024 ఎన్నికల కోలాహలం మొదలవతుం డగా అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనేక నేరారోపణలను ఎదుర్కొంటున్నాడు. వీటిలో ఎన్నికల్లో జోక్యం చేసుకోవటం, ఒక పోర్న్ స్టార్ కు డబ్బులిచ్చి నోరు మూయించటం, రహస్య పత్రాలను చట్ట విరుద్ధంగా దగ్గర పెట్టుకోవటం వంటివి ఉన్నాయి. ఇదంతా డెమొక్రటిక్ పార్టీలోని తన ప్రత్యర్థుల కుట్ర అని, తాను ఏ నేరం చేయలేదని ట్రంప్ ప్రకటించాడు.

అమెరికా కాన్సలేట్ సమీపంలో ఇరాన్ మిసైల్స్ ప్రయోగం



ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జిసి) ఇరాన్‌లో జరిగిన టెర్రరిస్టు దాడులకు ప్రతీకారంగా సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ (గతంలో దీన్ని ఐసిస్ అని పిలిచేవారు) స్థావరంపైన, ఇరాక్ లోని ఇజ్రాయిలీ గూఢచార సంస్థ మొస్సాద్ స్థావరంపై బ్యాలిస్టిక్ మిస్సైళ్ళను సోమవారంనాడు ప్రయోగించింది. జనవరి 3వ తేదీనాడు ఇరాన్‌లోని కెర్మాన్ లో 2020లో అమెరికా చేత హత్యగావించబడి అమరుడైన జనరల్ కాస్సెమ్ సొలైమనీ గౌరవార్థం ఏర్పాటైన సమావేశం కోసం హాజరైన ప్రజానీకంపైన జరిగిన టెర్రరిస్టు దాడిలో100మంది చనిపోయారు. ఈ దాడికి ఇస్లామిక్ స్టేట్ బాధ్యతవహించింది. ఇరాన్ లోని రస్క్ పట్టణంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 11మంది ఇరాన్ పోలీసులు మరణించారు. దీనికి కారణంగా పాకిస్థాన్ స్థావరంగా పనిచేస్తున్న జైష్ అల్- అద్ల్ అని భావిస్తున్నారు.

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు చెందిన కమాండర్లను సిరియాలో విమాన దాడిలో ఇజ్రాయిలీ గూఢచార సంస్థ మొస్సాద్ హత్య చేసినందుకు ఇరాక్ లోని కుర్దిస్తాన్ ప్రాంతంలోవున్న మొస్సాద్ కేంద్ర కార్యాలయంపైన కూడా మిస్సైల్ దాడి జరిగింది. మొస్సాద్ పైన జరిగిన దాడి ఎర్బిల్ నగరంలో జరిగింది. ఈ అనుమానిత మొస్సాద్ స్థావరం ఎర్బిల్ నగరంలోని అమెరికా కాన్సలేట్ కు సమీపంలో ఉంది. అమెరికా కాన్సలేట్ కు సమీపంలోని ఎనిమిది లక్ష్యాలపైన ఇరాన్ మిసైల్ దాడులు చేసింది. ఈ మిసైళ్ళ ప్రయోగం పైన తీసిన అనేక విడియోలను ఇరాన్ మీడియా పంపిణీ చేసింది.

ఐదు ఏటీఎంలు ధ్వంసం.. చోరీకి యత్నం

- నాలుగు గంటల వ్యవధిలోనే నిందుతుని అరెస్ట్



నవతెలంగాణ-నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఐదు ఏటీఎంలను ధ్వంసం చేసి.. చోరీకి యత్నిం చిన నిందితున్ని నాలుగ్గంట ల్లోనే పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి స్థానిక పోలీసు స్టేషన్‌లో వరంగల్ తూర్పు డీసీపీ పులిగిళ్ల రవీందర్ వివరాలు వెల్లడించారు. నర్సంపేట పట్టణానికి చెందిన మేడిద వంశీ కొరియర్‌గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. మద్యానికి బానిసై ఏటీఎంలలో దొంగతనం చేయాలని ప్లాన్ చేశాడు. ఈ నెల 15న అర్ధరాత్రి ద్వారకపేట రోడ్డులోని ఎస్‌బీఐ, మల్లంపెల్లి రోడ్డులోని ఎస్‌బీఐ, వరంగల్ రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ, నెక్కొండ రోడ్డులోని కెనరా, పాకాల రోడ్డులోని కొటక్ మహేంద్ర ఏటీఎంలను ధ్వంసం చేశాడు. వాటిల్లో చోరీ చేసేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఇదే సమయంలో పాకాల రోడ్డులోని కొటక్ మహేంద్ర ఏటీఎం సమీపంలో రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానం వచ్చి అక్కడికి వెళ్లారు. వారిని చూసి నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.

పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించగా.. సీపీ ఆదేశాల మేరకు ఏసీపీ తిరమల్, సీఐ రవికుమార్ నేతృత్వంలో రంగంలోకి దిగారు. సీసీ టీవి పుటేజీలు, లోకల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా విచారణ చేపట్టారు. 4 గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.4 లక్షల నుంచి రూ. 5లక్షల నష్టం వాటిల్లి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ కేసును ఛేదిం చడంలో హెడ్ కానిస్టేబుల్ ఎండీ.అక్బర్ పాషా, కానిస్టేబుల్ శ్రీధర్, టి.రమేష్ ముఖ్యపాత్ర పోషిం చారని, ఏసీపీ పి.తిరమల్ పర్య వేక్షణలో సీఐ, ఎస్ఐ ప్రతి ష్టాత్మకంగా తీసుకుని విచారణ చేశారని డీసీపీ రవీందర్ వారిని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com

క్రీడాకారులకు ఆర్థిక సాయం

- ఎంపీటీసీ మాడుగుల పెంటమ్మ, కుమారుడు రామస్వామి



నవతెలంగాణ-తలకొండపల్లి

గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని ఎంపీటీసీ మాడ్గుల పెంటమ్మ కుమారుడు రామస్వామి అన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలోని యువత వాలీబాల్, క్రికెట్ ఆట పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 5 వేలను క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ నందు మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి అనుహ్య స్పందన లభించింది. అర్జీదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడారు. అర్జీదారుల సమస్యలను తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించ నున్నట్టు వారికి కలెక్టర్ వివరించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా అర్జీదారుల నుంచి అధికారులు దరఖాసులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కుండల తయారీ యూనిట్ ఏర్పాటుకు సహకరిస్తా



మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి కుమ్మరి సంఘం ప్రతినిధులు మంగళవారం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ ఐక్యతను చాటారు. ఈ మేరకు కుమ్మరి సంఘానికి స్థలాన్ని అప్పగించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అప్పగించారు. 2018లో చర్లపల్లిలోని టీఎస్ఐఐసికి చెందిన స్థలంలో కుమ్మరి సంఘం కోసం ఐదువేల గజాల స్థలాన్ని కేటాయించేందుకు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చొరవ చూపారు. ఈ స్థలంలో కుండల తయారీకి సంబంధించి ఓ యూనిట్‌ను ఏర్పాటు చేసి అందరికీ ఉపాధి మార్గాలు చూపాలని ఆయన భావించారు.. కానీ కుమ్మరి సంఘం ప్రతినిధుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా యూనిట్ ఏర్పాటు ముందుకు సాగలేకపోయింది. తాజాగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చొరవతో చర్లపల్లి కుమ్మరి సంఘం ప్రతినిధులు అందరూ సమిష్టిగా వారి ఐక్యతను చాటుతూ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను కలిశారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ చర్లపల్లి కుమ్మరి సంఘం ప్రతినిధులంతా ఐక్యతను చాటుతూ ముందుకు రావడం హర్షణీయమన్నారు..

తాను ఇచ్చిన హామీ మేరకు కుండల తయారీ యూనిట్ ఏర్పాటుకు తన పూర్తి సహకారం అందజేసి కుమ్మరి సంఘం ప్రతినిధుల ఉపాధి కల్పన కోసం తోడ్పాటు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రతినిధులు కుమ్మరి బాలరాజు, నాధం, కుమ్మరి రవి,పెద్దపల్లి శ్రీను, పెద్దపల్లి రాజు, రాము, బీఆర్ఎస్ నాయకులు బుడిగా రాజు గౌడ్, బుడిగ ప్రభు గౌడ్, ఇతర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

- ఘనంగా ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు..
- నేటి నుంచి నెల రోజుల పాటు ఆర్టీఏ ఆఫీసుల్లో అవగాహన సదస్సులు
- 14న ముగింపు కార్యక్రమంలో హెల్మెట్ వాడకంపై బైక్ ర్యాలీ





నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఈ ఏడాది రవాణాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఈ మాసోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నాయి. ఈ ఏడాది 'ట్రాఫిక్ రూల్స్‌ని పాటిద్దాం-రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం' అనే నినాదంతో నెల రోజులపాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ఫెక్సీలు ఆవిష్కరించారు. ఈ మేరకు మంగళవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవోలు, ఎంవీఐలు, ఏఎంవీఐలు, సిబ్బందితో కలిసి జేటీసీ రమేష్ సుమారు 200 మంది విద్యార్థులు, వివిధ రవాణా వాహనాల డ్రైవర్లకు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం వారిచే జేటీసీ ప్రతిజ్ఞ చేయించారు. గ్రేటర్‌లోని మొత్తం 11 ఆర్టీఏ కార్యాలయాల్లో నెల రోజుల పాటు ఒక్కరోజు ఒక్కోక్క అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతోపాటు కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను చైతన్యపరచనున్నారు. ప్రయివేటు, ప్రభుత్వ వాహన డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై సాంకేతిక పరిజ్ఞానంతో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాలలో ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నిబంధనలను సంబంధించిన విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను మరింత చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడే వారిలో ఎక్కువగా యువకులు ఉంటుండడంతో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో యువకులను(35ఏండ్లలోపు) భాగస్వాములు చేయనున్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనం నడపడం, వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడటం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్‌కు వ్యతిరేకంగా వాహనం నడపడం లాంటి అంశాలపై అవగాహనను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అధికారులు కల్పించనున్నారు. డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రతీ ఆర్టీఏ కార్యాలయంలో 200 మంది అన్ని రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి శిబిరాలతో పాటు భద్రతా మాసోత్సవాలు ముగింపు కార్యక్రమంలో హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఇక ప్రమాదాలు తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని రవాణాశాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మహనీయుల పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ప్రముఖ హేతువాది త్రిపురనేని రామస్వామి 147వ జయంతి, ప్రముఖ అభ్యుదయ రచయిత సి.వి 94వ జయంతి సందర్భంగా సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు సామాజిక ఉద్యమం నాయకులు జయరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా శ్రీమన్నారాయణ హాజరై ప్రసంగించారు. ప్రారంభ సూచికగా త్రిపురనేని రామస్వామి చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు నాయకులు జి.శివరామకష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు శివన్నారాయణ, ప్రముఖ హేతువాది సి.వి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయపరిచారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అతివాదులుగా ఉన్నవారు సామాజిక అంశాలపై పూర్తిగా మితవాదులుగాను, సామాజిక చైతన్యానికి భిన్నంగా ఉన్నారన్నారు. సామాజిక అంశాలపై పోరాటం చేసేవారు స్వాతంత్ర పోరాటంలో భిన్నంగా ఉండేవారని అన్నారు. త్రిపురనేని రామస్వామి ముఖ్యంగా విద్య పట్ల ఎంతో మక్కువ కలిగి ఉన్నారని అందులోనూ సంస్కృతం నేర్చుకోవాలని తపించారని చెప్పారు. అయితే ఆనాడు శూద్రులకు చదువుకునే అర్హత లేదని అందులోనూ దేవభాష సంస్కృతం అసలు నేర్చుకోకూడదని తరిమివేసినట్టు గుర్తు చేశారు. అయినా పట్టుదలతో సంస్కృతం నేర్చుకున్నారని చెప్పారు. ఆ తర్వాత బారిష్టర్ చదివి న్యాయవాద వత్తి చేశారని, పట్టణానికి మేయర్‌గా కూడా పనిచేశారని అన్నారు. సనాతన బ్రాహ్మణవాద గ్రంథాలలో అంతా ప్రజలను తక్కువ చేసి ఆర్యులను దేవతలుగా సష్టించారని అది సరికాదని ముఖ్యంగా ద్రవిడ జాతి అనేక పోరాటాలు చేసి తమ సంస్కృతిని నిలబెట్టుకున్నాయని చెప్పారు. ఆ రూపంలోనే సూత పురాణం, శంభుక వద లాంటి అనేక గ్రంథాలు రాశారన్నారు. సామాజిక చైతన్యం చేయడం కోసం అంటరాని వారికి చదువులు చెప్పడం నుంచి మొదలుపెట్టి అనేక అభ్యుదయ కార్యక్రమాలు చేశారని చెప్పారు. సి.వి అనేక అభ్యుదయ భావాలతో నరబలి, ప్యారిస్ కమ్యూన్‌లాంటి గొప్ప రచనలు చేశారని చెప్పారు. రషీద్ ద్రవిడ మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి రచన తన మీద ఎంతో ప్రభావితం చేసిందని సూత పురాణం ఎంతో ఉత్తేజిత పరిచిందని అన్నారు. ఆనాటి ఉద్యమంలో పనిచేస్తున్న లలిత మిత్రురాలికి సూత పురాణం ఇవ్వగా దానితో ఉత్తేజితురాలై గొప్ప కావ్యాన్ని రాశారని అది వెలుగులోకి రాలేదని అన్నారు. ఆమె రాజ్యం అన్యాయంగా హతమార్చిందని చెప్పారు. ఆ రచనను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నించారని చెప్పారు. శివన్నారాయణ మాట్లాడుతూ మహనీయుల పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. వారిని స్మరిస్తూ పాటను పాడి మంత్రముగ్ధులను చేశారు. అధ్యక్షులు జయరాజు మాట్లాడుతూ త్రిపురనేని రామ స్వామి రాసిన గేయాలను చదివి వినిపించారు. గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ వారి రచనలు అందరూ చదవాలని, వ్యాసాల రూపంగా రచించాలని కోరారు. సభానంతరం మహనీయుల చిత్రపటాలకు పూలను అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి శివరామకష్ణ, రషీద్ ద్రవిడ, ఏఆర్‌వీ ప్రసాద్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, తెలుగునాడు ప్రసాద్, లక్ష్మయ్య, బంగారు నర్సింగరావు, శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి



భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. భోగారంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా బోగారం గ్రామంలో సర్పంచ్ కవిత అధ్యక్షతన సభ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భోగారం ఎంపీటీసీ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం సుమారు 140 పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కీసర మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ అబ్రబోయిన నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు గోసుల శ్రీనివాస్, బీజేపీ కార్యకర్త రాయబంటి నాగరాజు చారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి

జాతర మహోత్సవం..



స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు



నవతెలంగాణ- మేడ్చల్/శామీర్‌పేట్

మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఘనపూర్‌లోని క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాల చివరి రోజు మంగళవారం జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రతీ సంవత్సరం సంక్రాంతి మరుసటి రోజు కనుమ నాడు ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మేడ్చల్, శామీర్‌పేట, మూడు చింతలపల్లి, ఘట్‌కేసర్, కీసర మండలాలు, తూప్రాన్, హైదరాబాద్ చుట్టుపక్కల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకున్నట్టు ఈవో వెంకన్న తెలిపారు. 70వేల వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లుగా సమాచారం. మేడ్చల్ మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్ గౌడ్ తనయుడు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఇన్‌చార్జి మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో మేడ్చల్ సీఐ నరసింహారెడ్డి, శామీర్‌పేట సీఐ నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,రవి నాయక్, మహేష్, విఠల్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, భాస్కర్, వెంకటేష్, హరికంత్ ,శ్రీకాంత్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌కు సంబంధించిన పది సంవత్సరాల వయసున్న జెబా ఫాతిమాకు చిన్న వయసులోనే షుగర్ వ్యాధి రావడంతో నిమ్స్ లో చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక సహాయం కోసం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌ను సంప్రదించగా వారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తెలియజేశారు. ఈ మేరకు రూ.1,50,000ల ఎల్‌ఓసీ తెప్పించారు. కార్పొరేటర్ నివాసంలో జెబాఫాతిమా తండ్రి కాజా మొయినుద్దీన్‌కుకు ఎల్‌ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా బాలుడు మృతి



నవతెలంగాణ-కాప్రా

అనుమానస్పదంగా బాలుడు మృతి చెందిన ఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రదీప్ రునా దంపతులు ఐదు నెలల క్రితం బతుకు దెరువు కోసం వచ్చి చర్లపల్లిలో అద్దెకు ఉంటున్నారు. వారికి కుమారుడు ప్రిన్స్ (8) ఉండగా అతను చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం నుంచి బాలుడు కనిపించకపోవడంతో అతని కుటుంబసభ్యులు చర్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే మంగళవారం చర్లపల్లి నుంచి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో కనకదుర్గ వైన్స్ ఎదురుగా చెట్ల మధ్యన ప్రిన్స్ మతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. గాలి పటం కోసం వెళ్లి ఏమైనా గోడపై నుంచి కింద పడి మతి చెంది ఉండొచ్చు అని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి పోలీసులు తరలించారు.

శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-శామీర్ పేట:

తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు మంగళవారం శబరిమలై బయలుదేరారు. దేవరయాంజాల్‌లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో బాలింగ్ నాగేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో కొత్తపేట నవీన్ రెడ్డి, పన్నాల వీరారెడ్డి, కట్ట పథ్వి కాంత్ రెడ్డి, బొల్లబోయిన రాజు, నిరుడి శ్రీకాంత్, పిన్నింటి జైపాల్ రెడ్డి,సాయి గౌడ్,కొండ మని గౌడ్, శ్రీకంట స్వాములకు సత్యం గురుస్వామి ఇరు ముడులు కట్టగా బస్సులో శబరిమలై యాత్రకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భీమిడి కొండల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త దండోత్కర్ రాజ్ మోహన్, స్థానికులు తలగామ దర్శన్, కొండ నగేష్, ఘనపూర్ రాజు, దుసరి రమేష్ గౌడ్ కట్ట శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

నవతెలంగాణ- మేడ్చల్

ఉరి వేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ సీఐ బి.నర్సింహా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని వినాయక నగర్ కాలనీలోని హాస్టల్‌లో నివాసం ఉంటూ ఆదివారం రాత్రి గాయత్రి (19) అనే యువతి చున్నితో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని శ్రీకాకుళం జిల్లాకు చెందినది. కాగా ఆమె కృష్ణా జిల్లాలోని దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకుంటున్న సమయంలో తన తోటి విద్యార్థి వికాస్ తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారడంతో మృతురాలిని పెళ్లి చేసుకుంటానని వికాస్ తెలిపాడు. దీంతో మృతురాలు మేడ్చల్ చెక్ పోస్ట్ పారిశ్రామిక వాడలోని రిసొల్యూట్ ఎలక్ట్రికల్స్ కంపెనీలో ఇంటర్నిషిప్ చేయడానికి వచ్చి ఇక్కడే ఓ హాస్టల్ లో ఉంటూ పనిచేసుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ మధ్యకాలంలో మరో యువకుడితో మృతురాలు గాయత్రి మాట్లాడుతుందన్న అనుమానంతో గాయత్రిని వికాస్ దూరం పెట్టాడు. దీంతో మానసికంగా కృంగిపోయిన గాయత్రి ఆదివారం హాస్టల్లోని తన గదిలో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్ఐ లావణ్య గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహకారంతో వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. నర్సింహా రెడ్డి తెలిపారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-తలకొండపల్లి

మారుమూల గ్రామాల్లో యువకులు క్రీడల్లో రాణించడం వల్లే ప్రత్యేక గుర్తింపు పొందుతారని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ ఇస్రాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ అజీజ్, యువ నాయకులు అబ్బాస్, జూలపల్లి సర్పంచ్ విజయకుమార్ రెడ్డి, వార్డు మెంబర్ జంగయ్య రాజు, శ్రీరాములు, రాజు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నగరిగారి ప్రీతంను మర్యాద పూర్వకముగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా విభాగం అధ్యక్షులు పత్తి కుమార్, పార్టీ నాయకులు సింగం కిరణ్, రామ లింగం, శ్రీనివాస్ గౌడ్ ,వేణు, మహేష్.

నవతెలంగాణ-కాప్రా



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుంది

నవతెలంగాణ-కేశంపేట

క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అల్వాల ప్రకాష్ గౌడ్ అన్నారు. కేశంపేట మండలం లేమామిడి గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రీమియర్ -7 క్రికెట్ పోటీలు హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి. సోమవారం క్రికెట్ పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు ప్రకాష్‌గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఎన్ఆర్ఐ వెంకట్ నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీశైలం, చెన్నయ్య, ఆంజనేయులు, శ్రీను, ఖాజ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో పీఎం జన్ మన్ వర్చువల్ సమావేశం

నవతెలంగాణ-ఆమనగల్

ఆదీవాసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఎం జన్ మన్ వర్చువల్ సమావేశం సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కే.శశాంక్, గురుకులాల రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలాస్, కేంద్ర ఆరోగ్య శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుశీల్ కుమార్ విమల్‌తో పాటు జిల్లాస్థాయి అధికారులు పలువురు హాజరై మాట్లాడారు.

లక్ష్మాపూర్ పెద్ద చెరువును సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామం లోని పెద్ద చెరువును మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులతో కలిసి చెరువు దగ్గర పార్కు ఏర్పాటు చేయడానికి స్థలం పరిశీలించారు. లక్ష్మాపూర్ పెద్ద చెరువు చుట్టూ నలువైపులా రోడ్డు ఉండడంతో తన వాహనంలో వెళ్లి చెరువును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెరువు చాలా బాగుందని, ఆహ్లాదకరమైన వాతావరణం లో పెద్ద చెరువు ఉందన్నారు. ఇక్కడ పార్కు ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉపసర్పంచ్ కటికల వైద్యనాథ్ అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హైదరాబాద్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నవతెలంగాణ-అంబర్‌పేట

ఉప్పల వెంకటేష్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-తలకొండపల్లి



ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలను ఆయనను గుర్తిస్తున్నాయని సర్పంచ్ మూడవత్ సక్రి కిషన్ అన్నారు. మండల పరిధిలోని పెద్దూర్ తాండ గ్రామంలో నేనావత్ కిషన్ నాయక్ (75) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన మృతుడి కుటుంబానికి రూ. 3 వేలు, సర్పంచ్ రూ. 2 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్, వార్డు సభ్యులు రవి నాయక్, బీఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్, టిక్యా నాయక్, బీఆర్ఎస్ యువ నాయకులు సాయి కుమార్, వినోద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్
- తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ సమావేశం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఏఐటీ యూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూ సుఫ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ లో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ సమా వేశం అధ్యక్షులు టి.నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎండి. యూసుఫ్ ము ఖ్య అతిథిగా హాజరై యూనియన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల 769 వందల గ్రామ పంచా యతీలలో 50 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జేఏసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, సమ్మెలు చేసిన గత బీఆర్ఎస్ పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల్లో నూటికి 80 శాతం మంది దళిత అట్ట డుగు వర్గాలకు చెందిన వారేనని, తమ ఆరోగ్యా లను లెక్క చేయకుండా నిత్యం పారిశుధ్య పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ పనుల్లో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ నేత లను చర్చలకు పిలిచి వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడె ంట్ కె.జయచంద్ర, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ రాజాం, ఉప ప్రధాన కార్యదర్శి పి.మల్లయ్య, ఉపాధ్యక్షులు వి.అంజయ్య, రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు ఎస్.రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా నాయ కులు డి.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఔటర్‌పై మూటలో మృతదేహం

- గుర్తు పట్టకుండా కుళ్ళిపోయిన మృతదేహం
- మృతుని మెడలో బంగారు గొలుసులు
- సంఘటన స్థలానికి చేరుకున్న మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి
- సీసీఎస్, క్రైమ్ బృందాలు, డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలన





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఔటర్ రింగురోడ్డు సమీపంలో మూటలో మృతదేహం లభ్యం కావడంతో కలకలం చోటు చేసుకుంది. కాళ్లు, చేతులు కట్టేసి, మూతికి ప్లాస్టర్ వేసి హత్య చేశారు. గోనె సంచిలో బంధించి ఔటర్ రోడ్డుపై కల్వర్టులో పడేశారు. అందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మణపల్లి సమీపంలోని ఔటర్ రోడ్డు కల్వర్టులో గోనే సంచిలో మృతదేహాన్ని మూటకట్టి ఔటర్ రింగ్‌పై నుండి కిందకి గుర్తు తెలియని వ్యక్తులు పాడేశారు. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహం నుంచి మంగళవారం దుర్వాసన రావడంతో నిత్యం పశువులను మేపుకునే కాపరి తన గేదెలను తోలుపుకు పోతు ఒడగా గమనించాడు. దాంతో విషయాన్ని స్థానికులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో ఆదిభట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్‌రావు ఆధ్వర్యంలో సీఐ గోవిందరెడ్డి, ఆదిభట్ల ఎస్‌హెచ్‌ఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో మృతదేహం ఉన్న గోనసంచి మూటను విప్పి ఆనవాళ్లను గుర్తించే ప్రయత్నం చేశారు. మృతదేహం వద్ద ఎలాంటి గుర్తింపు లభించకపోవడంతో క్లూస్ టీం, ఎస్ఓటీ, క్రైం బృందాలు, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని ఔటర్‌పై నుంచి కల్వార్టులో పడేసిన పోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, అడిషనల్ డీసీపీ సత్య నారాయణతో పాటు ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఏసీపీ వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించారు. పలు కోణాల్లో హత్య మిస్టరీని చేదించేందుకు దర్యాప్తును చేపట్టారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆనవాళ్ళు లభించక పోవడం ఒక ఎత్తు అయితే మృతుని మెడలో బంగారు గొలుసులు కూడా ఉన్నట్లు పోలీసులు చెప్తున్నారు. అయితే దాయాదుల గొడవలా? లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సంబంధించిన గొడవల్లో హత్య చేసి ఉంటారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తును చేపడుతున్నారు. ఈ తరుణంలో మధ్య కాలంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్‌తో పాటు హైదరాబాద్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన మిస్సింగ్ కేసులను వివరాలను సేకరిస్తున్నారు. మృతుడు వయస్సు 42-50 సంవత్సరాల మధ్య కలిగి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఆ మేరకు కేసు మిస్టరీ చేధించే పనిలో పోలీసులు దర్యాప్తును చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ఉస్మానియ ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు పరిసర ప్రాంతాలను టార్గెట్‌గా చేసుకొని మృతదేహాలను పడేసుస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గత వారం రోజుల క్రితం ఔటర్ సమీపంలోని మంగళపల్లి పటేల్‌గూడ సమీపంలో పురాతన గదిలో మహిళా గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన విషయం తెలిసింది. ఈ ఘటన మరువక ముందే ఔటరు కల్వర్టులో వ్యకి మృతి దేహం లభ్యం కావడం కలకలం రేపుతుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

వచ్చే ఏడాది కర్క్ బాల్‌తో టోర్నమెంట్



- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షులు జగన్మోహన్ రావు
- దండుమైలారంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

వచ్చే ఏడాది నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌ను కర్క్ బాల్‌తో నిర్వహించాలని, అందుకు తన వంతు సహాయం అందజేస్తానని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు సూచించారు. సంక్రాంతిని పురస్కరించుకుని దండు మైలారం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ రవనమోని మల్లీశ్వరి జంగయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌కు మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు 90శాతం క్రికెట్ పైనే ఎక్కువ మక్కువ చూపుతున్నారని చెప్పారు. ఈ తరుణంలో యువత క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. నిరంతరం సాధన ద్వారానే ఏ రంగంలోనైనా రాణిస్తారని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లో సాధారణ బ్యాట్, బాల్‌తోనే క్రికెట్ ఆడుతున్నారని చెప్పారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్న క్రీడాకారులతో సమానంగా గ్రామీణ క్రీడాకారుల సైతం కర్క్‌బాల్‌తో సాధన చేయాలని సూచించారు. తద్వారా క్రికెట్‌లో మరింత పట్టు లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించడానికి అవకాశం లభిస్తుందని చెప్పారు. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో కర్క్ బాల్‌తో ఆడించాలని గ్రామస్తులకు సూచించారు. అందుకు కర్క్‌బల్‌తో పాటు క్రికెట్ కిట్లను అందజేయనున్నట్లు వివరించారు. పలు క్రీడాకారుల ఆట తీరును పరిశీలించాలన్నారు. విద్యార్థులు, యువతను క్రికెట్ పట్ల ప్రోత్సహించడమే కాకుండా చదువులకు సైతం అవసర మైన సహాయ, సహకారాలు అందజేస్తానని వివరించారు. గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవనమోని మల్లీశ్వరి జంగయ్య ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం తొమ్మిది క్రికెట్ టీములు భాగస్వాములు కాగా, నవ చైతన్య యువజన సంఘం ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. రూ.20వేల నగదుతో పాటు మొమెంటోను అందజేశారు. బుంగ శివ బృందానికి రూ.10వేల నగదు బహుమతితో పాటు మొమెంటును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నిట్టు నర్సింహ, వార్డు సభ్యులు రమేషప్ప, సలీం, సహదేవ్, లింగం, ఐలేష్, భాష, నాగేశ్వరరావు, శ్రీనివాస్ అన్నారు.



ఘనంగా మహేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు కుటుంబం పార్టీ కార్యకర్తల అభిమానుల మధ్య ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వాహనంలో సంచరిస్తూ అన్నదానం

నవతెలంగాణ- హైదరాబాద్



హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు నిరాశ్రయులు ఎక్కువ అవుతున్నారు, ఉండడానికి ఆశ్రయంలేక ఆకలితో అలమటిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ మేరకు నగరంలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులకు 244వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని. ఓ, సభ్యులు కేతావత్ రఘు, ఇఫ్రాన్, అఖిల్, అమన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు గాలిపటాలు పంపిణీ

నవతెలంగాణ-ముషీరాబాద్



సంక్రాంతి పండుగ సందర్భంగా గాంధీ నగర్ డివిజన్ లోని నేతాజీ నగర్ బస్తీలోని పిల్లలకు డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ "గాలిపటాలు"(పతంగ్)లను పంచి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ పిల్లలు, యువకులు గాలి పటాలను ఎగురవేయాలని, మహిళలందరూ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి సంతోషంగా పండుగ జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయ కులు వినయ్ కుమార్, బీజేపీ నాయకులు మంగమ్మ, హను మంతు, ఆకుల అభిషేక్, ప్రశాంత్, పలువురు నేతలు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా వీ.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

మాజీ కార్పొరేటర్ వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వీ.శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐలీ ప్రభాకర్, ఆఫీస్ బేరర్స్ బాబి రవి యాదవ్, నరేందర్ గౌడ్, రణధీర్ రెడ్డి, మధు, సత్యనారాయణ, మల్లేష్ , రాములు, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు తొలగించాలి

- సెన్సార్ బోర్డ్ వెంటనే మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గుంటూరు కారం సినిమాలో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు వలీ ఉల్లా ఖాద్రీ, కార్యదర్శి కె.ధర్మేంద్రలు మంగళవారం ఒక ప్రకటనలో ప్రకటించారు. గుంటూరు కారం సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్‌కు మతి భ్రమించిందని ధ్వజ మెత్తారు. శ్రామిక వర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లు పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన కల్పించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామన్నారు. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరి చయం చేసిన మహా మేధావి అని కొనియాడారు. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశారన్నారు. కామ్రేడ్ లెనిన్ మార్క్సిజంతో రష్యా దేశంలో విప్లవాన్ని విజయవంతం చేశారని గుర్తు చేశారు. దోపిడీ, పీడన, అణచివేత లేని సోషలిస్టు సమాజా న్ని ఏర్పరిచారని, అలాంటి మహా నేతల పేర్లను గుంటూ రు కారం సినిమాలో విలన్స్‌కు పెట్టడం తీవ్రమైన అభ్యంత రం వ్యక్తం చేస్తున్నామన్నారు.డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు జరిగిన ఈ ఘోరమైన తప్పిదా నికి బేషర తుగా బహిరంగ క్షమాపణలు చెప్పి ఆ పేర్లను వెంటనే సినిమా నుంచి తొలగించేలా సెన్సార్ బోర్డ్ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని, ఈ ఆందోళన లకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు.

విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు తొలగించాలి

పీడీఎస్‌యు, పీవైఎల్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

సంక్రాంతి పండుగ సంద ర్భంగా విడుదల చేసిన గుంటూరు కారం సినిమా లో విలన్స్‌కు మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతకరమని అదేవిధంగా మడత కుర్చీ బూతు పాటని తొలగించాలని పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కు మతి భ్రమించిందని, శ్రామికవర్గ నేతలు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లు పెట్టి సమాజానికి తప్పుడు సంకేతాలు తెలుపుతున్నారన్నారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా చేసినా త్రివిక్రమ్ తమ అవగాహన రాహిత్యాన్ని సరిచేసుకోవాలి. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన శ్రమికవర్గ నేత. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసి తన జీవితాన్ని ధారపోశాడు అని గుర్తు చేశారు. సమాజాన్ని పెడ ధోరణులు సృష్టించే విధంగా యువతను ప్రక్కదారి పట్టించడం కోసం సినిమాలో మడతకుర్చీ బూతు పాటను పెట్టడానికి కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వెంటనే సినిమా సరిచేసుకోవాలి లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల ముందు నిరసన చేపడుతామని హెచ్చరించారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి

- రూ. 24వేల కోట్లతో ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం
- కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి



గిరిజనుల అభివృద్ధి కోసం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం రూపొందించడం జరిగిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దముల్ మండలం చైతన్యనగర్‌లో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మన్ మహా అభియాన్ కార్యక్రమంలో మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల జీవితాలలో నిజమైన సంక్రాంతి ఈ సంక్రాంతి అని అన్నారు. 75 ఏండ్లుగా కనీస సదుపాయాలు లేని గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రధానమంత్రి గత నెల 15వ తేదీన క్యాబినెట్‌లో ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలలో గల 22 వేల గ్రామాలను గుర్తించి 39 లక్షల గిరిజన కుటుంబాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. నేటి నుంచి పక్కా ఇండ్ల నిర్మాణం కోసం లక్ష మంది లబ్దిదారులకు వారి బ్యాంకు ఖాతాలలోకి నేరుగా అవసరమైన డబ్బులు జమ చేయడం జరుగుతుందని, 1000 కిలోమీటర్ల విస్తీర్ణంలో రోడ్ల నిర్మాణం, 27 వేల ఇండ్లకు నల్ల కనెక్షన్లు, 503 గ్రామాలకు మొబైల్ టవర్స్, 300 గ్రామాలకు విద్యుత్ కనెక్షన్లు, 10 వేల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు, 5 లక్షల విలువ గల ఉచిత వైద్య సదుపాయం కోసం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గిరిజన ఆదివాసీలకు అందించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు అవసరమైన ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 468 గ్రామాలను గుర్తించి అందులో 55,000 మంది గిరిజన చెంచులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహించి వారి అర్హతల మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ మానవతా దృక్పథంతో పనిచేసి మారుమూల ప్రాంతాలలో గల గిరిజనులకు వంద శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు పరుస్తున్న ఫలాలను అందించాలన్నారు.

పేదలకు సహాయం చేసేందుకు ముందుకు రండి



పిలుపునిచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట:

సమాజంలో ఆర్థికంగా బలంగా ఉండే వారు పేద ప్రజలకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభి వృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో స్వార్థ ట్రస్ట్ చైర్మన్ శరత్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో పేదల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్‌రావు మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఆలో చన రావడం చాలా గొప్ప విష యమని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సంఘటనా కార్యదర్శి బాలకృష్ణ, బీజేపీ నాయ కులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాచుపల్లి సీఐకు కొలను శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఉపేందర్‌ను మంగళవారం రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువా సత్కరించి, బొకే అందించి అభినందనలతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డితో పాటు జూలకంటి లక్ష్మారెడ్డి, మధు సుధన్ రెడ్డి, విజయ్, గంగాధర్, ప్రసాద్, సత్తిరెడ్డి, ప్రేమ్ కుమార్,మహిపాల్, రఘు,మహేష్, కేసీఆర్ సభ్యులు సీఐకు శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-దుండిగల్

గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధిలోని జ్యోతి మిల్క్ డైరీ వద్ద ప్రధాన రోడ్డు పక్కన మంగళవారం ఉదయం సుమారు వయస్సు 25 నుండి 30 సంవత్సరాలు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు పక్కన పడి పోయి ఉండటం అటుగా వెళుతున్న వాహనదారులు గమనించారు. ఈ మేరకు దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అతను మృతి చెందాడని నిర్ధారించుకున్నారు. అయితే అతను ప్రమాదానికి గురి అయ్యాడా, ఇతర కారణాల ఏమైనా ఉన్నాయా కోణంలో పోలీసులు మృతదేహాన్ని పీఎంత గాంధీ ఆస్పత్రికి తరలించి విచారణ చేపట్టనున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడు ఎవరో తెలియడం లేదని, ఇట్టి వ్యక్తి హిందీ మాట్లాడగలడని,లేబర్ పని చేసేటట్టు కనబడుతున్నాడని తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ (ఏ) బస్తీలో పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయించాలని కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. మంగళవారం డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ పాషా, ఉపాధ్యక్షులు సింగారం మల్లేష్, స్థానిక బస్తీ వాసులతో కలిసి గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బస్తీల్లోని కొన్ని వీధుల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పనులు ప్రారంభించాలని ఉప కమిషనర్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బస్తీ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,ఉపాధ్యక్షులు అగ్రస్ మహేష్, ప్రధాన కార్యదర్శి మరియల మహేష్, సలహాదారులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కె.యం. ప్రతాప్‌కు, కె.పి విశాల్‌కు పలువురి సంక్రాంతి శుభాకాంక్షలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

డీసీసీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్‌లను నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. 132 జీడిమెట్ల డివిజన్, యం.ఎస్.రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్నే శ్యామ్, కార్యవర్గ సభ్యులు, విటల్ నాయక్, రాజయ్య, కుమార్, పాండు, రాహుల్, నరేష్, కిరణ్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనుమ వేడుకలు

నవతెలంగాణ-చేవెళ్ల

సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం, సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. మహిళలు ఉదయమే లేచి వాకిళ్లలో కళ్లాపి చల్లి రంగు రంగులు ముగ్గులు వేసి ప్రతి తెలుగు లోగిళ్లలో పండుగ శోభ సంతరిం చుకుంది. పండుగ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. చేవెళ్లలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు. గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ, వాలీబాల్, పోటీలు నిర్వహించారు.











ఆచార్య జయశంకర్ విగ్రహం ధ్వంసం

- అందరూ చూస్తుండగా ధ్వంసం చేసిన మతిస్థిమితం లేని వ్యక్తి





నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం మధ్యాహ్నం అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి ధ్వంసం చేశాడు. ఫిర్యాదునందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారించగా గోవింద్ అనే 40 ఏండ్ల వ్యక్తి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో విగ్రహాన్ని ధ్వంసం చేసినట్టు తెలిసింది. గత కొన్ని రోజులుగా మతి స్థిమితం లేదని మందులు వాడుతున్న గోవింద్ ఈ మధ్య కాలంలో మందులు ఆపేయడం జరిగిందని సమాచారం. దాంతో ఈ క్రమంలో విగ్రహ ధ్వంసం చేశాడని,అతన్ని ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స ప్రారంభించారని జగద్గిరిగుట్ట ఎస్‌హెచ్ఓ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరం : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఒక గుర్తు తెలియని వ్యక్తి అందరూ చూస్తుండగానే, పోలీసు అక్కడ ఉండగానే ధ్వంసం చేయడం బాధాకరమని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. ఊగుతూ, పిచ్చి పిచ్చి గెంతులు వేస్తూ, పెద్ద బండరాయితో జయశంకర్ విగ్రహాన్ని పగలగొట్టి పైశాచిక ఆనందం పొందాడు ఆ వ్యక్తి అన్నారు. మంగళవారం కార్పొరేటర్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటువంటి విషాదకరమైన సంఘటన జరిగినందుకు చింతిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో చిన్న చిన్న పొరపాట్లు కూడా జరగకుండా జాగ్రత్త పడ్డామని, విగ్రహాన్ని పగలగొట్టిన వ్యక్తి ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీలకు అతీతంగా మహాత్మాగాంధీ, ఇందిర గాంధీ, ఎన్టీఆర్ వంటి ఎంతోమంది మహానుభావుల విగ్రహాలను ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రతిష్ఠించడం జరిగిందని గుర్తుచేశారు. పోలీస్ శాఖ వారు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పారదర్శకంగా దర్యాప్తు చేసి నిందుతున్ని విచారించాలని, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జరిగిన దురదృష్టకరమైన సంఘటనకు తెలంగాణ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని యధా స్థానంలో పునఃప్రతిష్ఠించి తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రొఫెసర్ జయశంకర్ అభిమానులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





అల్వాల్‌లో షవర్మా తిని పలువురికి అస్వస్థత

- బాధితులకు కార్పొరేటర్ పరామర్శ

నవతెలంగాణ-నేరేడ్ మెట్

అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ లోతుకుంటలోని బస్టాండ్ కు ఆనుకుని ఉన్న గ్రిల్ హౌస్ హోటల్ లో సోమవారం షవర్మా తిన్న దాదాపు 15 మంది పైన యువతి యువకులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరోచనాలతో హర్ష ఆస్పత్రి, కంటోన్మెంట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు మంగళవారం అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్‌తో కలిసి కంటోన్మెంట్ ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు తగిన వైద్య సేవలు అందించాలని ఆమె ఆస్పత్రి డాక్టర్ కు సూచించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయ కులు ప్రేమ్ కుమార్, జార్జ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు సంక్రాంతి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకొని ఎంతో సంబురంగా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

శెట్టిబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శెట్టిబలిజ సంఘం నూతన సంవత్సర (2024) క్యాలెండర్‌ను వై.ఎఫ్.సి.ఏ. జంట నగరాల అధ్యక్షులు, సంఘ సేవకులు, ఆ సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సలహాదారులు, దంపనబోయిన శ్రీనివాస్ నేతృత్వంలో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం నియోజకవర్గం, వీరవాసరం మండలం, బిజీపాలెం గ్రామంలో స్థానిక శెట్టిబలిజ సంఘ సభ్యులు, కులస్తులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శెట్టిబలిజ కులస్తుల మధ్య క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పల్లెపచ్చని వాతావరణంతో ఈ ప్రాంతంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అక్కడ నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు యువతులకు, విద్యార్థినులకు, బహుమతులను ప్రదానం చేశారు.

జీడిమెట్ల సీఐకు కె.హెచ్.ఆర్ టీం శుభాకాంక్షలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐగా పి.శ్రీనివాసరావు ఇటీవలె బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును కె.హెచ్.ఆర్. సేవాదళ్ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల కుండి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, జీడిమెట్ల స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగు తుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జూదం, అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

పికెట్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాన-సీటీబ్యూరో

అంబేడ్కర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని పికెట్‌లో ప్రతీ ఏడాది లాగే సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. దాదాపు 150 మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం, సంక్రాంతి సంబరాలు, ఆర్మీ డే, అనేక సమకాలీన విషయాల గురించి వారి సజనాత్మకతను, వారి ప్రతిభను చూపిస్తూ మహిళలు ఎంతో అందమైన రంగవల్లులతో వారి ఇంటి ముంగిళ్లను అలంకరించారు. ఈ ముగ్గుల పోటీకి రాష్ట్ర వైద్య మండలి సభ్యురాలు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్రతిభా లక్ష్మి, అశ్విని న్యాయనిర్ణేతలుగా విచ్చేశారు. ఇంత అందమైన కళా ప్రదర్శనల్లో బహుమతులు నిర్ణయించడం చాలా కష్టమైన సమస్య అని, పోటీ చేసిన వారిలో ఎంతో మంది బహుమతులకు అర్హులు అని డా. ప్రతిభా లక్ష్మి అన్నారు. ఈ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు ఉంటుందని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పోటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో, వార్డ్ 4 సభ్యులు, వెంకటేష్, నవీన్, సాయి కుమార్, రాకేష్, శ్యామ్ రావు, గంగారాం, జగదీష్, బాబు రావు, సురేష్, అరవింద్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాండునాయక్ కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సమీపంలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడాలోని అనుపం కంపెనీ ప్రహరీలోని నీటి గుంటలో పడి చనిపోయిన దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు తాండ 2కు చెందిన అంగోత్ పాండు నాయక్ కుటుంబానికి కౌన్సిలర్ నేతృత్వంలో సాయం అందించారు. నీటి గుంట ఒక ప్రైవేట్ కంపెనీ వారిది కావడంతో ఆ కంపెనీ వారితో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్, గడ్డ పోతారం సర్పంచ్ కుమారుడు సాయి భరత్ మాట్లాడారు. పాండునాయక్ కుటుంబానికి ఆదుకోవాలని చెప్పడంతో ఆ కంపెనీ 50వేల రూపాయలు సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ఈమేరకు ఆ 50వేల రూపాయలను మంగళవారం కౌన్సిలర్ కార్యాలయంలో పాండు నాయక్ కుటుంబ సభ్యుల సమక్షంలో పాండు తల్లి సక్రిబాయి చేతికి అందించారు.

రాజధాని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారి విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతీ పండుగ విశిష్టత తెలియజేయడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరిస్తూ భావితరాలకు వారు వివరించే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. అనంతరం విద్యా ర్థులను భోగిపండ్లతో ఆశీర్వదించారు. గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాలతో సంబరాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు యాద రేణుక,యాడా కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముజీబ్‌కు స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ నాయకుల శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, ఈసీ ముజాహిద్, మొయిన్, ప్రియాదేవ్ ఠాకూర్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం గృహకల్పలోని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని (ముజీబ్) కలిసి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షుడు చందు సమక్షంలో డాక్టర్ ముజీబ్‌కు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒమర్ ఖాన్, ఈసీ మెంబర్ శంకర్, ఏపీఆర్వో వహిద్, స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ ప్రాథమిక సభ్యులు సూర్య సుదర్శన్, లక్ష్మిపతి, జాం బయ్య, అనిల్, శ్రీకాంత్(ఎండీఎం), అజీజ్, కుషాల్, పరమేష్, రవి, దామోదర్, గౌస్ పాల్గొన్నారు.

నగరంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో సంక్రాంతి సంబురాలు అంబరానన్నంటాయి. మొదటి రోజు భోగి మంటలు వేసుకోగా, రెండవ రోజు సంక్రాంతి రోజు గాలి పటాలు ఎగురవేశారు. మూడవరోజు ప్రతి ఇంటి ముందర రంగు రంగుల అందమైన ముగ్గులు వేశారు. ఇంట్లో చిన్నారులకు బోగిపండ్లు పోశారు. ఆడపడుచులు, అల్లుళ్లు, బంధువులతో పండుగ వాతావరణంతో సందడి నెలకొంది. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా గాలి పటాలను ఎగురవేస్తూ సంతోషంగా గడి పారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఒకరికి ఒకరు పండుగ శుభాక్షాంక్షలు తెలుపుకున్నారు.

'నేడు దోమ మండలంలో ఎమ్మెల్యే టీఆర్ఆర్ పర్యటన'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి పూజా కార్యక్రమంలో బొంపల్లి గ్రామంలో మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ మండల మాలి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నరాని తెలిపారు.

బాసుపల్లిలో ప్రీమియర్ లీగ్ సీజన్ వన్



నవతెలంగాణ-దోమ

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని బాసుపల్లిలో సర్పంచ్ పద్మ శ్రీనివాస్, శివాజీ సేన యూత్ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 6 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ లో రైసింగ్ స్టార్స్ జట్టుపై ది సూపర్ కింగ్స్ జట్టు 19 పరు గుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో మ్యాన్ అఫ్ ద మ్యాచ్ భీమయ్య, బెస్ట్ బౌలర్‌గా అనిల్, బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ శ్రీధర్, మ్యాన్ అఫ్ ద సిరీస్ నరేష్ అందుకున్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



నవ తెలంగాణ- జూబ్లీహిల్స్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి, పేద మహిళలకు చీరలు, పురుషులకు దస్తులను పంపిణీ చేశారు.

యూసుఫ్ గూడా డివిజన్ వెంకటగిరి మసీదు వద్ద సుమారు 500 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజ౦ వర్గం కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రహమత్ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొ రేటర్ భవానిశంకర్, వెంకటగిరి ప్రెసిడెంట్ ఫిరోజ్, ఇబ్రహీం ,ఫయామ్ సుల్తాన, రహమత్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వెంగళరావు నగర్ డివిజన్ కాంగ్రెస్ మహిళ నాయకురాలు రేఖ తదితరులు పాల్గొని సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌పై అవగాహన

- కౌంటర్ వద్ద నమోదు చేసుకున్న ప్రతి రన్నర్‌కు 1 లీటర్ ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఉచితం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, సేవా భారతి, తెలంగాణ సహకారంతో 2024 ఫిబ్రవరి 11న ఆదివారం, గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబోయే 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహిస్తోందని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'ఆరోగ్యంగా తినండి, ఆరోగ్యంగా జీవించండి' అనే శీర్షికన రాబోయే ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్లను ప్రోత్సహించడానికి ఈ ప్రచారం చేస్తోందని, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ అయిల్స్ సమాజం లోని అణగారిన వర్గాల యువతుల విద్య, శ్రేయస్సును ప్రోత్సహించడానికి నిర్వహించే ఈ కార్యక్రమం 'రన్ ఫర్ ది గర్ల్ చైల్డ్‌'లో చురుకుగా పాల్గొంటుందన్నారు. 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' గురించి ప్రజలకు తెలపాడానికి, రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేయడానికి 'ఈట్ హెల్తీ లైవ్ హెల్తీ' క్యాంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ అయిల్స్, జీఎం మార్కెటింగ్, శ్రీ చేతన్ పింపాల్ ఖుటేలి తమ బృందం సేవా భారతి ప్రతినిధులతో కలిసి వీటికి జెండా ఊపి ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 'ఈట్ హెల్తీ, లైవ్ హెల్తీ' క్యాంటర్ నగరంలోని వివిధ ప్రాంతాలకు ప్రచార వాహనం ద్వారా వెళ్లి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ అయిల్స్ సమర్పించే 'ది రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' గురించి అవగాహన కల్పిస్తున్నారు. మరింత మంది వ్యక్తులను ఈ మహెూన్నత కారణానికి మద్దతు అందించి ప్రోత్సహిస్తుందని, ఈ ఈవెంట్ కోసం నమోదు చేసుకున్న ప్రతి రన్నర్ సమాజంలోని అణగారిన వర్గాలకు చెందిన ఆడపిల్లలకు నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం, తగిన నైపుణ్యాలు, అన్నింటికంటే ఎక్కువ ఆత్మవిశ్వాసంతో తమ జీవితాలను పూర్తి సామర్థ్యంతో వారు జీవించడంలో సాయం చేసినవాళ్లు అవుతారని ఈ సందర్భంగా తెలిపారు. 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' కోసం రిజిస్ట్రేషన్‌లను ప్రోత్సహించేందుకు, ఫ్రీడమ్ అయిల్ క్యాంటర్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్న వ్యక్తులకు రూ.120 విలువైన 1 లీటర్ ఫ్రీడమ్ రైస్ బ్రాన్ అయిల్‌ను ఉచితంగా అందిస్తున్నారు. జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, సేల్స్ అండ్ మార్కెటింగ్, సీనియర్ వైస్ ప్రెసి డెంట్ పి. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ'సేవా భారతి' ద్వారా నిర్వ హించబడుతున్న రన్‌ఫర్ గర్ల్ చైల్డ్ 8వ ఎడిషన్‌తో భాగ స్వామ్యం చేసుకుని సమాజంలోని వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధికి మద్దతు ఇస్తునందుకు గర్విస్తున్నామని వారు పేర్కొన్నారు. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ అయిల్‌లో అహారాన్ని వండడం ద్వారా ఆరోగ్యకరమైన అహారం తీసుకొవడం వల్ల మేము ప్రజలను ప్రోత్సహిస్తున్నా మన్నారు. ఇది గుండె ఆరోగ్యంగా ఉండటానికి, చురుకైన జీవన శైలిని నడిపించడానికి 100ఎంఎల్‌కి 10000ఎంఎల్‌కి ఒరిజినల్‌తో తక్కువ నూనె, జిడ్డు కలిగి ఉంటుంన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది వ్యక్తులను నమోదు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని,ఈ మహెూన్నత కారణానికి సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంక్రాంతి కనుమ భోగి పండగ సందర్భంగా పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీపుల్ ప్లాజా నెక్లెస్ రోడ్డు ఖైరతాబాద్‌లో కైట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అభ్యర్థి పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్,పి విజయరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పతంగులను పంపిణీ చేసి, ఎగురవేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పీజేఆర్ అభిమానులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానస్పదంగా మృతి

నవతెలంగాణ-దోమ

అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కులకచ్చర్ల మండల పరిధిలోని పుట్టపాడుకు చెందిన వడ్డే రామాంజనేయులు (38) గూడూరుకు చెందిన వడ్డే తిరు మలమ్మ, రాములు కూతురును 15 ఏండ్ల కింద ప్రేమ పెళ్లి చేసుకుని అత్తగారి ఇంటి దగ్గరనే నివాసం ఉంటున్నాడు. 3 ఏండ్ల నుండి కుటుం బంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. అదేక్రమంలో ఈనెల 15న మేకల విషయంలో తన భార్య అలవేలు, అత్త మామలు, తిరుమలమ్మ, రాములు, బామ్మర్ది నర్సింలు తనను కొట్టారని మృతుడు రామాంజ నేయులు తండ్రి కిష్టప్పకు ఫోన్‌లో చెప్పారు. తన కుమారుడు భార్య కుటుంబ సభ్యుల దెబ్బలకు తడలేకనే గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఉంటడని అనుమానం వ్యక్తం చేశారు. మృతి చెందాడనికి కుటుంబ సభ్యులే కారణమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి కిష్టప్ప మంగళవారం దోమ పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో అనుమానస్పదంగా కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి గౌడ్ తెలిపారు.

క్రీడలతోనే మానసిక, శారీరక దృఢత్వం



- బహుమతుల స్పాన్సర్ ఎండీ.దస్తగిరి

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మోత్కూరులో మోత్కూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 9 ప్రారంభించారు. కార్యక్రమానికి స్పాన్సర్లుగా ఎండీ. దస్తగీర్ బాధ్యత వహించారు. ఇందులో క్రికెట్ టీంలు, వాలీబాల్ టీంలు కబడ్డీ టీంలు పాల్గొ న్నారు. మంగళవారం సెమీఫైనల్, ఫైనల్ జరుగుతాయి. మొత్తం 10 క్రికెట్ టీంలు పాల్గొన్నాయి. వాలీ బాల్ టీంలు 8, కబడ్డీ టీంలు 10 పాల్గొన్నారు. ప్రతి క్రీడాకారుని ప్రతిభను వెలికి తీసి భవిష్యత్తు తరానికి మంచి క్రీడాకారులను తయారు చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని బహుమతుల స్పాన్సర్ ఎండి దస్తగిరి తెలిపారు. క్రీడాకారులకు ప్రతిరోజు, ప్రాక్టీస్ చేసుకోవడం కోసం 5 వాలీబాల్, 5 నెట్లు, క్రికెట్ కిట్లు, స్పాన్సర్ యువకులకు క్రీడాకారులకు, అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని
వ్యక్తి దారుణ హత్య





నవతెలంగాణ-బంజారాహిల్స్

వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఎన్ అర్ఐ గౌస్ మొయినుద్దీన్ని కత్తి తో పొడిచి హత్య చేసిన ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్సేన్ అనే వ్యక్తి యుకే నుంచి ఈ మధ్యనే నగరానికి తిరిగి వచ్చాడు. హుస్సేన్ భార్యను మృతుడు గౌస్ మొయినుద్దీన్ వేధిస్తున్నాడని గతంలో ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు గౌస్ మొయినుద్దీన్ భార్యకు నిందితుడు హుసేన్ యుకెలో పరి చయం ఉన్నట్టు సమాచారం.

నగరానికి తిరిగి వచ్చిన హుస్సేన్ అదే అక్రమ సబంధానికి కొనసా గించడానికి భర్త గౌస్ మొయినుద్దీన్ అడ్డు తొలగించాలని పక్క ప్లాన్‌తో గౌస్ మొయినుద్దీన్‌పై కత్తులతో దాడి చేయించాడు. తీవ్రంగా రక్త స్రావం కావటంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. నిందితుడు హుస్సేన్ని అదుపులోకి తీసు కున్న ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా అసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది



నవతెలంగాణ- బంజారాహిల్స్

ఎర్రగడ్డ బ్రిడ్జి మీద బైకు అదుపుతప్పి వాహనం నుంచి ఇద్దరు పడిపోయిన ఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న అమీర్‌పేట్ 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన తిరుపతయ్య అనే వ్యక్తికి చికిత్స అందిస్తూ దగ్గరలోని అసుపత్రికి తరలించారు. స్పృహలో లేని తిరుపతయ్య దగ్గర రూ.68,500 వేల రూపాయల నగదు ఉన్న నగదును మొబైల్,బైక్ తాళం చెవిని అతని బంధువులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. నిజాయితీగా నగదును అప్పగించిన 108 సిబ్బంది ఎస్.వెంకటేష్ అలియాస్ వెంకటరమణను పలువురు అభినందించారు.

సీపీఐ నాయకుడు డి.రాజాను కలిసిన ఓయూ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్



నవతెలంగాణ-ఓయూ

ఢీల్లిలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాని ఓయూ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్ మంగళవారం నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ పార్టీని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలని కోరుతూ, దేశ వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు ముందుండి నాయకత్వం వహించి పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. ఇండియా కూటమి ద్వారా పార్టీ అనేక స్థానాల్లో ఘన విజయం సాధించి, ప్రజా ఉద్యమాలను మరింత దృఢపరిచి ఫాసిస్టు మూకల నుంచి దేశ ప్రజానికాన్ని కాపాడాలని అందులో భాగంగా మేమంతా అన్ని విధాలుగా పార్టీకి తమ శక్తిని అందిస్తా మని ఎల్లేష్ తెలిపారు.ఈ సందర్భంగా దేశంలో జరు గుతున్న రాజకీయ పరిణామాల పట్ల చర్చించినట్లు తెలిపారు.డి.రాజా సంతోషం వ్యక్తం చేస్తూ సీపీఐ పార్టీకి రాబోవురోజుల్లోభవిష్యత్తు ఉందని మనమంతా ధైర్యంతో ముందుకు వెళుతూ తెలంగాణ పార్లమెంటరీ ఎన్నికల్లో మీరంతా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాల ల్లో ముందుండి పాల్గొంటూ ప్రజల హృదయాలను గెల వాలని, అదే విధంగా సిపిఐ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

23 వరకు నిరంతర రామనామ జపం



నవతెలంగాణ-బంజారాహిల్స్

అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని హనుమాన్ జన్మోత్సవ్ సమితి అధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12లోని అయ్యప్ప స్వామి అలయంలో నిరంతర రామనామ జప కార్యక్రమం కొనసాగనుంది.23 వరకు నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సతీష్ కుమార్ జాజు,జస్మత్ పటేల్ తెలిపారు. ముగ్గురు సభ్యులతో కూడిన సంగీతకారులు శ్రీరామ జపాన్ని పటిస్తారని తెలిపారు. లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉదయం, సాయంత్రం హారతి, తీర్థ ప్రసాదాలు ఉంటాయని విజయ్‌అజయ్ వర్గీ తెలిపారు.

ఆఫ్టర్ నైన్ పబ్బు పై మరో కేసు



నవతెలంగాణ- బంజారాహిల్స్

బంజారాహిల్స్‌రోడ్ నెంబర్14లోని ఆఫ్టర్ నైన్‌పబ్బుపై మరో కేసు నమోదైయింది.. పబ్బులో జరిగిన ఘర్షణతో రోడ్డు పైకి వచ్చి పలువురు యువకులు ఘర్షణ పడ్డారు. యువకులతో పాటు నిర్వాహకులలో ఒకరైన శివలాల్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నట్లు పలువురు స్థానికులు తెలిపారు.బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

పరిగిలో ఘనంగా సంక్రాంతి వేడుకలు







నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం సంక్రాం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం మహిళలు ఇంటి ముందల రంగురంగుల ముగ్గులు వేశారు. హరిదాసులు పాటలు పాడుతూ ఇల్లు తిరుగుతూ భిక్షాటన చేశారు. గంగిరెద్దుల ఆటలు అందరిని అలరించాయి. తమ ఇంటికి వ చ్చిన బసవన్నకు పూజలు నిర్వహించి ధాన్యం అం దజేశారు. పండుగ రోజు ఉదయం నుండి చిన్నా రులు,పెద్దలు అందరూ గాలిపటాలు ఎగరవేశారు.

బ్రాహ్మణపల్లిలో ముగ్గుల పోటీలు

- గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం





నవతెలంగాణ-దోమ

సంక్రాంతి పండుగ సందర్భంగా వ్యకాస అధ్వర్యంలో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య హాజరైనారు. ఆయన మాట్లాడుతూ..ఈ ముగ్గుల పోటీలు బాలికల్లో ప్రతిభను వెలికి తీయడానికి, ఇందులో ప్రతిభ కనబరిచిన అమ్మాయిలు ఈ స్ఫూర్తితో తమ చదువులలోనూ ప్రతిభ కనబరచాలని అలాంటి వారికి వ్యకాస ప్రోత్సహిస్తుందని అన్నారు. అనంతరం విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన సావిత్రి, మాధవి, కవిత ఎం.వెంకటయ్య, సర్పంచ్ జె.వెంకటయ్య అందజేశారు. వార్డ్‌మెంబర్ అమృతమ్మ సంఘం మండలాధ్యక్ష, కార్యదర్శులు సత్యయ్య, రఘురామ్, సిహెచ్.సత్యయ్య, శేఖర్, సాయిబాబు, ప్రభు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాలతో సందడి



నవతెలంగాణ-కోట్‌పల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో లక్ష్మీ కాంత్‌రెడ్డి, యువకులు రాచియాదవ్, హరివర్ధన్ రెడ్డి, సాయికుమార్, సతీష్ కుమార్, బాలాజీ రెడ్డి, ప్రజూత్ రెడ్డి, తదితరులు గాలి పటాలు ఎగరవేస్తూ సందడి చేశారు.

నిరుపయోగంగా ఉన్న గోదాంలో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగళూర్ గేట్ సమీపంలో మంగళవారం ఉదయం ప్లాస్టిక్ కుర్చీలు తయారు చేసే కంపెనీలో కుర్చీలు తయారీలో ఉపయోగించే ప్లాస్టిక్ అండ్ ఫోమ్ పార్టికల్స్ మెత్తటి పదార్థం నిల్వలు నిరుపయోగంగా ఉండటంతో అగ్ని ప్రమాదం జరిగింది. భారీ స్థాయిలో పొగలు రావడంతో చుట్టూ పక్కల వారు గమనించిన ఫైర్ ఆఫీస్‌కు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలు ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఫైర్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తెలిపారు. మంటలు ఆర్పిన వారిలో సిబ్బంది నరసింహ, ఫైర్ మన్, చంద్రశేఖర్ ఫైర్ మన్, జ్ఞానేశ్వర్ డ్రైవర్ ఆపరేటర్లు ఉన్నారు.

భార్యను దారుణంగా చంపిన భర్త

- వివాహేతర అనుమానంతో భార్య గొంతు కోసిన భర్త
- మొండెం, తల వేరు చేసిన వైనం
- మృతురాలికి ఇద్దరు సంతానం
- గతంలో భర్తపై వేధింపులు కేసు


ఫైల్ ఫోటో
మృతురాలు పుష్పలత


ఫైల్ ఫోటో
నిందితుడు విజయ్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

వివాహేతర సంబంధం అనుమానంతో భార్యను అత్యంత దారుణంగా భర్త హత్య చేసిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. పురాణపూల్ కు చెందిన పుష్పలత సికింద్రాబాద్‌కు చెందిన విజయ్ లు 2009 ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి గణేష్, బాలసరస్వతి ఇద్దరు సంతానం ఉన్నారు. పుష్పలతను పెండ్లి అయిన నుంచి భర్త అనుమానంతో వేధింపులకు గురిరిచేసేవాడు. భర్త విజయ్ వేధింపులు భరించలేక గతంలోనే మేడిపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. నిందితుడు విజయ్ గతంలో సికింద్రాబాద్, మల్కాజిగిరి వివిధ ప్రాంతాల్లో కుటుంబంతో నివాసం ఉండేవారు. ఇటీవల రెండు నెలల క్రితం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలోని జేఎన్ఎన్ యుఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం నిందితుడు అక్క ఇంటి వద్ద ఇంటిని శుభ్రం చేయడానికి తన భార్యను తీసుకువచ్చాడు. ఇదే అదునుగా భావించిన నిందితుడు విజయ్ చాకుతో భార్య గొంతు కోసి తల, మొండెంను వేరు చేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభమైన ఘటన శంకర్‌పల్లి మండలంలోని మేకాన్ గడ్డలో జరిగింది. మోకిలా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మత్తిని వయసు (55 -65)ఏండ్లు ఉంటాడని అంచన. మూడు రోజుల క్రితం మియఖాన్ గడ్డ దగ్గరలో వాహనం పై నుంచి కిందపడటంతో తలకి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అతను చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి వివరాలు.. ముఖము, చామన చాయా రంగు, తెల్ల గడ్డం మీసాలు, దుస్తువులు పచ్చ రంగు షర్ట్, బులుగు రంగు బనియన్, కాఫీ రంగు తో తెల్లటి రంగు డిజైన్ గళ్ళ లుంగీ దరించి ఉన్నాడు. మృతుడికి కుడి చేతిపైన బాలస్వామి అని పచ్చబొట్టుతో రాసి ఉంది. తొర్రి పళ్ళు (మూతికి ముందున్న పళ్ళు పోయినాయి). ఫొటో ఆధారంగా ఎవరికైనా సమాచారం తెలిస్తే, వెంటనే మోకిలా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. ఈ మేరకు మోకిలా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR. O.S.NO. 410 OF 2019.

Between:
Anuradha Narayanan .....Plaintiff
And
K.Manoj Reddy & another ... Defendants

To,
1.K.Manoj Reddy, S/o.K.Sai Reddy, aged about 57 years, Occ: Business, R/o.Dwarakamai Colony, Vanasthalipuram, Ranga Reddy District, T.S.
2. Thadakamalla Shiva Ram Prasad, S/o.Dr.T.Venkateshwarlu, aged about 44 years, Occ: Employee, R/o.HIG G-2, Block-I, Flat No.6, APHB Colony, Bagh Lingampally, Hyderabad-4, T.S. .....Defendants

Please take notice that the Plaintiff has filed the above suit against you, to declare her as owner and possessor of the suit schedule property, to declare the regd. sale deed vide document no.939/2005, Dated:18-02-2005 of SRO Hyderabad East as null and vide and not binding on her and also for perpetual injunction by restraining you and your representatives from interfering with the suit schedule property. The above suit is posted to 31-01-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 31-01-2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY
All that piece and parcel of the open plot marked as Plot No.529, (on the layout in Sy.Nos.120 to 127, 138 to 142, 155, 156 and 157), admeasuring an area of 267 Sq.yards, or 223.23 Sq.Mtrs, situated at Kuntloor Village, Ranga Reddy District and bounded by:
NORTH : Plot No.540,
SOUTH: 25' Wide Road,
EAST : Plot No.530,
WEST : Plot No.528.

(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiff.

NOTICE
IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B. NAGAR I.A.NO. 460 of 2020 IN O.S.NO. 286 of 2020

Between:
M/S Aarthi Constructions, a registered partnership firm, rep. by its Managing Partner Sri G.Bhuvaneshwar ... Petitioner/Plaintiff
AND
M.Sarat Chand and others. ... Respondents/Defendants

To
R5. Rock David Kommanapally, S/o Issac J.Kommanapally, Aged about 36 years, Occ: Service, R/o 67, Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad-34 And D.No. 88-2- 39, Douglas Gardens, NH-16 Road, Morampudi Jn, Rajahmundry, East Godavari Dist, Andhra Pradesh- 533 107.
R6. Issaiah J.Komannapally, S/o Issac J.Kommannapally, aged about 27 years, Occ: Service, R/o 67, Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad-34.
R11. Maganti Vajranath S/o late M.Krishna Murthy, aged about 57 years, Occ: Business, R/o H.No. 3-6-188/A, Hyderguda, Hyderabad.

That the above named petitioner/plaintiff filed the above application praying to grant ad interim orders against you and others and the said application is now posted to 31-01-2024 for your appearance. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

"BY THE ORDER OF THE COURT"
S.Madhusudhan Reddy
Advocate
H.No. 2-4-514, Plot No.2, Road No.4, New Nagole Colony, Hyderabad -500 102.
M : 9440724909

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ
- గాంధీ భవన్‌లో సికింద్రాబాద్, చేవెళ్ల, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల మైనార్టీ నాయకులతో సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పనిచేసి.. మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్, రోహన్ చౌదరితో కలిసి ఆమె సికింద్రాబాద్, చేవెళ్ల, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల మైనార్టీ నాయకుల సమావేశమయ్యారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పార్టీ బలాలు బలహీనతలు అంచనా వేసుకుని.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించే విధంగా పని చేయాలని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఎత్తుగడలు తిప్పి కొట్టి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా నాయకులు కృషి చేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో సరైన ఫలితాలు రాకపోవడంతో ఈ నియోజకవర్గాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిసారించింది. ఇందుకోసం ఆ పార్టీ వరుస సమీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

మెట్రో రైల్ ప్రాజెక్టు మంజూరులో జైపాల్ రెడ్డిది కీలకపాత్ర

- హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేయడంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కొనియాడారు. జైపాల్ రెడ్డి జయంతి సంద్భంగా మంగళవారం నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్‌లో ఆయన విగ్రహానికి మెట్రో ఎండీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్రో ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌కు ఆమోదం తెలిపినట్టు ఆయన గుర్తుచేశారు. మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్ నేతృత్వంలోని మంత్రులు జైపాల్ రెడ్డి, చిదంబరం, లాలూ ప్రసాద్ యాదవ్, హంసరాజ్ భరద్వాజ్‌లతో కూడిన జీఓఎంలో మెట్రో ప్రాజెక్టులకు స్టాండర్డ్ గేజ్ ఆవశ్యకతకు సంబంధించిన విషయాన్ని సూచించారని, ఆ విధంగా దేశంలో, హైదరాబాద్ మెట్రో రైల్ నిర్మాణంలో అది పాటించడం జరిగిందని.. ఇది జైపాల్ రెడ్డికే దక్కుతుందని మెట్రో ఎండీ గుర్తుచేశారు.

ఆ తర్వాతే దేశంలోని మెట్రో రైల్ సిస్టమ్స్‌లో స్టాండర్డ్ గేజ్(4'8") అందుబాటులోకి వచ్చిందని, ఇది ఇతర మెట్రో రైలు ప్రాజెక్టులను ఫలవంతం చేయడానికి పునాది వేసిందని మెట్రో ఎండీ పేర్కొన్నారు.

గాలిపటం ఎగురవేస్తుండగా కరెంట్ షాక్ తగిలి బాలుడు మృతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

గాలిపటం ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి బాలుడు అక్కడికక్కడే మృతి చెం దిన సంఘటన మంగళవారం మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన లక్ష్మీ వివేక్ (12)అనే బాలు డు మంగళవారం మధ్యాహ్నం ఇంటి పైన పతంగులు ఎగర వేస్తు న్నాడు. అయితే కరెంటు వైర్లకు మాంజా తగలడంతో ఒక్కసారిగా బాలుడు కరెంట్ షాక్ తగిలి కుప్పకూలి పోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే బాలు డు మృతి చెందాడు. పండుగ రోజు బాలుడు మృతి చెందడంతో తల్లిదం డ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం విషాదం ఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు 20 వరకు గడువు పెంపు

- హైదరాబాద్ రంగారెడ్డి సమన్వయ అధికారిని డాక్టర్ శారద వెంకటేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సాంఘీక సం క్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గౌలిదొడ్డి (గర్ల్స్), గౌలిదొడ్డి (బాయ్స్), చిలుకూరు, షేక్ పే ట్, నార్సింగి, వికారాబాద్ (సీఓఈ)ల్లో 2024-25 సం వత్సరానికి గాను ఇంటర్ అడ్మి షన్స్‌కు నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు ఈ నెల 20వ తేది వరకు గడువు పెంచారని ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకొని 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్, రంగారెడ్డి ప్రాం తీయ సమన్వయాధికారి డా. శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపా రు. సీఓఈలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమాశంలో ఆమె మాట్లాడుతూ..సంక్షేమ గురుకులాల సంస్థ సీఓఈ సెట్ 2024-25కి సంబం ధించిన నోటిఫికేషన్ విడుదల చేయగా గతంలో ఈనెల 15 వతేదీ వరకు గడువు తేదీ ఉండగా దాన్ని 20వ తేదీ వరకు పెంచా రని అర్హులైన విద్యార్థులు 20.01.2024లి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఓఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన వారికి అకడమిక్ బోధనతోపాటు ఐఐటి, నీట్ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని అభ్యర్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవవలసి ఉంటుంది. ఈ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా సీట్ల కేటా యింపు ఉంటుందని తెలిపారు. గ్రామంలో చుట్టుపక్కల ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ సమాచారాన్ని అందజేసి వారిని ఈ ఎంట్రన్స్ పరీక్షకు అప్లై చేసుకునేలా ప్రోత్సహించి వారి విద్యాభి వృద్ధికి తోడ్పడాలని కోరారు.

సంక్రాంతి ముగ్గులు






IN THE COURT OF THE M.A.C.T-CUM- XXVII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT : SECUNDERABAD O.P.No. 450 of 2021

Between :
S.Laxmi ......Petitioner
And
N.Venkataiah & others ......Respondents

Petition presented on Petition filed on Notice issued on
To.
2. Marla Divakar S/o Ramana Rao, Aged about : Major, occ: owner of DCM Br.No.TS-12-UB-0542. H.No.5-10, Mothi Nagar, Suraram Colony, IDA Jeedimetla, Quthubullapur, Medchal-M.Giri, Telangana-500055.

NOTICE
Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation, and the same is posted for your appearance on 1-02-2024.
You are advised to appear on **1-02-2024 at 10.30 a.m.** before the said court either in person or through an Advocate failing which, the case will be decided ex party.

(BY THE ORDER OF THE COURT)
E.BALA KRISHNA,
V. SHANTHI
K.PRASHANTHI
Advocates
H. No.5-12-186-/8, Mangapuram, H.B. Colony, Moula Ali, Hyderabad – 40
M.No.9849124065
Counsel for Petitioner

NOTICE
IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT:: L.B.NAGAR. O.S.No. 286 OF 2020

BETWEEN:
M/S Aarthi Constructions, a registered partnership firm, rep. by its Managing Partner Sri G.Bhuvaneshwar .....PLAINTIFF
AND
M.Sarat Chand and others. ...DEFENDANTS

To
D4. Sudarshan J.Kommanapally, S/o Issac J.Kommanapally, Aged about 38 years, Occ: Service, R/o 67, Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad-34.
D5. Rock David Kommanapally, S/o Issac J.Kommanapally, Aged about 36 years, Occ: Service, R/o 67, Sagar Society, Road No.2, Banjara Hills, Hyderabad-34 And D.No. 88-2-39, Douglas Gardens, NH-16 Road, Morampudi Jn, Rajahmundry, East Godavari Dist, Andhra Pradesh- 533 107.
D11. Maganti Vajranath S/o late M.Krishna Murthy, aged about 57 years, Occ: Business, R/o H.No. 3-6-188/A, Hyderguda, Hyderabad.

That the above named plaintiff filed the above suit for recovery of amount against you and others and the said suit is now posted to 31-01-2024 for your appearance. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

"BY THE ORDER OF THE COURT"
S.Madhusudhan Reddy
Advocate
H.No. 2-4-514, Plot No.2, Road No.4, New Nagole Colony, Hyderabad -500 102.
M : 9440724909

IN THE COURT OF THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-I, HYDERABAD DISTRICT AT: Hyderabad CC.No. 472 OF 2023

Between:
Sontam Venkateswara Reddy .....Complainant
AND
Sree Laxmi Developers Rep by Sri. Thaneeru Kiran Kumar .....Opposite Party

To
(Opposite Parties NO.1 and 2)
1. Sree Laxmi Developers Rep by Sri. Thaneeru Kiran Kumar, Office at: Plot No. 122, Near V.M. Metro Station, Narasimhapuri Colony, Saroornagar, Kothapet, Hyderabad-500035.
2. Thaneeru Kiran Kumar, S/o. Thaneeru Sathaiah, R/o. flat no. 301, Vu tech Crest Apartment, Road No 5, Vivekananda nagar, Sahara Road, Beside Apollo pharmacy line, LB Nagar Telangana- 500068
And also
H.No; 2-4-419, Plot No: 71, 6/A, New Nagol colony, LB nagar, Telangana-500068.

Please take notice that, the above complainant filed against you under SECTION 35(1) (a) OF THE CONSUMER PROTECTION ACT-2019 and the said case is posted to 02-02-2024 for your appearance. Hence, you shall appear before the above said court on **02-02-2024 at 10-30 AM** either in person or through your counsel, otherwise the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
YARA.RAMESH
A.PARSHURAM
G.KISHOR
M.LAXMAN
ADVOCATES
Ph: 8885600483
Off: Flat No- 408, 6th Floor, M/s Shobha Pavani Apartment , "A" block Door No. 1-9-1114 to 1117, Opp Andhra Mahila Sabha Hospital, Vidhya Nagar, Hyderabad - 500044

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: MALKAJGIRI, TELANGANA STATE O.S.NO. 206 OF 2023

Smt. PISUPATI LAKSHMI PRASANNA AND ANOTHER .....PLAINTIFFS
AND
THE MANDAL REVENUE OFFICER, Malkajgiri Mandal and ANOTHER ...DEFENDANTS

To
All concerned

Take notice that the above named plaintiffs have instituted the above suit against you for Declaration to declare that the plaintiffs are the only surviving legal heirs of LATE PISUPATI CHIDAMBARA SASTRY who died intestate on 26-06-2007 and are entitled to the (A) and (B) schedule properties i.e. A) House bearing Door No.258/1, Plot No.21 in Survey No.39, admeasuring 270 sq. yards or equivalent to 254 sq. meters situated at Bandlaguda Village, Nagole Panchayat, Hyderabad East, Ranga Reddy District, now known as Anand Nagar, Bandlaguda, Medchal-Malkajgiri District, and bounded as **NORTH**: 25 Feet wide Road, **SOUTH**: Mrs. Abeeda Ahmed's Plot No.100, **EAST**: 30 Feet wide Road, **WEST**: Mrs. Saileela's Plot No.46 and (B) HIG-II House No.220, MC Door No.76-1-1, HIG-II 220, admeasuring 222.44 square yards and plinth area 690.00 Sft., covered under Sy.No.62 situated at APHB Colony, Bhavanipuram, Vijayawada, Krishna District, A.P., and bounded as **NORTH**: HIG-II House No.221, **SOUTH**: HIG-II House No.219, **EAST**: HIG-II House No.227, **WEST**: 30'-0 Wide Road by way of intestate succession. You are hereby summoned to appear before this Hon'ble court in person on the **06.02.2024, at 10.30** AM. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By order of the Court//
CH. SUDHEER KUMAR
ADVOCATE
Flat No.401, Devikrupa Enclave, Street No.1, MJ Colony, Moula-ali, Hyderabad-40.
Cell: +91 9246882929

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL. METROPOLITAN MAGISTRATE, AT HAYATH NAGAR O.S.No. 14 of 2024

Between:
1. M. Rathamma, W/o. Late M. Narsimha @ Venkata Narsimha, Aged about 38 years, Occ: Household, R/o. Plot No. 273, FCI Colony, Near St Ann's School, Vanasthalipuram, Ranga Reddy District.
2. M. Vinay, S/o. Late M. Narsimha @ Venkata Narsimha, Aged about 23 years, Occ: Business, R/o. Plot No. 273, FCI Colony, Near St Ann's School, Vanasthalipuram, Ranga Reddy District.
3. M. Kavya, D/o. Late M. Narsimha @ Venkata Narsimha, Aged about 21 years, Occ: Student, R/o. Plot No. 273, FCI Colony, Near St Ann's School, Vanasthalipuram, Ranga Reddy District. .....Plaintiffs
And
1. The Tahsildar/The Mandal Revenue Officer, Abdullapurmet Mandal, Ranga Reddy District.
2. The Tahsildar/The Mandal Revenue Officer, Saroornagar Mandal, Ranga Reddy District.
3. All concerned .....Defendants

Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Sri M. Narsimha @ Venkata Narsimha, who died on 01-07-2023 in respect of the suit schedule property "A" property i.e. Open Land bearing Plot No. 8 Northern Part, admeasuring 121.3 Sq. Yards or 101.41 Sq. Mtrs, in Survey No. 151 and 154, Situated at Kuntloor Village, Hayathnagar Revenue Mandal (Presently Abdullapurmet Mandal), Ranga Reddy District, under Kuntloor Grampanchayat, and suit schedule "B" property i.e. House bearing No. 8-6-52/V/102NP over Plot No. 102 North Part, admeasuring 122 Sq. Yards or 102 Sq. Mtrs, in Survey No. 57 (Part), Under Ward No. 8, Block No. 6, Situated at Venkata Ramana Colony of Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Under G.H.M.C., L.B. Nagar Circle and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on **13-02-2024 at 10.30 AM**, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

//By Order of the court//
M/s. GURRAM VENKAT RAMANA J. Suguna, K. Chowdeshwari,
Advocate & Associates
Phone No. 9912563725
Office: Plot No. 245, Nagarjuna Colony, Hasthinapuram, Hyderabad.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- కబడ్డీ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

సంక్రాంతి సందర్భంగా కోడంగల్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సోమ, మంగళవారాలలో రెండు రోజులు యువతకు కబడ్డీ పోటీలు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వ హించారు, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి, మొదటిరోజు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండి. యూసుఫ్, పిఎసిఎస్ చైర్మన్ కట కం శివకుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, సర్పంచ్ రమేష్ రెడ్డి, సర్పంచ్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. రెండవ రోజు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణితో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి ప్రారంభించారు, హోరా హోరీగా జట్లు తలపడ్డాయి, విజేతలకు మొదటి బహుమతి రూ.50,000, రెండవ బహుమతి రూ.30,000, మూడవ బహుమతి రూ.20,000, నాలుగవ బహుమతి రూ.10,000, గెలిచిన జట్లకు అందజేయనున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | జనవరి 17, 2024 | www.navatelangana.com



మాజీ కేంద్రమంత్రి, సీనియర్ నాయకులు దివంగత జైపాల్ రెడ్డి 82 జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో ఆయన విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులు అర్పించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు కె కేశవ్ రావు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

ఏఈ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయంజాల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు కొన్ని ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏరియా ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 10:00 నుండి 12 గంటల వరకు కురుమలగూడ గ్రామం, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాలు, మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నాదర్గుల్ ఇండస్ట్రియల్ ఏరియాలో, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు కరెంట్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తాం



- 90కిపైగా కార్యక్రమాలు
- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా నిర్వహిస్తామని సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా తెలిపారు. మంగళవారం అశోక్‌నగర్‌లోని టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. వర్ధంతి ఘనంగా నిర్వహించేదుకు ఇప్పటికే ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించామన్నారు. ఈ నెల 18న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ జిల్లా పరిధిలోగల 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో, డివిజన్ల వారీగా ఎన్.టి.ఆర్. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణలు, పలు సమాజ సేవ కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దాదాపు 90కి పైగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఎన్.టి.ఆర్ ఘాట్ వద్ద నివాళ్లర్పిస్తామన్నారు. 9:30గంటలకు రసూల్ పురలో ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ, 10గంటలకు జిల్లాపార్టీ కార్యాలయంలో నివాళి అర్పిస్తామని, 10:30 గంటలకు అశోక్‌నగర్ చౌరస్తాతోపాటు వివిధ ప్రాంతాలల్లో నివాళి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. 11గంటలకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తమ శాయశక్తుల కృషి చేయాలని సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, శ్రీపతి సతీష్, శ్రీనివాస్ నాయుడు, యాదగిరిరావు, భవాని శ్రీనివాస్, ఎస్.ప్రకాష్, వెంకటేష్ చౌదరి, సత్యనారాయణ, భాను ప్రకాష్, కిరణ్, యాదగిరి, మహ్మద్ సలీం., తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-హయత్ నగర్

ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వినాయక నగర్ కాలనీలో శ్యామల లక్ష్మి, వెంకట్ రెడ్డి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ నెల 15న భార్యా భర్తలు ఇద్దరు కలిసి వారి ద్విచక్ర వాహనంపై హయత్ నగర్ నుండి వారి ఇంటికి(పెద్ద అంబర్‌పేట) వెళ్తుండగా..సంగం హోటల్ వద్దకు రాగానే ఓ గుర్తు తెలియని పాదచారుడు రోడ్డు దాటుతున్న క్రమంలో అతన్ని తప్పించబోయి డివైడర్‌ను ఢీ కొట్టారు. దీంతో వెంకట్ రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వెంకట్ రెడ్డిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కన్నుల పండువగా స్వామివారి కల్యాణోత్సవం



తెలంగాణ - సంతోష్ నగర్

ఓల్డ్ మలక్‌పేట్ మున్సిపల్ కాలనీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఉమా రెడ్డి, ఆలయ ఈవో జోషి మార్తాండ రావు సమక్షంలో నిర్వహించారు. పందిట్లో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి..భక్తుల సమక్షంలో ఆలయ పూజారులు శ్రీనివాస చార్యులు, రామాచారిలు కళ్యాణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ దేవాలయం ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ చౌకి రవికుమార్, మదన్ రెడ్డి, లీగల్ చందు, భావన ,రజిని, లావణ్య, ఉషా గోపాలరావు, ఆలయ ట్రస్ట్ ఉమారెడ్డి, ఈవో మార్తాండరావులు పాల్గొన్నారు.



శ్రీ కృష్ణ ఆలయంలో గోదాదేవి కళ్యాణం

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలోని శ్రీ కృష్ణ దేవాలయంలో సంక్రాతి పండుగ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు డి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంత్సరం గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల పండువగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కల్యాణలక్ష్మి, కృష్ణమూర్తి, బాదం రవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

- రాత్రికి రాత్రే ప్రభుత్వ భూముల్లో మట్టి, ఇండ్ల నిర్మాణం
- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

ప్రభుత్వ భూములు హాంఫట్



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను, ఎఫ్ టీఎల్ చెరువుల శిఖం భూములను కొందరు భూ కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు రాత్రికి రాత్రే చెరువుల్లో మట్టి పోసి నిర్మాణాలు, ప్లాట్లు తయారు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మరి కొందరు రియాల్టర్లు ప్రభుత్వ భూములను సైతం అక్రమంగా ఆక్రమించుకొని వెంచర్లు చేసి, అమ్ముకొని రూ.కోట్లు గడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కోట్లాది రూపాయాలు విలువ చేసే ప్రభుత్వ భూములను, బాలాపూర్ పెద్ద చెరువు, మల్లాపూర్ సుద్దమోని కుంట, జల్‌పల్లి పెద్ద చెరువు మామిడి పల్లి ప్రభుత్వ భూములను, అల్మాస్ గూడ ఎఫ్ టీ ఎల్ చెరువుల భూములను స్వాధీనం చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ఈ భూముల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టి రూ.కోట్లు గడిస్తున్నా.. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి.

పూర్వ కాలం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా చెరువులు, కుంటలు, బావులు నీటితో కళకళలాడుతూ ఉండేవి. దీంతో ప్రజలకు తాగు నీరు, సాగునీటికి ఇబ్బందులు ఉండేవి కావు. కానీ కాల క్రమేణా భూములకు రేట్లు పెరుగడంతో చెరువులు, కుంటల తోపాటు నాళాలు, ప్రభుత్వ భూములను కొందరు భూ కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రూ. కోట్లు గడిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు చేతి వాటంతో లంచాలకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

తూతూమంత్రంగా కూల్చి వేతలు...

ప్రభుత్వ భూములను కొందరు కబ్జాదారులు, రియాల్లర్లు అక్రమంగా ఆక్రమించుకొని వెంచర్లు చేస్తూ, ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారనే విషయాన్ని స్థానిక ప్రజలు ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఫిర్యాదుల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడం, కొన్నింటిని తూతూమంత్రంగా కూల్చి వేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.



కేసులు నమోదు చేశాం.. నోటీసులు ఇచ్చాం..

బాలాపూర్ మండలంలోని ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, ఎఫ్‌టీఎల్ శిఖం భూములను ఆక్రమించుకున్న వారిపై కేసులు నమోదు చేశాం. అంతేకాదు నోటీసులు కూడా ఇచ్చాం. ఎన్నో అక్రమ ఇండ్ల నిర్మాణాలను కూల్చివేశాం. భూ కబ్జాదారులు ఎంతటివారైనా సరే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

- బాలాపూర్ మండల తహశీల్దార్ మాధవి రెడ్డి







కబడ్డీ పోటీలకు బడంగ్‌పేట్ విద్యార్థిని ఎంపిక



ప్రధానోపాధ్యాయులు అర్జున్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడంగ్‌పేటకు చెందిన డాకూరి పార్వతి లక్ష్మి(9వ తరగతి) అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అర్జున్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత నెలలో కీసరలో జరిగిన పాత రంగారెడ్డి జిల్లా కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు డాకూరి పార్వతి లక్ష్మి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పార్వతి లక్ష్మి 14 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో ఆమె పాల్గొన్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి పోటీలు జనగాం జిల్లా ధర్మకాంచ బాలుర పాఠశాలలో ఈ నెల 16 17 18 తేదీల్లో జరగనున్నాయని తెలిపారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

సంతోష్ నగర్

ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ - సంతోష్ నగర్

సంతోష్ నగర్ డివిజన్ డీఆర్డీఎల్ రోడ్డు సాయిబాబా ఆలయం వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళ వారం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహా నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ వి. సత్యనారాయణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి 12 గంటల తర్వాత డీసీఎంలకు సిటీలో అనుమతి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేనిది నగరంలో ఎంట్రీ కావద్దన్నారు.లోడ్ బండ్లు, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు. రోడ్డుపైనే ఇరువైపులా వాహనాలను నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులను కలిగిస్తు న్నారని, అదే విధంగా ఇసుక, కంకర బండ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. దీనిపై కూడా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్టయితే వాహన యజమానికి మోటర్ వెహికల్ యాక్ట్ 129(2) రూ.2వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. లైసెన్స్, ఎలిమెంట్, సీట్ బెల్ట్ 10 ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, వాహన యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ ఏఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ మానవి
www.navatelangana.com



మణిపూర్‌లోని పాఠశాలకు వెళితే మన దగ్గరిలా కేవలం సాధారణ పాఠాలు మాత్రమే వినబడవు. ఉకులేల్ నుండి వచ్చే మధురమైన సంగీతం, పిల్లల శ్రావ్యమైన స్వరాలతో ప్రతిధ్వనించే అందమైన వాతావరణం మనల్ని మంత్ర ముగ్దులను చేస్తుంది. అద్భుతమైన సంగీతం కిండర్ గార్టెన్‌ను ఊహించని వేదికగా మారుస్తుంది. నిత్యం 30 మంది పిల్లల బృందం వేదికపై ప్రదర్శన ఇస్తూ ఆ సంగీత పాఠశాల తన ప్రత్యేకతను చాటుకుంటుంది. ప్రస్తుతం ఈ కిండర్ గార్టెన్ కచేరీలు 'బ్లోయిన్ ఇన్ ది విండ్' వంటి అంతర్జాతీయ హిట్‌ల కంటే మించి విస్తరించి ఉన్నాయి.

సంగీతం.. జ్ఞాపకశక్తికి పదును పెడుతుంది

నేర్చుకోవడానికి ఓ సాధనం

పామ్‌షోన్ ఇది సంగీత పాఠశాల అనే అపోహను తొలగించారు. 'మేము విద్యార్థులకు అభ్యాస పాఠ్యాంశాల్లో భాగంగా సంగీతాన్ని అందించే కిండర్ గార్టెన్ పాఠశాల ఇది' అంటున్నారు ఆమె. ఈ వెంచర్ స్థాపించక ముందు ఆమెకు రెండు దశాబ్దాల బోధనా అనుభవం ఉంది. ఆ అనుభవంతోనే 2009లో దీన్ని స్థాపించారు. కిండర్ గార్టెన్ కేవలం వర్ణమాలను మాత్రమే నేర్పించదు. ఇక్కడ సంగీతం ప్రారంభ విద్యలోనే కలిసిపోతుంది. 'బోధనలో నా అనుభవం నాకు నేర్పిన ఒక ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, నేర్చుకోవడానికి ఒక సాధనంగా సంగీతం తన ప్రత్యేకతను చాటుకుంది. సంగీతం పిల్లలు ఏదైనా వేగంగా నేర్చుకోవడానికి, వారి జ్ఞాపకశక్తికి పదును పెట్టడానికి సహాయపడుతుంది. ఇది మరింత సృజనాత్మకంగా, నిష్ణాతులుగా తయారు కావడానికి వారికి సహాయపడుతుంది' అని పామ్‌షోన్ చెప్పారు. 2009 నాటికి వారి పట్టణంలో ఒక్క కిండర్ గార్టెన్ కూడా లేదు. ఇదే పామ్‌షోన్‌కు తన సొంత వెంచర్‌ను ప్రారంభించి, తన అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి సరైన అవకాశాన్ని అందించింది. సంగీత విద్యా నైపుణ్యం, ప్రత్యేకించి ఉకులేలేతో ఆమెకున్న అనుబంధం పాఠ్యాంశాల్లో దాని చేరికను ప్రేరేపించింది.

ఉకులేలే ఏబీసీలు

సంగీత తరగతులకు డబ్బు ఖర్చు పెట్టే విషయంలో మొదట్లో పామ్‌షోన్ తల్లిదండ్రుల నుండి వ్యతిరేకత ఎదుర్కొన్నారు. అయినా ఆమె ఎంతో పట్టుదలతో ఉన్నారు. విద్యార్థులు మెరుగైన సాఫ్ట్ స్కిల్స్, చదువులో కూడా చురుగ్గా ఉండడం, కొత్త విషయాలు నేర్చుకోవడంపై సానుకూల ప్రభావం పిల్లల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా ఉకులేలే వాయించే కళ టీనేజ్ పిల్లలకు ఒక పరివర్తన ప్రయాణంగా మారింది. కిండర్ గార్టెన్‌లోని సంగీత ఉపాధ్యాయురాలైన ఖంథింగ్ షిమ్రే ప్రారంభంలో ఉకులేల్స్‌ను కొత్త విద్యార్థులకు నేర్పించే విషయంలో కొన్ని సవాళ్లు ఎదుర్కొన్నారు. 'వారు వాయిద్యాన్ని వాయించడం అలవాటు చేసుకోవడానికి రెండు నుండి మూడు నెలలు పడుతుంది. ఆ తర్వాత ఎంతో నైపుణ్యంగా ప్రదర్శించగలరు. వారిలో కొందరు పిల్లలకు చాలా అధునాతనమైన ట్యూన్ ఇచ్చినా అద్భుతంగా వాయించగలుగుతున్నారు' అని ఆమె వివరించారు.

సోషల్ మీడియా ద్వారా...

జూలై 2022లో సోషల్ మీడియాలో ఒక వీడియో ద్వారా స్పాట్‌లైట్ పామ్ కిండర్ గార్టెన్ గురించి ఈ ప్రపంచానికి తెలిసింది. 'మంగనుయిషోన్ (నాట్ యంగ్ ఫరెవర్)' అనే పాటలను పిల్లలు ప్రదర్శించారు. వాస్తవానికి పద్మశ్రీ గ్రహీత రెవ్బెన్ మషాంగ్వా ఈ పాట పాడారు. ఇందులో నింషింఫీ ముయివా కూడా ఉన్నారు. అప్పటి నుండి వారి సంగీత ప్రయాణం వివిధ వేదికలను అలంకరించింది. ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. హూపింగ్, బౌన్స్ పిల్లలతో కలిసి పాడుతున్నప్పుడు ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. అలాగే ఈ పాఠశాలకు చెందిన ఓ విద్యార్థి 2019లో 10 ఏండ్ల వయసులో S Horyaowon Pheirei "Sansa's Got Talent" ని గెలుచుకోవడంతో స్థానికంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇది వీరికి మరెన్నో అవకాశాలు కల్పిస్తుంది. బోధనా సిబ్బంది వల్లనే పామ్‌షోన్ ప్రధానంగా స్థానిక పాటలను బోధించడంపై దృష్టి సారిస్తారు. పిల్లలు వాటిని నేర్చుకోవడం సులభం అని ఆమె నమ్ముతున్నారు. 'మాంగనుయిషాన్', ఫెదర్‌హెడ్స్ హిట్ పాట 'ఇహావో థాట్' వంటి వారి ఇష్టమైన ప్రదర్శనలు యువతతో పాటు పాత తరాలకు స్ఫూర్తినిచ్చే సందేశాలను కలిగి ఉన్నాయని ఆమె అన్నారు. కిండర్ గార్టెన్ ఇటీవల 'ఇహావో థాట్' అనే కవర్ వీడియోను విడుదల చేసింది. పాట ఎంపికల గురించి అడిగితే 'మేము ఈవెంట్‌లలో ప్రదర్శన ఇస్తునపుడు సాధారణంగా నిర్వాహకులు మమ్మల్ని కొన్ని పాటలు పాడమని కోరుకుంటారు. వాటితో పాటు మేము ఇతర ప్రసిద్ధ పాటలతో పాటు సందేశాలను ఇచ్చే పాటలను కూడా పాడతాము. సంగీతం, అధ్యయనాల మధ్య సున్నితమైన సమతుల్యతను కొనసాగిస్తున్న ఆమె ఇది కేవలం తన బోధనా సిబ్బంది వల్లనే సాధ్యమయిందని సగర్వంగా చెబుతున్నారు.

సంగీతం కూడా...

'మా సంగీత తరగతులు మిగిలిన క్లాసులు పూర్తయిన తర్వాత నిర్వహిస్తాము. కాబట్టి సాధారణ తరగతులకు అంతరాయం ఉండదు. మేము విద్యార్థులను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాం. తద్వారా వారు సంగీతంతో పాటు విద్యావిషయాలలో కూడా పురోగతి సాధిస్తారు' అని ఆమె చెప్పారు. పామ్‌షోన్ సంప్రదాయ మార్గాలకు మించి విద్యార్థుల పరిధులను విస్తృతం చేయాలని భావిస్తున్నారు. 'ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే మంచిగా బతకగలం అని నేటికీ చాలా మంది భావిస్తున్నారు. అవి రాకపోతే ఇక జీవితమే లేనట్టు బాధపడుతున్నారు. కానీ జీవితంలో ఇతర మార్గాలు ఉన్నాయని, సంగీతం కూడా అందులో ఒకటి అని విద్యార్థులకు తెలియజేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము' అని ఆమె అంటున్నారు.






శరీరంలో విటమిన్లు, సూక్ష్మ పోషకాలు తగ్గడం వల్ల రక్త హీనత ఏర్పడుతుంది. రక్తం తగ్గితే నీరసం ఆవహిస్తుంది. నిస్త్రాణంగా ఉంటుంది. ఏ పనీ చేయబుద్ది కాదు. పిల్లలు, మహిళల్లో రక్తహీనత ఎక్కువ. రక్తహీనత రాకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఒకవేళ ఇప్పటికే రక్తహీనతతో బాధపడుతుంటే కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరి..!

రక్తహీనత బాధ పడుతుంటే...?

- రోజూ దానిమ్మ రసం తీసుకోవాలి.
- జున్ను నుంచి బీ-12 లభిస్తుంది. పాలు, పన్నీరు, పాల ఉత్పత్తులు, ముడి బియ్యం వాడాలి.
- రక్తహీనత ఎక్కువగా ఉండేవాళ్లు.. పాలకూరతో జ్యూస్ చేసుకుని తాగితే మంచి ఫలితం ఉంటుంది.
- బీట్‌రూట్ క్యారట్ ఉసిరి కలిపి జ్యూస్ చేసుకుని ఉదయాన్నే తాగితే ఐరన్ పుష్కలంగా వస్తుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటే రక్తహీనత రాదు..
- గుప్పెడు కరివేపాకును దంచి మజ్జిగలో వేసుకుని తాగితే మంచిది.
- ప్రతిరోజూ మధ్యాహ్నం పూట తోటకూర, పాలకూర, గోంగూర వంటి ఆకుకూరలు ఏదో ఒకటి తినేలా చూసుకోవాలి. వారంలో ఆరురోజులు ఆకు కూరలు తినాలనే నిబంధన తప్పని సరిగా పెట్టుకోవాలి.

ఇలాంటివన్నీ పాటిస్తే రక్తహీనత సమస్య దరిచేరదు.



తమ్మినేనికి తీవ్ర అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

తెలిసి సీపీఐ (ఎం) శ్రేణులతో పాటు వివిధ పార్టీల నేతలు ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తమ్మినేనిని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులతో పాటు పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితులను సమీక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసిన వారిలో ఎస్.వీరయ్య, జి.నాగయ్య, చుక్కరాములు, టి. సాగర్, పాలడుగు భాస్కర్, డిజి నరసింహారావు, పి.ప్రభాకర్, జాన్ వెస్లీ, ఎండీ అబ్బాస్, భూపాల్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు కూడా తమ్మినేనిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆస్పత్రిలో తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని గురించి డాక్టర్లతో సంప్రదించి వైద్యాన్ని అందించడానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నరసింహారావు, పి.ప్రభాకర్ అందుబాటులో ఉంటూ కో ఆర్డినేట్ చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ ఆస్పత్రికి రావొద్దని, అధైర్యపడొద్దని పార్టీ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఐసీయూలో ఉన్నందున ఆస్పత్రికి ఎవరూ రావొద్దని డాక్టర్లు తెలియజేశారు.

న్యాయమూర్తులందరూ సమానమేనా?

- కొన్ని కేసులు ఒక జడ్జి ముందుకే ఎందుకు వెళుతున్నాయి?
- సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకుర్ సూటి ప్రశ్న

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు రిజిస్ట్రీ చేపడుతున్న కేసుల లిస్టింగ్, బదిలీలపై అనేకమంది న్యాయ నిపుణులు, పౌరులు ప్రశ్నలు లేవనెత్తుతున్న విషయం తెలిసిందే. తాజాగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకుర్ కూడా వారితో గొంతు కలిపారు. న్యాయమూర్తులందరూ సమానమే అయినప్పుడు కొన్ని కేసులను ఒకే న్యాయమూర్తి వద్దకు ఎందుకు పంపుతున్నారని ఆయన ప్రశ్నించారు. భోపాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సుప్రీంకోర్టుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు.

సుప్రీంకోర్టు రోస్టర్ విధానం పైన అడిగిన ప్రశ్నలకు జస్టిస్ లోకుర్ బదులిస్తూ కొన్ని సున్నితమైన కేసులు ఒకే న్యాయమూర్తి లేదా కొందరు న్యాయమూర్తుల వద్దకే వెళుతున్నాయని, అందుకు కొన్ని కారణాలు ఉన్నాయని చెప్పారు. న్యాయమూర్తులందరూ సమానమే అయినప్పుడు ఇలా ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. రోస్టర్ పద్ధతిపై చెలరేగిన వివాదం గురించి 2018లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన నలుగురు న్యాయమూర్తులలో జస్టిస్ లోకుర్ ఒకరు. కొన్ని కేసులను ఒకే న్యాయమూర్తి వద్దకు పంపడం సమస్యలకు దారితీస్తోందని, దురదృష్టవశాత్తూ ఆ విధానం ఇంకా కొనసాగుతోందని ఆయన చెప్పారు. రోస్టర్ అధిపతి అయిన ప్రధాన న్యాయమూర్తి ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

రోస్టర్ విధానంపై లోతుర్ ఒక్కరే గొంతు విప్పడం లేదు. గత సంవత్సరం డిసెంబరులో సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కేసులను ఎలా లిస్ట్ చేస్తున్నారని అందులో ప్రశ్నించారు. దవే తన లేఖలో అనేక రాజ్యాంగ నిబంధనలను, నియమాలను ప్రస్తావించారు. మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన రాజ్యాంగం పనితీరు వంటి సున్నితమైన అంశాలలో నిబంధనలకు తిలోదకాలు ఇస్తున్నారని విమర్శించారు. 'మొదటి కోరం అందుబాటులో ఉన్నప్పటికీ రెండో కోరం నేతృత్వంలోని బెంచ్‌లకు కేసులు లిస్ట్ చేస్తున్నారు. 2, 4, 6, 7 నెంబరు కోర్టుల ముందు లిస్ట్ అయిన కేసులను వేరే బెంచ్‌లకు బదలాయించడం నిబంధనలకు విరుద్ధమే. ఈ విషయంలో నియమ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. అయితే మొదటి కోరం సీనియారిటీని విస్మరిస్తున్నారు' అని ఆ లేఖలో దవే ఎత్తిచూపారు.

మరో సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కూడా సుప్రీం రిజిస్ట్రీకి లేఖ రాస్తూ జస్టిస్ బేలా ఎం త్రివేదీకి పక్షపాతంతో కేసులు కేటాయించిన వైనాన్ని ప్రస్తావించారు. నాలుగు నెలల కాలంలో రాజకీయంగా సున్నితమైన ఎనిమిది కేసులను ఒకే న్యాయమూర్తికి పంపారని గుర్తు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన కేసులు జస్టిస్ త్రివేది ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు.

అది మోడీ రాజకీయ కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 22న జరిగే రామ మందిర ప్రారంభోత్సవాన్ని నరేంద్ర మోడీ రాజకీయ కార్యక్రమంగా మార్చేశారు. అందుకే ఈ కార్యక్రమానికి తాను వెళ్లడం లేదని మా పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు' అని రాహుల్ నాగాలాండ్‌లోని చిచామాలో చెప్పారు. తాము అన్ని మతాలను, వాటి విశ్వాసాలను గౌరవిస్తామని తెలిపారు. అయోధ్యలో జరిగే కార్యక్రమం గురించి హిందూ మత పెద్దలు కూడా తమ అభిప్రాయాలు తెలియజేశారంటూ పరోక్షంగా శంకరాచార్యుల వ్యాఖ్యలను ప్రస్తావించారు. రాముడి కేంద్రంగా సాగాల్సిన వేడుక ప్రధాని చుట్టూ తిరగడం తమకు కష్టంగా ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానీ, భాగస్వామ్య పక్షాల వారు కూడా అయోధ్య కార్యక్రమానికి హాజరవ్వాలని అనుకుంటే వెళ్లవచ్చునని చెప్పారు.

'ఆయన మతాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటారు. మతంతో సంబంధాలు కొనసాగించాలని కోరుకునే వారు దాని నుంచి ప్రయోజనం పొందాలని భావిస్తారు. దానిపై నాకేమీ ఆసక్తి లేదు. నేను మత సిద్ధాంతాల ఆధారంగా జీవించేందుకు ప్రయత్నిస్తాను. నేను ప్రజలతో మంచిగా ప్రవర్తిస్తాను. వారిని గౌరవిస్తాను. ఎవరైనా నాకు ఏమైనా చెప్పాలని అనుకుంటే అహంకారం ప్రదర్శించను. వారు చెప్పేది వింటాను. విద్వేషాలు వ్యాపింపజేయను. నాకు సంబంధించినంత వరకూ ఇదే హిందూ మతం. నేను జీవితంలో దీనిని అనుసరిస్తాను. అయితే నేను దానిని నా శరీరంపై కప్పుకోవాల్సిన అవసరం లేదు. దానిపై నమ్మకం లేని వారే మతాన్ని ఒంటిపై పులుముకుంటారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమి సన్నద్ధంగా ఉన్నదని రాహుల్ అన్నారు. తాను చేపట్టిన యాత్ర సైద్ధాంతికమైనదని, దేశంలో చోటుచేసుకుంటున్న అసమానతలు సహా అది అనేక సమస్యలను ముందుకు తెస్తుందని చెప్పారు. తన యాత్ర దేశానికి ప్రత్యామ్నాయ కోణాన్ని అందిస్తుందని తెలిపారు. ఇండియా కూటమిలో ఇప్పటి వరకూ సీట్ల సర్దుబాటు కుదరకపోవడం, భాగస్వామ్యపక్షాలు అంగీకారానికి రాలేకపోవడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ దీనిపై కసరత్తు జరుగుతోందని, అదేమంత క్లిష్టమైనది కాదని అన్నారు. సీట్ల సర్దుబాటుపై జరుగుతున్న చర్చలు ఎక్కడ ముగుస్తాయో చూడాల్సి ఉన్నదని వ్యాఖ్యానించారు.

మణిపూర్‌లో యాత్రను ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ 'అక్కడ ఎంతో అన్యాయం జరిగింది. ప్రజల ప్రాణాలు, ఆస్తులు పోయాయి. తొలిసారిగా దేశంలోని ఓ రాష్ట్రంలో నెలల తరబడి హింసాకాండ కొనసాగింది. బీజేపీ నేతలు కానీ, ప్రధాని కానీ ఆ రాష్ట్రంలో పర్యటించలేదు. మణిపూర్‌కు ప్రధాని ఇప్పటి వరకూ వెళ్లకపోవడం విచారకరం, సిగ్గుచేటు వ్యవహారం' అని రాహుల్ తెలిపారు.

భూపోరాట నేతలకు రిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

నిరసనలూ తెలిపారు. గత నెల 18న వేలాది మంది పేదలు కలెక్టరేట్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి.. తమ అర్జీలను ఆర్డీఓ కార్యాలయంలో అందించారు. ఇక అప్పటి నుంచి సదరు ప్రభుత్వ భూముల్లో మిగిలిన స్థలంలోనూ మరికొందరు పేదలు గుడిసెలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు స్థానికులు దాన్ని అడ్డగించారు. ఇదే అదనుగా పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు రంగప్రవేశం చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని, అడ్డుకునేందుకు వచ్చిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ పేదల పోరాటానికి అండగా నిలిచిన సీపీఐ(ఎం) నాయకులను సంక్రాంతి మర్నాడు మంగళవారం అకస్మాత్తుగా పోలీసులు అరెస్టు చేశారు. 24 మందిపై కేసులు నమోదు చేయగా.. అందులో 9 మందిపై 307 సహా గతంలో కోరుట్లలోనూ నమోదైన కేసులను జత చేశారు. ఆ 9 మందిని రిమాండ్ చేస్తూ కరీంనగర్ జైలుకు పంపించారు. రిమాండ్ అయిన నాయకుల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు లెల్లల బాలకృష్ణ, పార్టీ జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతి నాయక్, నాయకులు కడకుంట్ల నాగరాజు, గర్వందుల రమేష్, ఇందూరు సులోచన, ఎల్ల పోచన్న, కుంచేపు శంకర్, పిట్టల హేమలత, రజియా సుల్తానా ఉన్నారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణవెంకటరెడ్డి ఘటనాస్థలానికి వెళ్లారు. పేదల పక్షాన పోరాడుతున్న నాయకులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి అరెస్టులకు, బెదిరింపులకు భయపడే వాళ్లం కాదని, పేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చేవరకూ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ద్విసభ్య ధర్మాసనం భిన్నాభిప్రాయం

(మొదటిపేజీ తరువాయి)

నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. న్యాయ మూర్తులు జస్టిస్ అనిరుద్ధ్ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేది భిన్నా భిప్రాయాలు వ్యక్తం చేశారు. 17-ఏ వర్తింపు విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండడంతో తగిన నివేదిక కోసం చీఫ్ జస్టిస్‌కు నివేదిస్తున్నామని జస్టిస్ బేలా ఎం. త్రివేది వెల్లడించారు. చట్టం అమల్లోకి వచ్చిన తరువాత నమోదైన కేసులకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుందని అభిప్రాయపడ్డారు. 2018లో వచ్చిన చట్టం ఆధారంగా చంద్రబాబు పిటిషన్‌ను కొట్టివేయలేమని తెలిపారు. 'చట్టం అమలులో లేని కాలంలో జరిగిన నేరానికి 17-ఏ వర్తింపజేయలేం. 2018లో వచ్చిన చట్ట సవరణలో సెక్షన్ 17-ఏ నాటి నుంచి అమల్లోకి వస్తుందన్న అంశాన్ని ప్రస్తావించలేదు. ఈ పరిస్థితుల్లో చట్టం రాక ముందు కాలానికి దాన్ని వర్తింపజేయలేం. 2018లో చట్ట సవరణ కంటే ముందు జరిగిన నేరాలకు నాటి సెక్షన్ల ప్రకారమే కేసు విచారణ జరపాలి. చట్టం రాకముందు కాలానికి దీన్ని వర్తింపజేస్తే అనేక సరికొత్త వివాదాలకు తెరలేపినట్లవుతుంది. దీన్ని అంగీకరిస్తే అవినీతి నిరోధక చట్టం ప్రకారం నమోదైన కేసులన్నీ నిరర్థకమవుతాయి. ఆ చట్టం మూల ఉద్దేశం దెబ్బతింటుంది. అవినీతి అధికారులకు రక్షణ కల్పించడం సెక్షన్ 17(ఏ) మూల ఉద్దేశం కాదు. ఈ సెక్షన్ అమలులోకి రాకముందు కాలానికి వర్తింపజేస్తే అనేక పెండింగ్ కేసులు, విచారణలు ప్రభావితమవుతాయి. ఐపీసీ సెక్షన్లు కూడా నమోదై ఉన్నప్పుడు.. కేవలం సెక్షన్ 17(ఏ) ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోకపోవడం అన్నది ఎఫ్ఐఆర్ కొట్టేయడానికి కారణం కారాదు" అన్నారు.అయితే స్కిల్ కేసులో చంద్రబాబుకు 17-ఏ వర్తిస్తుందని జస్టిస్ అనిరుద్ధ్ బోస్ సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉందని బోస్ స్పష్టం చేశారు. తగిన నివేదిక కోసం సీజేఐకి నివేదించామని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సెక్షన్ 17(ఏ) వర్తిస్తుంది. ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. 'ముందస్తు అనుమతి లేనప్పుడు తీసుకున్న చర్యలు చట్ట విరుద్ధం. ఈ పరిస్థితుల్లో చంద్రబాబును అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)సీ, డీ, 13(2) ప్రకారం విచారణ చేయడం తగదు. అయితే రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయడం కుదరదు. ముందస్తు అనుమతి లేనంత మాత్రాన రిమాండ్ చెల్లుబాటు కాదనలేం. ఈ పరిస్థితుల్లో పిటిషన్‌ను డిస్పోస్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

పెట్టుబడులు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీస్ (నాస్కాం) అధ్యక్షులు శ్రీమతి దేబ్జానీ ఘోష్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా రంగంలో ఉన్న అవకాశా లను వారికి వివరించారు. ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చదువుతున్న యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాలు, ఉపాధి వంటి అంశాలపై ఈ చర్చలు జరిగాయి.

ఘన స్వాగతం

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 54వ వార్షిక సదస్సు మూడురోజుల పాటు జరగనుంది. దీనిలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు పలువురు ప్రవాసీ భారత ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. జ్యూరిచ్ ఎయిర్‌పోర్ట్‌లో వారితో భేటీ అయ్యారు. నవ తెలంగాణ నిర్మాణం కోసం మొదలైన తమ ప్రభుత్వ ప్రయత్నంలో వారంతా భాగస్వాములు కావటంపై ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేశారు.

దావోస్‌లో ఆకట్టుకుంటున్న తెలంగాణ పెవిలియన్

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ ఆహూతులను విశేషంగా ఆకర్షిస్తున్నది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటేలా ఈ వేదికను రూపొందించారు. బతుకమ్మ, బోనాలు పండుగలు, చారిత్రక వారసత్వ సంపద చిహ్నం చార్మినార్, చేర్యాల పెయింటింగ్, పోచంపల్లి ఇక్కత్, ఐటీ, టీ హబ్, స్కైరూట్ ఏరోస్పేస్ వంటి భిన్నరంగాల మేళవింపుతో ఈ పెవిలియన్‌ను తీర్చిదిద్దారు. 'ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ' పేరుతో తమ వద్ద వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలుపుతూ నినాదాలు రాసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక హోర్డింగ్‌ను ఇక్కడ నెలకొల్పారు.

ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం దాదాపు రెండున్నర ఏండ్ల తన సొంత పార్టీని షర్మిల ఈ నెల 4న కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ విలీన కార్యక్రమంలో ఖర్గే, రాహుల్ గాంధీలు షర్మిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే.

చిత్తశుద్ధితో పని చేస్తా....: షర్మిల

ఏపీలో పార్టీకి గత వైభవం తీసుకొచ్చేందుకు సీనియర్లు, జూనియర్లు, అన్ని వర్గాలను కలుపుకొని చిత్తశుద్ధితో పని చేస్తానని వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు షర్మిలా రెడ్డి సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానన్నారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కృష్ణ జన్మభూమి కేసులో సుప్రీం కీలక తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

వినిపిస్తున్న సీనియర్ న్యాయవాదులు శ్యామ్ దివాన్‌కు స్పష్టం చేశారు. మసీదు వున్న స్థలంలో ఒకప్పుడు ఆలయం వుండేదని, ఆ ప్రాంతాన్ని శ్రీ కృష్ణ జన్మభూమిగా ప్రకటించాలంటూ హిందువులు కొంతమంది పెట్టుకున్న పిటిషన్ విచారణకు అర్హమా కాదా అన్న అంశంపై సీపీసీలోని 11వ నిబంధన ఆర్డర్ 7 కింద కార్యకలాపాలన్నీ పెండింగ్‌లో వున్నాయి. ఈ అంశంపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకోలేదు. కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మాత్రమే కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కమిషన్ అమలు కాదని జస్టిస్ ఖన్నా తన తీర్పులో స్పష్టం చేశారు. గతేడాది డిసెంబరులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం ఈ స్టే మంజూరు చేసింది. అసలు పిటిషన్‌పైనే ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో వున్నపుడు ఇలా కమిషన్‌ను నియమించడం ద్వారా హైకోర్టు తాత్కాలిక రిలీఫ్‌ను ఇవ్వరాదంటూ మసీదు నిర్వహణా ట్రస్ట్ తరపు న్యాయవాది తస్నీమ్ అహ్మది వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.



అనగనగా ఓ నాగల్

● వరల్డ్ నం.32పై మనోడి మెరుపు విజయం ● రౌండ్లో రౌండ్లోకి అడుగుపెట్టిన సుమీత్ నాగల్ ● ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2024

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత ఆటగాళ్ల ప్రభావం కనిపించదు. డబుల్స్‌లో లియాండర్ పేస్, సానియా మీర్జా, రోహన్ బోపన్న విజయాలు సాధించినా.. సింగిల్స్ సర్క్యూట్‌లో టెన్నిస్‌లో మనకు సరైన ప్రాతినిధ్యమే లేదు. ఏటీపీ టోర్నీల్లో విజయాలే గగనమైన వేళ ఏకంగా ప్రతిష్టాత్మక గ్రాండ్‌స్లామ్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించటమే పెద్ద విశేషం. అటువంటిది, ఆస్ట్రేలియన్ ఓపెన్ తొలి రౌండ్లో విజయం మాటలు కాదు. మెన్స్ సింగిల్స్‌లో 32వ సీడ్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను మన సుమీత్ నాగల్ మట్టికరిపించాడు. వరుస సెట్లలో విజయంతో రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. 1989 తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఓ సీడెడ్ ఆటగాడిపై భారత ప్లేయర్ గెలుపొందటం ఇదే ప్రథమం.

నవతెలంగాణ-మెల్‌బోర్న్

సుమిత్ నాగల్. భారత టెన్నిస్‌లో ఇక నుంచి ఎక్కువగా వినిపించే పేరు!. మూడేండ్లుగా గ్రాండ్‌స్లామ్ టోర్నీ ప్రధాన డ్రాకు అర్హత సాధించలేక ఇబ్బంది పడిన సుమిత్ నాగల్.. 2024ను సరికొత్తగా మొదలెట్టాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌లో సుమిత్ నాగల్ రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో సీడెడ్ ఆటగాడిపై విజయం సాధించి భారత టెన్నిస్ చరిత్రలో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. కజకిస్థాన్ ఆటగాడు అలెగ్జాండర్ బబ్లిక్‌పై వరుస సెట్లలో సుమిత్ నాగల్ గెలుపొందాడు. 6-4, 6-2, 7-6(7-5)తో వరుస సెట్లలో అదరగొట్టాడు. 2 గంటల 37 నిమిషాల్లో ముగిసిన మ్యాచ్‌లో 32వ సీడ్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను వరల్డ్ నం.135 సుమిత్ నాగల్ చిత్తు చేయటం ఆస్ట్రేలియన్ ఓపెన్ మూడో రోజు ఆటలో నమోదైన అతిపెద్ద సంచలనం!!.

అదరగొట్టాడు

మెన్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్ తొలి రౌండ్ మ్యాచ్‌పై స్వదేశంలోనూ పెద్దగా అంచనాలు లేవు. క్వాలిఫయర్, వరల్డ్ ర్యాంక్ 135. మూడేండ్లలో ఒక్కసారి కూడా గ్రాండ్‌స్లామ్ టోర్నీకి అర్హత సాధించని సుమిత్ నాగల్.. మెల్‌బోర్న్‌లో మాత్రం మెరుపు ప్రదర్శన చేశాడు. 32వ సీడ్, వరల్డ్ నం.27 అలెగ్జాండర్ బబ్లిక్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. నాగల్‌తో మ్యాచ్‌లో అలెగ్జాండర్ బబ్లిక్ 13 ఏస్‌లు కొట్టాడు. మూడు బ్రేక్ పాయింట్లు సైతం సాధించాడు. సుమత్ నాగల్ ఒక్క ఏస్ మాత్రమే కొట్టాడు. కానీ ఆరు సార్లు బబ్లిక్ సర్వ్‌ను బ్రేక్ చేశాడు. పాయింట్ల పరంగా 110-92తో సుమిత్ నాగల్ పైచేయి సాధించాడు. గేముల పరంగా నాగల్ 19 గేములు నెగ్గగా.. బబ్లిక్ 12 గేములు మాత్రమే సాధించాడు. బబ్లిక్ 41 విన్నర్లు కొట్టగా.. నాగల్ 29 విన్నర్లు సాధించాడు. సుమిత్ నాగల్ 26 అనవసర తప్పిదాలకు పాల్పడగా.. 44 అనవసర తప్పిదాలతో భారీ మూల్యం చెల్లించుకున్నాడు బబ్లిక్. ఇక మ్యాచ్‌ను సుమిత్ నాగల్ సానుకూలంగా మొదలెట్టాడు. బబ్లిక్ రెండో సర్వ్‌ను బ్రేక్ చేసిన నాగల్ 3-1తో తొలిసారి ఆధిక్యంలోకి వెళ్లాడు. సొంత సర్వ్‌ను వరుసగా మూడు సార్లు నిలుపుకుని ఆధిక్యాన్ని 4-1కు మెరుగుపర్చుకున్నాడు. బబ్లిక్ వేగంగా పుంజుకుని 3-4తో అంతరం కుదించినా.. నాగల్ తర్వాత గేమ్‌లో పైచేయి సాధించాడు. 6-4తో తొలి సెట్‌ను గెల్చుకున్నాడు. మ్యాచ్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లాడు. ఇక రెండో సెట్‌లోనూ నాగల్ దూకుడు కొనసాగించాడు. వరుసగా బబ్లిక్ సర్వ్‌ను బ్రేక్ చేసిన నాగల్.. 5-1తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచాడు. చివర్లో బబ్లిక్ ఓ గేమ్ సాధించినా.. అప్పటికే రెండో సెట్ నాగల్ చేతుల్లోకి వెళ్లిపోయింది. 6-2తో రెండో సెట్‌ను సొంతం చేసుకున్న సుమిత్ నాగల్.. మ్యాచ్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. ఇక కీలక మూడో గేమ్‌లో సుమిత్ నాగల్‌కు కఠిన సవాల్ ఎదురైంది. రెండు సెట్లను మంచి వ్యత్యాసంతో గెల్చుకున్న నాగల్.. మూడో సెట్లో బబ్లిక్‌పై పైచేయి సాధించేందుకు చెమటోడ్చాడు. 12 గేముల అనంతరం నాగల్, బబ్లిక్ 6-6తో సమవుజ్జీలుగా నిలిచారు. నిర్ణయాత్మక టైబ్రేకర్ గేమ్‌లో నాగల్ రాణించాడు. 7-5తో కజకిస్థాన్ కుర్రాడికి షాక్ ఇచ్చాడు. తొలి రౌండ్లో సంచలన విజయం సాధించిన సుమిత్ నాగల్.. రెండో రౌండ్లో చైనా ఆటగాడితో పోరుకు సై అనేందుకు సిద్ధమయ్యారు. వరల్డ్ నం.149 షాంగ్ జున్‌చెంగ్‌తో అమీతుమీ తేల్చుకోనున్నాడు.



పురుషుల సింగిల్స్‌లో ఆరో సీడ్ జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ శుభారంభం చేశాడు. సహచర జర్మనీ ఆటగాడు డామినిక్ కూఫర్‌పై నాలుగు సెట్ల మ్యాచ్‌లో గెలుపొందాడు. 4-6, 6-3, 7-6(7-3), 6-3తో అలెగ్జాండర్ జ్వెరెవ్ గెలుపొందాడు. తొలి సెట్‌లో ఓడినా.. జ్వెరెవ్ వరుసగా మూడు సెట్లలో సత్తా చాటాడు. రెండో సీడ్, స్పెయిన్ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్ సైతం ముందంజ వేశాడు. రిచర్డ్ గాస్కెట్‌పై 7-6(7-5), 6-1, 6-2తో అల్కరాజ్ అలవోక విజయం నమోదు చేశాడు. లోకల్ హీరో కొక్కినాకిస్ ఐదు సెట్ల మ్యాచ్‌లో గెలుపొందాడు. 7-6(7-1), 2-6, 6-7(4-7), 6-1, 7-6(10-8)తో సెబాస్టియన్‌పై విజయం సాధించాడు. లోరెంజో సొనెగో 4-6, 7-6(10-8), 6-2, 7-6(7-4)తో డాన్ ఎవాన్స్‌పై గెలుపొందాడు. కాస్పర్ రూడ్ 6-1, 6-3, 6-1తో అల్బర్ట్‌పై సులువగా నెగ్గాడు.

మహిళల సింగిల్స్‌లో మూడో సీడ్ రిబకినా వరుస సెట్లలో విజయం సాధించింది. చెక్ రిపబ్లిక్ భామ కరొలినా ప్లిస్కోవాపై 7-6(8-6), 6-4తో గెలుపొందింది. ఐదో సీడ్ పెగులా 6-2 6-4తో వరుస సెట్లలో మారినోను మట్టికరిపించింది. ఇంగ్లాండ్ యువ సంచలనం ఎమ్మా రాడుకాను 6-3, 6-2తో అమెరికా అమ్మాయి రోజర్స్‌ను వరుస సెట్లలో చిత్తు చేసింది. ఒస్టాపెంకో 7-6(7-50), 6-1తో నెగ్గగా.. బౌల్టర్ 7-5, 7-6(7-1)తో విజయం సాధించి రెండో రౌండ్‌కు చేరుకున్నారు. టాప్ సీడ్, వరల్డ్ నం.1 ఇగా స్వైటెక్ తొలి సెట్‌లో చెలరేగింది. 7-6(7-2), 6-2తో కెనిన్ (అమెరికా)పై విజయంతో రెండో రౌండ్‌కు చేరుకుంది. అమెరికా అమ్మాయి స్టీఫెన్స్ 6-3, 6-1తో శుభారంభం చేసింది.

రూ.1 కోటి ప్రైజ్‌మనీ ఖాయం

బ్యాంక్ ఖాతాలో రూ.80,000 మాత్రమే ఉన్నాయి. అసలు ఏం చేయాలో తెలియటం లేదు. టోర్నీలకు ఎలా వెళ్లాలి, కెరీర్ ఏ విధంగా ముందుకు సాగుతుందో అర్థం కావటం లేదు. ఆర్థిక ఇబ్బందులతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నానంటూ.. ఇటీవల సుమిత్ నాగల్ ఓ ఇంటర్వ్యూలో వాపోయిన సంగతి టెన్నిస్ అభిమానులకు తెలిసిందే. ఆ తర్వాత కొన్ని కార్పోరేట్ కంపెనీలు సుమిత్ నాగల్‌కు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ముందుకొచ్చాయి. ఇక ఆ సంగతి అటుంచితే సుమిత్ నాగల్ ఒకే ఒక్క విజయంతో కోటీశ్వరుడు అయిపోయాడు. బ్యాడ్మింటన్, బాక్సింగ్ సహా ఎన్నో క్రీడల్లో చాంపియన్‌కు సైతం దక్కని నగదు బహుమతి గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో తొలి రౌండ్లో విజయం సాధిస్తే లభిస్తుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రధాన టోర్నీకి అర్హత సాధించి విలువైన ప్రైజ్‌మనీ ఖరారు చేసుకున్న సుమిత్ నాగల్.. తొలి రౌండ్లో సంచనలంతో బ్యాంక్ ఖాతాలో రూ.1 కోటి జమ చేసుకోనున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు చేరుకున్న ఆటగాళ్లకు సుమారు రూ.1 కోటి ప్రైజ్‌మనీగా అందిస్తారు. రెండో రౌండ్లో సుమిత్ నాగల్ మ్యాచ్ ఫలితం ఎలాగున్నా.. అతడు ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాలకు మాత్రం రాకెట్‌తో చెక్ పెట్టినట్టు చెప్పవచ్చు.

క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..

- 3-0 విజయంపై రోహిత్‌సేన గురి
- అఫ్గాన్‌తో భారత్ మూడో టీ20 నేడు
- రాత్రి 7 నుంచి జియో సినిమాలో..



నవతెలంగాణ-బెంగళూర్ : 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముంగిట టీమ్ ఇండియా ఆడే చివరి టీ20. అతిపెద్ద టీ20 లీగ్ ఐపీఎల్ ముంగిట భారత్‌లో జరుగనున్న చివరి టీ20 సైతం ఇదే. టీ20 ప్రపంచకప్ జట్టు కూర్పు, జట్టు ఎంపికపై ప్రశ్నలకు సమాధానాలు లభించలేదు. కానీ, టీమ్ ఇండియా విజయ పరంపర మాత్రం కొనసాగుతోంది. గతంలోనూ ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దంచికొట్టిన కుర్రాళ్లను కాదని.. సీనియర్లను జట్టులోకి తీసుకుని తగిన మూల్యం చెల్లించుకున్న చరిత్ర బీసీసీఐ సొంతం. ఇప్పుడూ అదే దారిలో నడుస్తుందా? సరికొత్తగా ఆలోచన చేస్తుందా? చూడాలి. అఫ్గాన్‌తో తొలి టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న భారత్.. మూడు మ్యాచుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని ఉవ్విళ్లూరుతుంది. చిన్న బౌండరీల చిన్నస్వామి స్టేడియం పరుగుల వరదకు చిరునామా. భారీ స్కోర్లు నమోదయ్యే వేదికపై 3-0తో సిరీస్ సాధించాలని ఆతిథ్య భారత్.. కనీసం ఊరట విజయమైనా దక్కించుకోవాలని అఫ్గనిస్థాన్ ఎదురుచూస్తున్నాయి. భారత్, అఫ్గనిస్థాన్ మూడో టీ20 నేడు.

సీనియర్లకు సవాల్ : విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ కొత్త నిరూపించుకునేందుకు ఏమీ లేదు. మూడు ఫార్మాట్లలో మేటి బ్యాటర్లు ఇద్దరూ ప్రశంసలు అందుకున్నారు. కానీ టీ20ల్లో మాత్రం కోహ్లి, రోహిత్ భిన్నమైన స్థితి ఎదుర్కొంటున్నారు. సుమారు 14 నెలల విరామం అనంతరం పొట్టి ఫార్మాట్‌లో పునరాగమనం చేసిన ఈ ఇద్దరు సీనియర్లు టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారు. కానీ రీ ఎంట్రీలో రోహిత్ శర్మ వరుస మ్యాచుల్లో సున్నా పరుగులకే వికెట్ కోల్పోయాడు. విరాట్ కోహ్లి ఇండోర్‌లో మెప్పించినా.. భారీ స్కోరు సాధించలేదు. ఓ వైపు కుర్రాళ్లు యశస్వి జైస్వాల్, శివం దూబె, జితేశ్ శర్మ, రింకూ సింగ్‌లు నిలకడగా విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడేస్తున్నారు. దీంతో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఈ ఫార్మాట్‌లో సమయానుకూల ప్రభావశీల ఇన్నింగ్స్ బాకీ పడ్డారు. సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుత సిరీస్‌కు దూరమయ్యాడు. అతడు అందుబాటులోకి వస్తే మిడిల్ ఆర్డర్‌లో చోటు అంత సులువు కాదు. ఇది పరోక్షంగా విరాట్ కోహ్లిపై ఒత్తిడి పెంచుతుంది. ఐపీఎల్ ముంగిట చివరి టీ20లో సత్తా చాటాలని ఇద్దరూ ఆశిస్తున్నారు. ఐపీఎల్ సొంత మైదానం బెంగళూర్‌లో మ్యాచ్ కావటంతో కోహ్లిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆల్‌రౌండర్‌గా శివం దూబె ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు సరికొత్త భరోసా అందిస్తోంది. బంతితో అర్షదీప్ సింగ్, ముకేశ్ కుమార్‌లు బాగా రాణిస్తున్నారు. స్పిన్నర్‌గా వాషింగ్టన్ సుందర్ మాయలో మెప్పిస్తున్నాడు. అన్ని విభాగాల్లోనూ బలంగా కనిపిస్తున్న భారత్ నేడు చిన్నస్వామిలో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తుంది.

నవచిత్రం

2025.. సంక్రాంతి కానుక విశ్వంభర


చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న 156వ చిత్రానికి సంబంధించి అప్‌డేట్స్ కోసం ఆయన అభిమానులతోపాటు ప్రేక్షకులు సైతం ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్ర బృందం డబుల్ ధమాకా లాంటి అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్రానికి 'విశ్వంభర' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ఖాయం చేయడంతోపాటు ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ టైటిల్ లాంచ్ వీడియో గ్లింప్స్‌లో అనౌన్స్ చేశారు. ఇక విడుదలైన గ్లింప్స్ మనల్ని అద్భుత ప్రపంచంలోకి తీసుకెళుతుంది. అక్కడ ఎవరో మ్యాజికల్ బాక్స్‌ని లాక్ చేస్తారు. అది అనుకోకుండా కింద పడిపోయి, బ్లాక్ హోల్ ద్వారా వెళ్తూ ఒక గ్రహశకలంతో ఢీ కొడుతుంది. ఇలా అనేక ఆటంకాలు, అడ్డంకులు తర్వాత ఆ మ్యాజికల్ బాక్స్ చివరకు భూమికి చేరుకుంటుంది. ఇది ఒక పెద్ద హనుమాన్ విగ్రహంతో సింబాలిక్‌గా చూపించారు. ఒక బిలం భూమిపైకి దూసుకువస్తుంది. అయినప్పటికీ మ్యాజిక్ బాక్స్‌కు ఏమీ జరగదు. చివరిగా ఈ చిత్రం టైటిల్ 'విశ్వంభర'గా రివీల్ అవుతుంది. మెగా మాస్ బియాండ్ ది యూనివర్స్ అనేది మన ఊహలకు అందనిది, మ్యాజికల్ బాక్స్ ప్రయాణం మనం చూడబోయే గొప్ప సినిమా అనుభవంపై కొంత స్పష్టతను ఇస్తుంది. వీఎఫ్‌ఎక్స్ వర్క్ అత్యున్నతంగా ఉంది. మరీ ముఖ్యంగా 'విశ్వంభర' అనే టైటిల్ చాలా ఎఫెక్టివ్‌గా అనిపిస్తుంది. 'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటి వరకు చిరు కెరీర్‌లోనే కాస్ట్లీ మూవీ కానుందని చిత్ర బృందం తెలిపింది. సినిమా షూటింగ్ ప్రాథమిక దశలో ఉంది. ఈ చిత్రానికి సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ : ఛోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కాస్ట్యూమ్ డిజైనర్: సుస్మిత కొణిదెల, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, సంతోష్ కామిరెడ్డి, సాహిత్యం: శ్రీ శివ శక్తి దత్తా, చంద్రబోస్.

నలు దిక్కులా మార్మోగే.. కంగువ


సూర్య

సూర్య నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'కంగువ'. ఈ సినిమాను భారీ నిర్మాణ విలువలతో స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. దిశా పటానీ హీరోయిన్‌గా నటిస్తోంది. చారిత్రక నేపథ్యంతో దర్శకుడు శివ దీన్ని రూపొందిస్తున్నారు. పాన్ వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో మేకర్స్ మంగళవారం ఈ సినిమా నుంచి సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్‌లో సూర్య యుద్ధవీరుడిగా కనిపించడంతో పాటు ట్రెండీ లుక్ క్యారెక్టర్‌లోనూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. 'విధి కాలం కంటే బలమైనది. గతం, వర్తమానం, భవిష్యత్ ...కాలం ఏదైనా నలుదిక్కులా మార్మోగే పేరు ఒక్కటే..కంగువ ' అంటూ సెకండ్ లుక్ సందర్భంగా మేకర్స్ క్యాప్షన్ ఇచ్చారు. సెకండ్ లుక్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఈ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. హై క్వాలిటీ ప్రొడక్షన్ వ్యాల్యూస్, మెస్మరైజ్ చేసే సూర్య స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ సినిమా త్వరలోనే సిల్వర్ స్క్రీన్ మీదకు గ్రాండ్‌గా రానుందని చిత్ర బృందం తెలిపింది. యోగి బాబు, బాబీ డియోల్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి ఎడిటర్ - నిశాద్ యూసుఫ్, సినిమాటోగ్రఫీ - వెట్రి పళనిస్వామి, యాక్షన్ - సుప్రీమ్ సుందర్, డైలాగ్స్- మదన్ కార్కే, కథ - శివ, ఆది నారాయణ, ప్రొడ్యూసర్స్ - కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్.


రాజా సాబ్‌గా ప్రభాస్ సర్‌ప్రైజ్


ప్రభాస్

ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి రూపొందిస్తున్న చిత్రానికి "రాజా సాబ్" అనే టైటిల్‌ని మేకర్స్ ఖరారు చేశారు.
ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను సంక్రాంతి కానుకగా మంగళవారం అనౌన్స్ చేశారు.
మోస్ట్ అవేటెడ్ మూవీగా ప్రభాస్ ఫ్యాన్స్, ఫిల్మ్ లవర్స్ దీని కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాత.
ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హర్రర్ జోనర్‌లో ఈ సినిమాను మారుతి రూపొందిస్తుండటంతో అందరిలోనూ అమితాసక్తి కలుగుతోంది.
"రాజా సాబ్" ఫస్ట్ లుక్ పోస్టర్ కలర్ ఫుల్‌గా డిజైన్ చేశారు. ఈ పోస్టర్‌లో వింటేజ్ లుక్‌లో, లుంగీ కట్టుకున్న ప్రభాస్ ఆకట్టుకుంటున్నారు.
సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో ప్రభాస్‌ను చూడటం అభిమానులతో పాటు ప్రేక్షకులందరికీ ఫ్రెష్ ఫీల్ కలిగిస్తోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్ ఫుల్ సినిమా చూడబోతున్నామనే ఇంప్రెషన్ కలిగించారు దర్శకుడు మారుతి. దీంతో ప్రభాస్‌ను కొత్తగా సిల్వర్ స్క్రీన్ మీద ప్రెజెంట్ చేస్తాడనే నమ్మకం అందరిలో ఏర్పడుతోంది. 'ధమాకా, కార్తికేయ 2' వంటి బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్ సినిమాలతో టాలీవుడ్‌లో దూసుకెళ్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది. ఈ సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీలో ఈ సినిమా రిలీజ్ కానుంది. ప్రస్తుతం సినిమా రెగ్యులర్ షూటింగ్ ఏకధాటిగా జరుగుతోంది. ఈచిత్రానికి ఎడిటింగ్ - కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ - కార్తీక్ పళని, మ్యూజిక్ - తమన్, ఫైట్ మాస్టర్ - కింగ్ సోలొమన్, వీఎఫ్ఎక్స్ - ఆర్.సి. కమల్ కన్నన్, ప్రొడక్షన్ డిజైనర్ - రాజీవన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - డా.వాసుదేవ లెంబూరు, ప్రొడక్షన్ కంట్రోలర్ - యోగానంద్ దుద్దుకూరు, క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్‌కేఎన్, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ - టీజీ విశ్వప్రసాద్, రచన, దర్శకత్వం - మారుతి.

పుల్వామా దాడి నేపథ్యంలో ఫైటర్

'లక్ష్య' చిత్రంలో ఇండియన్ ఆర్మీ కెప్టెన్‌గా నటించిన బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ దాదాపు 20 ఏళ్ల తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫైటర్ జెట్ పైలెట్‌గా 'ఫైటర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దీనికి దర్శకుడు.
తాజాగా విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కి అందరూ ఫిదా అవుతున్నారు. ట్రైలర్‌లో హృతిక్ రోషన్ పాత్రని షంషేర్ పఠానియ అలియాస్ పాట్టీగా అభిమానులకు పరిచయం చేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో ఎయిర్ డ్రాగన్స్ అనే స్పెషల్ టీమ్‌కి లీడర్‌గా ఆయన పెర్ఫామెన్స్, చెబుతున్న డైలాగులు అభిమానుల్లో దేశభక్తిని రగిలించేలా ఉన్నాయి. యాక్షన్, ఎమోషన్ కలగలిపి హృతిక్ ఇస్తున్న పెర్ఫామెన్స్ అందర్నీ ఆకట్టుకుంటోంది. ఎయిర్ ఫోర్స్ యూనిఫామ్‌లో హృతిక్ రోషన్ లుక్స్ సూపర్ స్టైలిష్‌గా ఉన్నాయి. ఫైటర్ జెట్ పైలెట్‌గా చేస్తున్న యాక్షన్ సన్నివేశాలు ఊపిరి సలపని అనుభూతిని పంచుతున్నాయి. 2019లో జరిగిన పుల్వామా దాడి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అందుకు అనుగుణంగా హృతిక్ పాట్టి పాత్రని తీర్చిదిద్దారు. పుల్వామా దాడి సన్నివేశాలు.. దానికోసం తెరకెక్కించిన యాక్షన్ సీన్స్ ఎంతో అద్భుతంగా ఉంటూ ప్రేక్షకుల హృదయాల్ని బలంగా తాకుతున్నాయి. సినిమా రిలీజ్‌కి ఒక వెల్కమ్ సెలెబ్రేషన్స్ లాగా ట్రైలర్‌ని నెటిజన్లు సెలెబ్రేట్ చేస్తున్నారు. మన దేశ 75వ రిపబ్లిక్ డే సందర్భంగా ఒక రోజు ముందే అంటే ఈనెల 25న ఫైటర్ చిత్రం రిలీజ్ అవుతోంది.


హృతిక్ రోషన్

హృతిక్ రోషన్ నుంచి వస్తున్న తొలి 3డీ చిత్రం ఇదే. ఫైటర్ మూవీని 3డీ ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించారు. అలాగే ఏరియల్ యాక్షన్‌లో తెరకెక్కుతున్న తొలి భారతీయ చిత్రం కూడా ఇదే కావడం విశేషం.'వార్, బ్యాంగ్ బ్యాంగ్' తర్వాత హృతిక్ రోషన్ , సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో సినిమా పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే నెవర్ బిఫోర్ అనిపించే సినిమాటిక్ అనుభూతిని అందిస్తామని ఆడియన్స్‌కి మేకర్స్ ప్రామిస్ చేశారు.

ఫీల్ గుడ్ లవ్‌స్టోరీతో డియర్ ఉమ


సుమయ రెడ్డి

ఓ తెలుగు అమ్మాయి తెరపై హీరోయిన్‌గా కనిపించడం, అందులోనూ నిర్మాతగా వ్యవహరించడం.. దానికి మించి అన్నట్టుగా కథను అందించడం అంటే మామూలు విషయం కాదు. అలా మల్టీ టాలెంటెడ్‌గా సుమయ రెడ్డి అందరినీ ఆకట్టుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ పై 'డియర్ ఉమ' అనే చిత్రం రాబోతోంది. ఇందులో సుమయ రెడ్డి, 'దియ' మూవీ ఫేమ్ పృథ్వీ అంబర్ జంటగా నటిస్తున్నారు. ఈ మూవీకి సుమయ రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు చూసుకుంటున్నారు.
ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రాన్ని తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కూడా నిర్మించారు. టీజర్ రిలీజ్ చేసిన తరువాత సినిమా స్థాయి ఏంటో అందరికీ తెలుస్తుందని మేకర్లు చెబుతున్నారు. లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు త్వరలోనే థియేటర్లోకి రానుందని చెప్పారు.
కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, రూప లక్ష్మీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత : సుమయ రెడ్డి, దర్శకుడు : సాయి రాజేష్ మహాదేవ్, సినిమాటోగ్రఫర్ : రాజ్ తోట, సంగీతం : రధన్, ఎడిటర్ : సత్య గిడుతూరి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.



అమ్మో..ఆకలి
గాజాలోని రఫాలో ఆహార సరఫరాల కొరత మధ్య స్వచ్ఛంద వంటగది ద్వారా వండిన ఆహారాన్ని స్వీకరించడానికి వేచి ఉన్న పాలస్తీనియన్ పిల్లలు



ఎక్కడైనా సరే...
అంటార్కిటిక్ ద్వీపకల్పం నుంచి పామర్ ద్వీపసమూహాన్ని వేరుచేసే గెర్లాచే జలసంధిలో తేలియాడే మంచు ముక్కపై చిన్‌స్ట్రాప్ పెంగ్విన్‌లు



జల్లికట్టా..మజాకానా..
మదురై: పాలమేడులో జల్లికట్టులో జనం..



రామా..నీకూ రక్షణ
అయోధ్య : అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముందు రోడ్డుపై భద్రతా సిబ్బంది కాపలా



వామ్మో అనకొండ
ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో యూఎస్‌కు చెందిన కోకో గాఫ్ బ్లాక్ హెడ్డ్ పైథాన్ కాస్పర్‌ని పట్టుకుని ఫోజులు..

వక్రభాష్యాలు చెప్పడం వైసిపికే చెల్లు: అచ్చెన్నాయుడు



అమరావతి : రాష్ట్రంలో అబద్ధాలు, అసత్య ప్రచారాలే అజెండాగా అధికార వైసిపి నాయకులు, మంత్రు లు పనిచేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారుపు అచ్చెన్నాయుడు విమర్శించారు. రాజకీ య ప్రయోజనాల కోసం కోర్టు తీర్పులకు కూడా వక్రభాష్యాలు చెప్పడం వైసిపికే చెల్లిందన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సర్వోన్నత న్యాయం స్థానం ఇచ్చిన తీర్పును కూడా వక్రీకరించడం వైసిపి నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుపై విషం చిమ్మడం వైసిపికి పరిపాటిగా మారిందన్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం జడ్జిమెంట్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయినందున భారత ప్రధాన న్యాయమంత్రి (సిజెఐ)కి నివేదిస్తే దాన్ని కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవడం తగదన్నారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా అరెస్టు జరిగిన ఈ కేసులో 17ఎ పై న్యాయమూర్తులు తమ అభిప్రాయాలు చెప్పా రు. అయితే ఈ అభిప్రాయాలను తప్పుదోవ పట్టించేలా వైసిపి వక్రీకరిస్తోందని విమర్శించారు. ఈ కేసు పూర్తిగా 17ఎ వర్తిస్తుందా లేదా అనే అంశానికి సంబంధిం చి సాగిందని, కేసు మూలాలు, ఇతర అంశాలు ఏవీ ఈ తీర్పులో చర్చకు రాలేదని గుర్తు చేశారు. చంద్రబాబు కేసుల్లో ఇప్పటికీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారని విమర్శించారు. హైకోర్టు బెయిల్ ఉత్వర్వుల్లో సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. రూ.43 వేల కోట్ల అవినీతిలో కూరుకుపోయి 3,500 వాయిదాలతో రోజులు నెట్టకొస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దళం కూడా తమపై విమర్శలు చేస్తే ప్రజలెవ్వరూ హర్షించరని తెలిపారు.


షర్మిలతో వైసిపికి కచ్చితంగా నష్టమే

- నరసాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజు



కాళ్ల : కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల ప్రభావంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపికి కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో నష్టం కలుగుతుందని నరసాపురం ఎంపి రఘురామ కృష్ణంరాజు చెప్పారు. ఆమె చాలామంది ఓటర్లను ప్రభావితం చేస్తారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలోని తన నివాసంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌కు ప్రభుత్వ సొమ్ము నొక్కేయడమే గాని, ఖర్చు చేయడం తెలియదని ఆరోపించారు. జగన్ తనకు ఏనాడు సాయం చేయలేదని, తాను జైలులో ఉండగా సాయం చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు నిజమైన మిత్రులని చెప్పారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకించినందునే జగన్ తనపై పగబట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన 135 స్థానాలు కైవసం చేసుకుంటాయని చెప్పారు.

ఫాస్ట్‌ట్యాగ్‌లకు కేవైసీ తప్పని సరి



ఈ నెలాఖరు డెడ్‌లైన్

అమరావతి . రహదారులపై వున్న టోల్‌గేట్ల వద్ద నగదు చెల్లింపుల ద్వారా సమయం వృదా అవుతుందని తీసుకొచ్చిన ఫాస్ట్‌ట్యాగ్‌లకు కెవైసి(నో యువర్ కస్టమర్ నెంబర్) తప్పనిసరి చేశారు. ఈ నెలాఖరులోపు ఫాస్ట్ ట్యాగ్‌లను కెవైసి చేయించుకోకపోతే సదరు ఫాస్ట్ ట్యాగ్ సర్వీసును రద్దు చేస్తూ బ్లాక్ లిస్ట్‌లో పెడతామని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ) ప్రకటించింది. ప్రస్తుతం కేవైసీ చేయించుకోని వాహనాలను టోల్‌ప్లాజాల వద్ద నిలిపేస్తున్నారు. మీ ఖాతా బ్లాక్‌లిస్ట్‌లో పడిందని కేవైసీ చేయించుకోవాలని, ఈ నెలాఖరులోపు కేవైసీ చేయించకపోతే శాశ్వతంగా మీ ఫాస్ట్‌ట్యాగ్ సర్వీస్ బ్లాక్‌లిస్ట్‌లో వుంటుందని టోల్‌ప్లాజా సిబ్బంది చెబుతున్నారు. ఒక వాహనం నెంబర్‌తో తీసుకున్న ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్‌ను పలువాహనాలకు వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు ఇటీవల కాలంలో పెరిగిపోవడంతో ఇకపై ఏ నెంబర్‌తో ఫాస్ట్‌ట్యాగ్ తీసుకుంటే ఆ వాహనానికి మాత్రమే చెల్లుబాటయ్యేలా ప్రతి వాహనదారుడు తన ఫాస్ట్‌ట్యాగ్ సర్వీస్‌ను కచ్చితంగా కేవైసీ చేయించుకోవాలని వన్ వెహికిల్ వన్ ఫాస్ట్ ట్యాగ్ విధానాన్ని ఎన్‌హెచ్‌ఎఐ తీసుకొచ్చింది. ఫాస్ట్‌ట్యాగ్ సర్వీసులు రాకముందు టోల్‌గేట్ల వద్ద వాహనదారులనుండి నగదును తీసుకుని రశీదును ఇచ్చే ప్రక్రియతో సగటున 8 నిమిషాల సమయం వృధా అవుతోందని, ఈ సమయాన్ని తగ్గించేందుకు ఫాస్ట్‌ట్యాగ్ సర్వీసును ప్రవేశపెట్టారు. ఫాస్ట్‌ట్యాగ్ సర్వీసు వచ్చాక 8 నిమిషాల సమయం కాస్తా సగటున 47 సెకన్‌లకు పడిపోయింది. అదికూడా వుండకూడదని ఎన్‌హెచ్‌ఎఐ 2024 నుండి జీపీఎస్ సాంకేతికతతో టోల్‌చార్జీను వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ ఏడాది మార్చి 2024 తర్వాత జీపీఎస్ ద్వారా కనీసంగా పది జాతీయరహదారులపై వాహనాన్ని ఎక్కడా నిలుపుదల చేయాల్సిన అవసరం లేకుడా ఫాస్ట్‌ట్యాగ్ స్థానంలో శాటిలైట్ టెక్నాలజీ జీపిఎస్ ద్వారా టోల్ చార్జీలను వసూలు చేస్తామని చెప్పిన కేంద్రం మళ్లీ ఫాస్ట్‌ట్యాగ్‌లకు కేవైసీ చేయించుకోమని ఆదేశాలు జారీ చేయడం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

సస్పెండ్ చేసిన అధికారులను తిరిగి నియమించండి

- అమిత్ షాకు మణిపూర్ గిరిజన ఎమ్మెల్యేల లేఖ



ఇంఫాల్ : పాఠశాలలకు సాయం చేశారన్న ఆరోపణపై సస్పెండ్ చేసిన ముగ్గురు అధికారులను తిరిగి నియమించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని మణిపూర్‌కు చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కోరారు. ఈ మేరకు వారు ఆయనకు ఓ లేఖ రాశారు. చురాచాంద్‌పూర్, కాంగ్‌పోక్పి జిల్లాలలోని 26 పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ రావడంలో సాయం చేశారన్న కారణంతో ఈ ముగ్గురు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ నేపథ్యంలో ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలు సహా మొత్తం పది మంది శాసనసభ్యులు అమిత్‌కు లేఖ రాశారు. మణిపూర్ విద్యా శాఖలో పనిచేస్తున్న కుకీ-జోమీ తెగకు చెందిన అధికారులను సస్పెండ్ చేశారని తెలిసిందని వారు ఆ లేఖలో తెలియజేశారు. మణిపూర్‌లో హింసాకాండ తలెత్తడంతో ఆయా పాఠశాలలు సీబీఎస్ఈ గుర్తింపు పొందేందుకు వీలుగా అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేశారని వివరించారు. ఈ పాఠశాలలకు సాధ్యమైనంత త్వరగా సీబీఎస్ఈ గుర్తింపును పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ వ్యవహారంపై వ్యాఖ్యానించేందుకు రాష్ట్ర విద్యా మంత్రి బసంత్ కుమార్ అందుబాటులో లేరు. కాగా పాఠశాలలకు సర్టిఫికెట్లు జారీ చేసిన ఉదంతంపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. అర్హత కలిగిన అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడంతో పాఠశాలల గుర్తింపును సీబీఎస్ఈ ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని కూడా గిరిజన ఎమ్మెల్యేలు తమ లేఖలో ప్రస్తావించారు.

'సంక్రాంతి దందా'పై జివిఎల్ దాటవేత

కమ్యూనిస్టు పార్టీలు, కమ్యూనిస్టు పత్రికలపై అనుచిత వ్యాఖ్యలు

విశాఖ : విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఈ నెల 12 నుంచి 15 వరకూ 'జివిఎల్ టీం-ఎస్‌బిఐ' బ్యానర్‌పై అట్టహాసంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఎస్‌బిఐ నుంచే కాకుండా ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుంచీ వసూలు చేసిన నిధులపై రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు సమాధానం చెప్పకుండా దాట వేశారు. సంక్రాంతి సంబరాల అనంతరం మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. 'కల్చరల్ కార్యక్రమాలు ఘనంగా చేశారు కదా... ఎంత ఖర్చయింది? ఎవరెవరికి ఎంతెంత రెమ్యునరేషన్ ఇచ్చారు? ఈ నిధులు ఎలా వచ్చాయి' అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా వాటికి సమాధానం చెప్పకుండా సమావేశం అయిందనిపించారు. ఓ కమ్యూనిస్టు పార్టీ తనపై విమర్శలు చేసిందంటూ ఎదురు దాడికి దిగారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కనుమరుగైపోయాయని అనుచిత వ్యాఖ్యలు చేశారు. వాటి విమర్శలను, కమ్యూనిస్టు పార్టీ పత్రికలో తనపై వచ్చే వార్తలను పట్టించుకోబోనని అన్నారు.

జివిఎల్‌ది పక్కా రాజకీయ అవినీతి : సీపీఐ(ఎం)

సంక్రాంతి సంబరాల పేరిట లక్షలాది రూపాయలు దంచుకోవడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎం) విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'జివిఎల్ టీం-ఎస్‌బిఐ కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహించడమేంటి? ఇది పక్కాగా రాజకీయ అవినీతి. కేంద్రాన్ని అడ్డం పెట్టుకుని విశాఖలో జివిఎల్ అధికార దుర్వినియోగం చేయడం దారుణం' అని పేర్కొన్నారు.

సంబరాలకు ఎంతెంత వసూలు చేశారో ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎస్ఆర్ నిధులను సామాన్య ప్రజల సంక్షేమం, అత్యవసర సదుపాయాలకు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా బిజెపి వాడుకోవడం భారతీయ సంస్కృతా అంటూ ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జివిఎల్ వ్యవహారంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇరాక్, సిరియాలో లక్ష్యాలపై ఇరాన్ దాడులు : నలుగురు మృతి



ఇర్బిల్ (ఇరాక్) : ఇరాక్, సిరియాలోని లక్ష్యాలపై ఇరాన్ దాడులు జరిపింది. ఇరాన్ వ్యతిరేక తీవ్రవాద గ్రూపుల సమావేశంపై గూఢచారి కార్యాలయంపై దాడులు చేపట్టినట్లు ఇరాన్ సోమవారం పొద్దు పోయిన తర్వాత తెలిపింది. ఇరాక్‌లోని కుర్దిష్ ప్రాంతానికి చెందిన ఇర్బిల్‌పై పలు క్షిపణులతో దాడులు జరిపినట్లు తెలిపింది. అంతకుమించి వివరాలు వెల్లడించలేదు. అమెరికా కాన్సులేట్‌కు సమీపంలో జరిగిన ఈ దాడిలో దాదాపు పది క్షిపణులు పడ్డాయని ఇరాకీ మిలీషియాకు చెందిన అధికారి ఒకరు చెప్పారు. ఈ దాడుల్లో నలుగురు పౌరులు మరణించగా, ఆరుగురు గాయపడ్డారని కుర్దిష్ ప్రాంతీయ ప్రభుత్వ సెక్యూరిటీ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది. రియల్ ఎస్టేట్, సెక్యూరిటీ సర్వీసెస్‌లతో సహా పలు స్థానిక వ్యాపారాల్లో పేరొందిన పీష్రా దిజాయి ఆయన కుటుంబ సభ్యులు ఈ దాడుల్లో మరణించారు. ఇరాక్ మాజీ ఎంపి మాషన్‌అల్ జబౌరి ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మాజీ ఎంపి నివాసానికి పక్కనే గల దిజాయి ప్యాలెస్‌పై క్షిపణులు పడ్డాయని ఆయన తెలిపారు. ఆ వెంటనే, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ నుండి ఒక ప్రకటన వెలువడింది. సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలతో సహా తీవ్రవాద కార్యకలాపాలపై దాడి చేసినట్లు తెలిపింది. అనేక బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించి ఆ లక్ష్యాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇరాక్‌లోని కుర్దిష్ ప్రాంతంలో ఇజ్రాయిల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొసాద్ హెడ్ క్వార్టర్స్‌పై కూడా దాడి చేసినట్లు మరో ప్రకటన వెలువడింది. కాగా ఒక్కసారిగా ఈ దాడులతో ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లాయి. గాజాపై కొనసాగుతున్న దాడులతో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రికత్తలకు తాజాగా ఈ దాడులు మరింత ఆజ్యం పోశాయి. ఈ నెల ప్రారంభంలో ఇరాన్ జనరల్ సంస్మరణార్ధం జరిగిన కార్యక్రమంలో రెండు ఆత్మాహుతి దాడులకు పాల్పడింది తామేనని ఇస్లామిక్ స్టేట్ తీవ్రవాద గ్రూపు ప్రకటించింది. ఆ దాడిలో 84మంది చనిపోయారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. ఆ నేపథ్యంలో ఇరాన్ ఈ దాడులకు పాల్పడిందని భావిస్తున్నారు.

సెమీస్‌లో భారత్ ప్రత్యర్థి జర్మనీ

- నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఇటలీపై 5-1తో గెలుపు
- ఎఫ్‌ఐహెచ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్

రాంచీ: ఎఫ్‌ఐహెచ్ హాకీ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత్ సెమీస్‌కు చేరింది. పారిస్ ఒలింపిక్స్ అర్హత ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో హాకీ క్రీడాకారిణులు సమిష్టిగా సత్తా చాటారు. మ్యాచ్ ప్రారంభమైన తొలి నిమిషంలోనే గోల్ కొట్టి 1-0 ఆధిక్యతలో నిలిచిన భారత్.. ఆ తర్వాత భారత క్రీడాకారిణులు పుంజుకొని పలుమార్లు ఇటలీ గోల్‌పోస్ట్‌లోకి ప్రవేశించినా గోల్స్ చేయడంలో విఫలమయ్యారు. రెండోఅర్ధభాగం పూర్తయ్యేసరికి భారత్ 7సార్లు గోల్ చేసే అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయారు.

దీంతో అర్ధభాగం ముగిసేసరికి భారత్ 1-0తో నిలిచింది. మూడో క్వార్టర్‌లో దీపిక, సలీమ ఒక్కో గోల్ కొట్టారు. మూడో క్వార్టర్ చివర్లో సలీమ గోల్ చేయడంతో భారత్ 3-0 గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. నాల్గో క్వార్టర్ ప్రారంభంలోనే నవ్‌నీత్ ఒక గోల్ చేయడంతో భారత్ 4-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. నాల్గో క్వార్టర్‌లో ఉదిత ఒక గోల్ చేయగా.. ఇటలీ తరపున ఒక గోల్ నమోదైంది.

దీంతో మ్యాచ్ పూర్తయ్యే సరికి భారత్ 5-1గోల్స్ తేడాతో ఇటలీని చిత్తుచేసి గ్రూప్-బి నుంచి 2వ స్థానంలో నిలిచి సెమీస్‌కు చేరింది. ఈ మ్యాచ్‌కు ముందు తొలి లీగ్ మ్యాచ్‌లో అమెరికా చేతిలో 1-0గోల్స్‌తో ఓడిన భారత్.. ఆ తర్వాత పటిష్ట న్యూజిలాండ్‌ను 3-1గోల్స్‌తో చిత్తుచేసి రేసులో నిలిచింది.

ఈ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకున్నా సెమీస్ ఆశలు సజీవంగా ఉండనుంది. సెమీస్‌లో భారత్ గ్రూప్-ఎలో అగ్రస్థానంలో ఉన్న జర్మనీతో తలపడనుంది.



అమెరికా అధ్యక్ష ఎన్నికల బరి నుంచి దూరం

- వైదొలగిన వివేక్ రామస్వామి



వాషింగ్టన్ : 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి వైదొలగుతున్నట్లు ఇండియన్ అమెరికన్, ప్రముఖ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామి ప్రకటించారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే తన మద్దతు వుంటుందని స్పష్టం చేశారు. ఐయోవా ప్రైమరీ ఎన్నికల్లో నిరాశాజనకమైన రీతిలో నాల్గవ స్థానంలో నిలబడిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ పోటీలో ఇక ముందుకు వెళ్లే అవకాశం లేదని భావించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రామ స్వామి తెలిపారు.